www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 183 శుక్రవారం, నవంబర్ 20, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400



డోవల్, గోయల్‌కు అమెరికా కోర్టు సమన్లు

పన్నూన్ దాఖలు చేసిన పౌర దావాలో కీలక పరిణామం.. ఢిల్లీలోని మూడు జిల్లా కోర్టుల ద్వారా సమన్లు అందజేయాలని న్యూయార్క్ కోర్టు ఆదేశం

న్యూఢిల్లీ,నవంబర్ 19 : జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోవల్, మాజీ రా చీఫ్ సమంత్ గోయల్‌కు సమన్లు అందజేసేందుకు ఢిల్లీలోని కోర్టుల సహకారం కోరుతూ అమెరికాలోని న్యూయార్క్ దక్షిణ జిల్లా కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూన్ దాఖలు చేసిన పౌర దావాలో

మిగతా2లో...

తెలంగాణకు అన్యాయం చేసింది బీఆర్ఎస్సే!

- ఏపీతో కుమ్మక్కైంది మీరే.. తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసింది మీరే!
- కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించింది కేసీఆర్ కాదా?
- రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సహకరించింది మీరే.. బీఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదు
- 2029లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం.. గెలిచిన వారికి మంత్రి పదవి ఇస్తా: సీఎం రేవంత్‌రెడ్డి



సిద్దిపేట, నవంబర్ 19 : కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలు సరిపోతాయని అంగీకరిస్తూ సంతకం చేసింది అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, హరీశ్‌రావు కాదా? ఏపీతో కుమ్మక్కై తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీసింది మీరే అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అప్పటి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రగతిభవన్‌కు

మిగతా2లో...



గోపాల్‌పూర్ వైపు అక్వాన్ తుపాను

- తీవ్ర తుపానుగా బలపడిన వాయుగుండం
- గంటకు 110 కి.మీ. వేగంతో గాలులు వీచే అవకాశం
- ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాకు వాతావరణ శాఖ హెచ్చరిక

2లో

అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టొద్దు!

కృష్ణా, గోదావరి జలాలపై కేంద్రం స్పష్టమైన ఆదేశాలు
కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ పరిశీలన తప్పనిసరి
అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తర్వాతే పనులు చేపట్టాలి

2లో

భారత్ పేదరికాన్ని జయించింది!

- 12 ఏళ్లలో పూర్తిగా మారిన ఆర్థిక వ్యవస్థ
- 13 ఏళ్లలో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు
- ఫిక్కీ వార్షిక సమావేశంలో ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,నవంబర్ 19 : భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, అదే వేగంతో పేదరికాన్ని అధిగమిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఫిక్కీ వార్షిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత 12 ఏళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన మార్పులు వచ్చాయని పేర్కొన్నారు.గత ప్రభుత్వాలు పేదరిక నిర్మూలనలో విఫలమయ్యాయని విమర్శించారు. ఒకప్పుడు బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఉండేదని, ప్రస్తుతం దేశ పురోగతికి ప్రపంచమే సాక్షిగా నిలుస్తోందన్నారు. పాత విధానాలు దేశాభివృద్ధిని అడ్డుకున్నాయని పేర్కొన్నారు.ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం

మిగతా2లో...

ఇది ప్రజాపాలన కాదు.. అవినీతి పాలన!

- 20 శాతం కమీషన్ ఇస్తేనే పనులు జరుగుతున్నాయి
- కాంగ్రెస్ ఎమ్మెల్యేల వ్యాఖ్యలే ప్రభుత్వ అవినీతికి నిదర్శనం
- రూ.4 వేల పింఛన్ హామీ ఏమైంది?
- తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్,నవంబర్ 19 రాష్ట్రంలో కొనసాగుతున్నది ప్రజాపాలన కాదని, అవినీతి పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో 20 శాతం కమీషన్ ఇవ్వనిదే పనులు కావడం లేదని, ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే బహిరంగంగా చెబుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనిరుధ్‌రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలే ప్రభుత్వ అవినీతికి నిదర్శనమని పేర్కొన్నారు. గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో భూపాలపల్లి ప్రాంతానికి చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా, వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పనులు జరగాలంటే పర్సంటేజీలు ఇవ్వాల్సి వస్తోందని చెప్పారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై రూ.5 లక్షల కోట్ల దోపిడీ, టెండర్లలో అవినీతి, కుంభకోణాలకు సంబంధించి ఆరోపణలు వచ్చాయని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అక్రమాలు వెలుగులోకి వస్తాయని వ్యాఖ్యానించారు. **వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే** అవినీతి సొమ్ముతో ఓటుకు రూ.15 వేలు పంచితే ప్రజలు ఓట్లు వేస్తారనే భ్రమలో ముఖ్యమంత్రి ఉన్నారని కేటీఆర్ విమర్శించారు. ఏడాది తర్వాత రాష్ట్రంలో

మిగతా2లో...

ప్రపంచ శాంతికి అగ్రరాజ్యాలు ఒక్కటవ్వాలి!

శాంతి, భద్రత పరిరక్షణ మనందరి బాధ్యత
రష్యా, చైనా, అమెరికా కలిసి పనిచేయాలి
అణ్వాయుధాల నిరాయుధీకరణపై చర్చలు
ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం దిశగా అడుగులు: జిన్‌పింగ్, పుతిన్, ట్రంప్



2లో



రేవంత్ ప్రసంగంలో ప్రజా సమస్యలేవీ లేవు

- సిద్దిపేటకు నిలిపేసిన రూ.1,070 కోట్ల పనులపై సమాధానం చెప్పాలి.. రైతుల కష్టాలు, సంక్షేమ పథకాలపై సీఎం మౌనం వహించారని హరీశ్‌రావు

హైదరాబాద్,నవంబర్ 19 : సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన ప్రసంగంలో ప్రజా సమస్యల ప్రస్తావన లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. గంటకు పైగా సాగిన ప్రసంగంలో రాజకీయ విమర్శలు, వ్యక్తిగత వ్యాఖ్యలే తప్ప కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులకు భరోసా కల్పించే అంశాలు లేవని అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలో నిలిచిపోయిన రూ.1,070 కోట్ల అభివృద్ధి పనులపై సీఎం ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ఇందిరమ్మ

మిగతా2లో...

ఎన్నికలను బహిష్కరిస్తే ప్రజాస్వామ్యానికి ముగింపే!

ఎన్నికల్లో ఓటములైనా ఎదుర్కొంటాం.. పోటీ నుంచి తప్పుకునేది లేదు.. చికాగో యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు



చికాగో,నవంబర్ 19 : ఎన్నికల వ్యవస్థలో లోపాలు ఉన్నాయనే కారణంతో ఎన్నికలను బహిష్కరిస్తే ప్రజాస్వామ్యం అంతమైనట్లేనని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అన్నారు. ప్రజాస్వామ్యం పవిత్రమైనదని, ఎన్నికల్లో ఓటములు ఎదురైనా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. బుధవారం చికాగో

మిగతా2లో...

ప్రపంచ శాంతికి అగ్రరాజ్యాలు ఒక్కటివ్వాలి!

షెన్‌జెన్,నవంబర్ 19: ప్రపంచ శాంతి, భద్రతను కాపాడేందుకు కలిసి పనిచేయాల్సిన బాధ్యత ప్రధాన శక్తులైన అమెరికా, చైనా, రష్యాలపై ఉందని ఆ దేశాల అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, షీ జిన్‌పింగ్, వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు. గురువారం జరిగిన తొలి త్రైపాక్షిక సమావేశాన్ని చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ చారిత్రక మైలురాయిగా అభివర్ణించారు. ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో మూడు దేశాలు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.80 ఏళ్ల క్రితం రెండో ప్రపంచ యుద్ధ సమయంలో ఫాసిస్టు వ్యతిరేక కూటమిలో మూడు దేశాలు కలిసి పోరాడిన విషయాన్ని జిన్‌పింగ్ గుర్తుచేశారు. అప్పటి చారిత్రక అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని, ప్రపంచ శాంతి, స్థిరత్వం కోసం కృషి చేయాలని సూచించారు. మానవాళి పురోగతికి పరస్పర సహకారం అవసరమని పేర్కొన్నారు.**వివాదాలకు చర్చలే పరిష్కారం: ట్రంప్** ప్రపంచ సమస్యలపై చర్చల మార్గాలను తెరిచి ఉంచాల్సిన బాధ్యత ప్రధాన దేశాలపై ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నారు. విభేదాలున్న దేశాలు చర్చలకు దూరంగా ఉండటం వల్ల సమస్యలు పరిష్కారం కావని, ప్రత్యక్ష చర్చల ద్వారానే వివాదాలకు పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు. అణ్వాయుధాల నిరాయుధీకరణపై సమావేశంలో చర్చించినట్లు వెల్లడించారు. అణ్వాయుధాలను వదులుకునేలా దేశాలను ఒప్పించడం కష్టమైన ప్రక్రియ అని తెలిపారు.రష్యా-ఉక్రెయిన్ యుద్ధానికి పరిష్కారం లభించే అవకాశాలున్నాయని ట్రంప్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరు దేశాలు యుద్ధానికి ముగింపు పలకాలని కోరుకుంటున్నాయని అన్నారు. మరింత సురక్షితమైన ప్రపంచ నిర్మాణం కోసం జిన్‌పింగ్, పుతిన్‌లతో కలిసి కొత్త మార్గాలను అన్వేషించడమే తన లక్ష్యమని తెలిపారు. అణ్వాయుధాల వ్యాప్తిని అడ్డుకోవడంలో మూడు దేశాల సహకారం కీలకమని పేర్కొన్నారు. **ఆర్థిక, ఇంధన భద్రతకు సహకారం అవసరం: పుతిన్** ఆర్థిక సంబంధాలు, ఆహార, ఇంధన భద్రత, ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో మూడు దేశాల మధ్య సహకారం అవసరమని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ఉక్రెయిన్ యుద్ధంతో పాటు ఇతర ప్రాంతీయ వివాదాల పరిష్కారంలోనూ మూడు దేశాలకు ఉమ్మడి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. మాస్కో, బీజింగ్, వాషింగ్టన్ మధ్య పరస్పర గౌరవం, సమతుల్య ప్రయోజనాలతో కూడిన సహకారం ప్రపంచ స్థిరత్వాన్ని బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ఉగ్రవాదం, సరిహద్దులు దాటిన వ్యవస్థీకృత నేరాలను ఎదుర్కోవడంలోనూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణకు అన్యాయం చేసింది బీఆర్ఎస్సే!

(మొదటి పేజీ తరువాయి)

ఆహ్వానించి విందు ఇచ్చి, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి సహకరించింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. కమీషన్ల కోసం రాయలసీమ ప్రాజెక్టులకు మద్దతు ఇచ్చారని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి గతమే తప్ప భవిష్యత్తు లేదని స్పష్టం చేశారు.ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే ఇందిరమ్మ కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించేందుకు సిద్దిపేటకు వచ్చిన సీఎం, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం భారీ పాదయాత్రగా సభాస్థలికి చేరుకున్నారు. రూ.544.11 కోట్ల నిధులతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం బహిరంగ సభలో ప్రసంగించారు.2014, 2018 ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చారని, 2023లో ఆ పార్టీని ఓడించారని సీఎం అన్నారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క స్థానం కూడా రాలేదని, ఆ పార్టీకి రాజకీయ భవిష్యత్తు లేదని వ్యాఖ్యానించారు. సిద్దిపేటలో నాలుగు దశాబ్దాలుగా కేసీఆర్, హరీశ్‌రావులు అధికారాన్ని అనుభవిస్తున్నారని, ఇకపై కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 2029 ఎన్నికల్లో సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి గెలిచిన వ్యక్తికి మంత్రి పదవి ఇప్పిస్తానని ప్రకటించారు.కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టిన మదన్‌మోహన్‌ను వెన్నుపోటు పొడిచారని, టీడీపీలో చేరి ఎన్టీఆర్‌తో కలిసి ఆయనపై పోటీ చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎన్టీఆర్, చంద్రబాబు హయాంలో మంత్రి పదవులు అనుభవించి, అనంతరం ఎన్టీఆర్‌కు కూడా వెన్నుపోటు పొడిచారని విమర్శించారు. 2004లో వార్డు సభ్యుడిగా కూడా గెలవని హరీశ్‌రావు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సహకారంతో మంత్రి అయ్యారని అన్నారు. అనంతరం సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీని అణచివేశారని ఆరోపించారు.కేసీఆర్, హరీశ్‌రావులు వేల కోట్ల రూపాయలు సంపాదించారని, వారి కుటుంబ సభ్యులకు వేలాది ఎకరాల భూములు ఎలా వచ్చాయని సీఎం ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన కుటుంబాలకు తగిన గుర్తింపు దక్కలేదని విమర్శించారు. 1,200 మంది అమరుల త్యాగాలతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ కుటుంబ సభ్యులు పదవులు అనుభవించా రని, అమరుల కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపించారు. శంకరమ్మకు తగిన పదవి ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.8.11 లక్షల కోట్ల అప్పులు చేశారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. తాను ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తానని చేస్తున్న ప్రచారాన్ని ఖండించారు. నాలుగు కోట్ల మంది ప్రజల ఆశీస్సులతో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తాను తెలంగాణకు అన్యాయం చేయబోనని స్పష్టం చేశారు. 2015లో కేంద్ర మంత్రి ఉమాభారతి సమక్షంలో కేసీఆర్, హరీశ్‌రావు, చంద్రబాబు నాయుడు కృష్ణా జలాల పంపిణీపై ఒప్పందం చేసుకున్నారని గుర్తుచేశారు. ఆ ఒప్పందం ప్రకారం ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయించేందుకు అంగీకరించారని తెలిపారు. 2022లోనూ ఆ ఒప్పందాన్ని కొనసాగించేలా నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. దీనిపై శాసనసభలో చర్చించేందుకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు.గోదావరి జలాలను వినియోగించుకునేందుకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో చేపట్టిన ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు రూపురేఖలు మార్చి, కాళేశ్వరం ప్రాజెక్టుగా నిర్మించారని సీఎం విమర్శించారు. ఈ ప్రాజెక్టు కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసినా మూడేళ్లకే కూలిపోయిందని ఆరోపించారు. పాలమూరు ప్రాంత ప్రజలు కేసీఆర్‌ను గెలిపించినా ఆ ప్రాంతానికి ఆశించిన అభివృద్ధి జరగలేదన్నారు.సిద్దిపేట వైద్య కళాశాలకు మదన్‌మోహన్ పేరు పెట్టాలని ఆరోగ్య శాఖ మంత్రికి ఆదేశాలు ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈ నెల 26న చిలకపచ్చ రంగు చీరలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ కుటుంబ బీమా పథకంతో ప్రతి ఇంటికీ భరోసా లభిస్తుందని పేర్కొన్నారు. కవిత, కేటీఆర్ మధ్య కుటుంబ విభేదాలపై కూడా సీఎం ప్రస్తావిస్తూ విమర్శలు చేశారు. హరీశ్‌రావు బీజేపీ నేతలతో మంతనాలు జరుపుతున్నారంటూ ఆరోపించారు.సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగం ప్రధానంగా కృష్ణా జలాల పంపిణీ, రాయలసీమ ఎత్తిపోతల పథకం, కాళేశ్వరం ప్రాజెక్టు, బీఆర్ఎస్ పాలనపై సాగింది. బీఆర్ఎస్ నేతల ఆరోపణలకు సమాధానంగా గతంలో జరిగిన ఒప్పందాలను ప్రజల ముందుంచేందుకు సిద్ధమని సీఎం ప్రకటించారు.

ఇది ప్రజాపాలన కాదు.. అవినీతి పాలన!

(మొదటి పేజీ తరువాయి)

వచ్చేది గులాబీ జెండా ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకత బీఆర్ఎస్‌కు అనుకూలంగా మారుతుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ నాయకులు అవినీతి ద్వారా సంపాదించిన సొమ్మును కక్కిస్తామని, అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్ట బోమని హెచ్చరించారు.**పింఛన్లలో 4.70 లక్షల కోతలు** పింఛన్ల సంఖ్యను తగ్గించి, కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేసుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 44.70 లక్షల పింఛన్లు ఉండేవని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు విడతల్లో మొత్తం 4.70 లక్షల పింఛన్లకు కోత పెట్టిందని విమర్శించారు. కొత్తగా 4.63 లక్షల పింఛన్లు మంజూరు చేసినట్లు చెబుతున్న ప్రభుత్వం, తొలగించిన వాటితో పోలిస్తే ఏడు వేల పింఛన్లు తక్కువగా ఇచ్చిందని వివరించారు. ఎన్నికల సమయంలో పింఛన్‌ను రూ.4 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి, మూడేళ్లు గడిచినా రూ.2 వేలే ఇస్తున్నారని ప్రశ్నించారు.

తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు

కాంగ్రెస్, బీజేపీ నాయకులు తెలంగాణ ప్రయో జనాల కోసం ప్రశ్నించకుండా ఢిల్లీ పెద్దలకు అనుకూ లంగా వ్యవహరిస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ఢిల్లీకి తాకట్టు పెట్టారని ఆరోపించారు. ఢిల్లీ నాయకులు రాష్ట్రానికి వచ్చినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్న తీరుపై విమ ర్శలు చేశారు. ప్రియాంక గాంధీ పర్యటన సమయంలో ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరును ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో బైక్‌పై వెళ్తుంటే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రి వివేక్ వెంకటస్వామి వెనుక పరుగులు తీశారని వ్యాఖ్యానించారు. బీజేపీ లోనూ ఇదే పరిస్థితి ఉందని, అమిత్‌షా హైదరాబాద్‌కు వచ్చినప్పుడు రాష్ట్ర బీజేపీ నాయకులు వ్యవహరించిన తీరుపై విమర్శలు చేశారు. ఢిల్లీ పెద్దల కు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవికి ముప్పు వస్తుందని వ్యాఖ్యానించారు.

పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు చర్యలు చేపట్టండి

- మరో ఘటన జరిగే వరకు వేచి చూడొద్దు.. ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

అమరావతి,నవంబర్ 19 : పాఠశాలల్లో విద్యార్థుల భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించరాదని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టం చేసింది. అనంతపురం జిల్లా రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రానిక్ రంపంతో దాడి జరిగిన ఘటనను ప్రస్తావిస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించింది. పిల్లలను పాఠశాలలకు పంపే తల్లిదండ్రుల ఆందోళనను అర్థం చేసుకోవాలని పేర్కొంది. విద్యార్థుల భద్రతకు సంబంధించి స్పష్టమైన మార్గదర్శకాలు రూపొందించి, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లిసా గిల్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణ నాటికి



భద్రతా చర్యలపై నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీ గోడలు నిర్మించడంతోపాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో అగ్నిమాపక పరికరాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరుతూ కాకినాడకు చెందిన హెల్ప్ ది పీపుల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ కీతినీడి అఖిల్ శ్రీ గురుతేజ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా రాప్తాడు ఘటనను ప్రస్తావించిన ధర్మాసనం, మరో ఘటన జరిగే వరకు అధికారులు ఎదురుచూడకూడదని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల ప్రాంగణాలకు ప్రహరీ గోడల నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, అవసరమైన నిధులు మంజూరు చేస్తున్నామని విద్యాశాఖ తరపు ప్రభుత్వ న్యాయవాది గుర్రం రామచంద్రరావు ధర్మాసనానికి వివరించారు. ప్రైవేటు పాఠశాలల్లోనూ భద్రతా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. కొన్ని ప్రైవేటు పాఠశాలల్లో తల్లిదండ్రుల పేర్లు ముందుగా నమోదు చేసుకుని, గుర్తింపు కార్డులు చూపించిన తర్వాతే లోపలికి అనుమతిస్తున్న విధానాన్ని ధర్మాసనం ప్రస్తావించింది. విద్యార్థుల భద్రతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయో లేదో వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశిస్తూ విచారణను వాయిదా వేసింది.

భారత్ పేదరికాన్ని జయించింది!

(మొదటి పేజీ తరువాయి)

గత 13 ఏళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని మోదీ తెలిపారు. ఇది తమ ప్రభుత్వ హయాంలో సాధ్యమైందని అన్నారు. వ్యాపారాలను ప్రోత్సహించేందుకు కార్పొరేట్ పన్నును 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించామని, రూ.12 లక్షల వరకు వార్షిక ఆదాయం ఉన్నవారికి పన్ను మినహాయింపు కల్పించామని వివరించారు.రాబోయే 20 ఏళ్లలో దీర్ఘకాలిక పెట్టుబడులకు 'ఇండియా ఫస్ట్' విధానాన్ని పునాదిగా చేసుకోవాలని పారిశ్రామికవేత్తలకు సూచించారు. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టాలని పిలుపునిచ్చారు.

గోపాల్‌పూర్ వైపు అక్వాన్ తుపాను

అమరావతి,నవంబర్ 19:బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తీవ్ర తుపాను ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా తీరాల వైపు దూసుకొస్తోంది. నవంబర్ 20 మధ్యాహ్నం నర్సాపూర్ నుంచి పూరీ మధ్య గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తీరం దాటే సమయంలో గంటకు 90100 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండగా, గాలుల వేగం అప్పుడప్పుడు 110 కిలోమీటర్ల వరకు చేరవచ్చని హెచ్చరించింది.తుపాను ప్రభావంతో ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.తుపాను ముప్పు నేపథ్యంలో ఒడిశాలో ముందస్తు సహాయక చర్యలు చేపట్టారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. సహాయక బృందాలను సిద్ధం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించే జాగ్రత్తలు పాటించాలని విపత్తు నిర్వహణ శాఖ కోరింది.

అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టొద్దు!

అమరావతి,నవంబర్ 19: కృష్ణా, గోదావరి నదులపై కేంద్ర ప్రభుత్వ అనుమతులు లేకుండా కొత్త ప్రాజెక్టులు చేపట్టరాదని కేంద్ర జలశక్తి శాఖ స్పష్టం చేసింది. ప్రాజెక్టుల సమగ్ర నివేదికలను (డీపీఆర్) సంబంధిత నదీ యాజమాన్య బోర్డులకు సమర్పించి, వాటి పరిశీలన అనంతరం అపెక్స్ కౌన్సిల్ ఆమోదం పొందాలని సూచించింది.ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం-2014లోని నిబంధనల ప్రకారం రెండు రాష్ట్రాలు కొత్త ప్రాజెక్టులను చేపట్టే ముందు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), గోదావరి నదీ యాజమాన్య బోర్డు (జీఆర్ఎంబీ) పరిశీలన, సాంకేతిక అనుమతులు పొందాలి. అనంతరం అపెక్స్ కౌన్సిల్ ఆమోదం తప్పనిసరి.ఈ మేరకు 2020 అక్టోబర్ 6న జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో ఇరు రాష్ట్రాలు కొత్త ప్రాజెక్టుల డీపీఆర్‌లను బోర్డులకు సమర్పించాలని నిర్ణయించారు. అనుమతులు పొందే వరకు కృష్ణా, గోదావరి నదులపై కొత్త ప్రాజెక్టుల పనులు చేపట్టవద్దని కేంద్రం స్పష్టం చేసింది.

రేవంత్ ప్రసంగంలో ప్రజా సమస్యలేవీ లేవు

(మొదటి పేజీ తరువాయి)

జీవిత బీమా పథకం అమలు, గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన కేసీఆర్ కిట్, న్యూట్రిషన్ కిట్, ఆరోగ్యలక్ష్మి, ఫీజు రీయింబర్స్‌మెంట్, దళితబంధు, రైతుబీమా, గొర్రెలు, చేపల పంపిణీ, కంటి వెలుగు, మన ఊరు-మన బడి వంటి పథకాల పరిస్థితిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ పథకాలను నిలిపివేశారని లేదా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు.సభలో తాడిచెట్టు, గడ్డం గురించి సీఎం చేసిన వ్యాఖ్యలను హరీశ్‌రావు తప్పుబట్టారు. తాడిచెట్టు గౌడన్నల జీవనాధారమని, దానిపై చేసిన వ్యాఖ్యలకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రాజెక్టులు, వైద్య కళాశాలలకు పేర్లు మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం ఘనత పొందుతోందని విమర్శించారు. సిద్దిపేట అభివృద్ధికి కొత్తగా ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమ వేదికగా స్పందించారు.

డోవల్, గోయల్‌కు అమెరికా కోర్టు సమన్లు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పరిణామం చోటుచేసుకుంది.డోవల్‌కు సమన్లు అందజేసేందుకు పటియాలా హౌస్ జిల్లా కోర్టును, గోయల్‌కు అందజేసేందుకు ద్వారక, తీస్ హజారీ జిల్లా కోర్టులను సంప్రదించాలని న్యాయమూర్తి కేథరిన్ పోల్క్ ఫైల్లా ఆదేశించారు. హేగ్ ఒప్పందం ప్రకారం సాధారణ విధానంలో సమన్లు అందజేసే ప్రయత్నం విఫలమవడంతో ప్రత్యామ్నాయ మార్గంలో భారత కోర్టుల ద్వారా అందజేసేందుకు అనుమతించారు.అమెరికాలో తనను హత్య చేసేందుకు కుట్ర జరిగిందంటూ పన్నూన్ 2024లో ఈ దావా వేశారు. ఈ కుట్రలో డోవల్, గోయల్ తదితరులు ప్రమేయం ఉందని ఆయన ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలు నిరూపితమైనవి కావు. భారత్ ఈ దావాను కల్పితమైనది, దురుద్దేశపూరితమైనదిగా పేర్కొంటూ తిరస్కరించింది. న్యాయపరమైన పత్రాలను భారత్‌లో అందజేయాలంటే కేంద్ర న్యాయశాఖ ద్వారానే పంపాలని విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. ఈ పౌర దావాలో అమెరికా ప్రభుత్వం భాగస్వామి కాదు.

ఎన్నికలను బహిష్కరిస్తే ప్రజాస్వామ్యానికి ముగింపే!

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీలో విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల వ్యవస్థలో సమస్యలు ఉన్నాయని చెప్పాలంటే వంద, రెండు వందలు, మూడు వందల శాతం ఆధారాలు చూపించాల్సి ఉంటుందని రాహుల్ అన్నారు. ప్రతిపక్షాలు ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిస్తే ఆ క్షణమే ప్రజాస్వామ్యానికి ముగింపు పలికినట్లవుతుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థను అంతం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు.ఎన్నికల వ్యవస్థలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేస్తూ, ఈ క్రమంలో ఎదురయ్యే ఓటములు, ఇబ్బందులను భరించడమే తమ వ్యూహమని చెప్పారు. ప్రొఫెసర్ రాబర్ట్ పాప్ సమన్వయంలో ఈ కార్యక్రమం జరిగింది. రెండు రోజుల అమెరికా పర్యటనలో భాగంగా రాహుల్ మంగళవారం కొలంబియా యూనివర్సిటీ, బుధవారం చికాగో యూనివర్సిటీ విద్యార్థులతో సమావేశమయ్యారు.

ములుగు మున్సిపాలిటీని ప్రజల సొమ్ముతో కాదు ప్రభుత్వ నిధులతో అభివృద్ధి చేయాలి

- బి ఆర్ ఎస్ పార్టీ ములుగు మండల మాజీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో
- భారీ రాస్తారోకో, ధర్నా నిర్వహించారు.
- ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా
- ములుగు నియోజక వర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హాజరైయ్యారు
- ములుగు ప్రజలపై పన్నుల భారం మోపడం సరికాదు -- పెంచిన ఇంటి, వాణిజ్య పన్నులను వెంటనే తగ్గించాలి
- ప్రజల జేబులకు చిల్లులు పెట్టి మున్సిపల్ అభివృద్ధి చేస్తామనడం దుర్మార్గం
- బడే నాగజ్యోతి
- పన్నులు తగ్గించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలు తప్పవు









ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :
ములుగు మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల పెంచిన ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ పార్టీ ములుగు మండల మాజీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి హాజరై

మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, వ్యాపారవేత్తలపై ప్రభుత్వం అదనపు పన్నుల భారం మోపడం అన్యాయమని, పెంచిన పన్నులను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బడే నాగజ్యోతి మాట్లాడుతూ ... ములుగు మున్సిపాలిటీ పరిధిలో నివసిస్తున్న సామాన్య ప్రజలు ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ఆర్థిక ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని, మరోవైపు చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న వ్యాపారవేత్తలు కూడా అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులను భారీగా పెంచి ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.మున్సిపల్ శాఖ మంత్రి సొంత నియోజకవర్గం, సొంత మండలమైన ములుగులో అభివృద్ధి కోసం ప్రభుత్వ నిధులు తీసుకురావాల్సింది పోయి, ప్రజల నుంచి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేసి మున్సిపాలిటీని అభి వృద్ధి చేస్తామనడం విద్దూరంగా ఉందని విమర్శించారు.

మున్సిపల్ శాఖ బాధ్యతలు నిర్వహిస్తున్న మంత్రి తన సొంత ప్రాంతమైన ములుగు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ములుగు మున్సిపాలిటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సూచించారు. ప్రభుత్వ నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసి చూపించాల్సింది పోయి, ప్రజల జేబులకు చిల్లులు పెట్టి పన్నుల రూపంలో డబ్బులు వసూలు చేయడం సరైన విధానం కాదని మండిపడ్డారు.

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ములుగు పట్టణానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు స్పష్టంగా చెప్పాలి. ములుగు ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి? మున్సిపాలిటీ అభివృద్ధికి తీసుకువచ్చిన ప్రత్యేక నిధులు ఎన్ని? ప్రజలకు కల్పించిన కొత్త సౌకర్యాలు ఏమిటి? అనే విషయాలపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.ఇష్టానుసారంగా పన్నులు పెంచుకుంటూ పోతే సామాన్య ప్రజలు ఎలా జీవించాలి? చిన్న వ్యాపారులు తమ వ్యాపారాలను ఎలా కొనసాగించాలి? ఇప్పటికే అద్దెలు, విద్యుత్ బిల్లులు, కార్మికుల జీతాలు, వస్తువుల కొనుగోలు ధరలతో ఇబ్బందులు పడుతున్న వ్యాపారులపై అదనపు వాణిజ్య పన్నుల భారం మోపడం వల్ల వారి జీవనోపాధి దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు.మున్సిపాలిటీకి ఆదాయం పెంచుకోవాలనే ఉద్దేశంతో ప్రజలపై భారాలు మోపడం కాకుండా, ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, ఆ బాధ్యతను విస్మరించి పన్నుల పెంపుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని అన్నారు.

ప్రజల సమస్యలపై పోరాటం చేయడం బీఆర్ఎస్ పార్టీకి కొత్తేమీ కాదు. ప్రజల హక్కుల కోసం ఉద్యమించడం, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ప్రశ్నించడం మా పార్టీకి కృత్యం కాదు.. అది మా బాధ్యత. ప్రజలపై మోపిన అదనపు పన్నుల భారాన్ని తగ్గించే వరకు ప్రజల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలో పెంచిన ఇంటి పన్నులు, వాణిజ్య పన్నులను తక్షణమే వెనక్కి తీసుకోవాలని, పాత పన్నుల విధానాన్ని కొనసాగించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పెంచిన పన్నులను వెంటనే తగ్గించకపోతే రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, ప్రజల ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని ప్రభుత్వం తక్షణమే స్పందించాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధి చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే ప్రజలపై పన్నుల భారం మోపకుండా ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేసి చూపించాలని, ప్రజల సొమ్ముతోనే అభివృద్ధి చేస్తామనే ఆలోచనను ప్రభుత్వం విడనాడాలని హితవు పలికారు. ములుగు ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, ప్రజలకు అన్యాయం జరిగితే ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని బడే నాగజ్యోతి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము రమేష్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పోమ నాయక్, జిల్లా నాయకులు వేములపల్లి భిక్షపతి, ఎంపిటిసి ల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు పోరిక విజయ్ రామ్ నాయక్, భూక్య జంపన్న,ములుగు కార్పొరేటర్లు బైకాని సునీత ఓదెలు, బైకాని సాగర్, గండ్రకోట వాణి కుమార్,వేణు, లక్ష్మీ , భరత్, యువజన విభాగం అధ్యక్షుడు కోగిల మహేష్, మాజీ ఎంపిటిసి గొర్రె సమ్మయ్య, గరిగె రఘు, పైడిమల్ల భాస్కర్ , సంతోష్, ముంజాల భిక్షపతి, రాణా ప్రతాప్,రవిరామన్ , సారయ్య, మాజీ ఎంపీటీసీ వంకూదోతు రాందాస్, మోహన్.నవీన్ . గండి కుమార్, ఆకుతోట చంద్రమౌళి, శేఖర్, కార్తీక్, చంటి , రంజిత్, భరత్, సతీష్ , తదితరులు పాల్గొన్నారు...

కన్నాయిగూడెం అటవీ శాఖలో కలప స్మగ్లింగ్



కన్నాయిగూడెం, నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్): ములుగు జిల్లా కన్నాయిగూడెం మండల అటవీ శాఖలో కలప స్మగ్లింగ్ వ్యవహారం కలకలం రేపుతోంది. అటవీ శాఖలో పని చేస్తున్న సుమారు 8 మంది సిబ్బందిపై డిప్యూటీ రేంజ్ అధికారి అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. టేకు, జిట్రేగి కలప అక్రమ రవాణాకు పాల్పడుతున్న రెండు వాహనాలకు డబ్బులు తీసుకుని, ఫారెస్ట్ సిబ్బంది (ఫారెస్ట్ స్టాప్) స్మగ్లర్లకు సహకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించి పూర్తి ఆధారాలతో పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ఓ వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అటవీ శాఖలోని కొందరు సిబ్బందిపైనే అక్రమ కలప రవాణా (టింబర్ స్మగ్లింగ్) ఆరోపణలు రావడం చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై విచారణ (ఇన్వెస్టింగ్) కొనసాగు తుండగా, మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మీడియా చైర్మన్‌గా చాకలి శైలేందర్



బాలానగర్ నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :
తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ మీడియా చైర్మన్‌గా పార్టీ సీనియర్ నేత చాకలి శైలేందర్ నియమితులయ్యారు. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ శ్రీనివాస్ బి.వి. గురువారం ఒక అధికారిక ప్రకటనలో వెల్లడించారు.తెలంగాణలో పార్టీ సంస్థాగత వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు, క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ బలోపేతానికి శైలేందర్ అందిస్తున్న నిరంతర సేవలను శ్రీనివాస్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా ప్రశంసించారు.హైదరాబాద్‌కు చెందిన చాకలి శైలేందర్, ఇండియన్ యూత్ కాంగ్రెస్ ద్వారా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి. అంచెలంచెలుగా ఎదుగుతూ పార్టీలో పలు కీలక పదవులను చేపట్టారని. గతంలో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్‌లో చురుకైన పాత్ర పోషించడమే కాకుండా, రాహుల్ గాంధీ చేపట్టిన చారిత్రాత్మక 'భారత్ జోడో యాత్ర'లోనూ ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. అంతేకాకుండా, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కీలక బాధ్యతలు నిర్వర్తించి, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడంలో తనవంతు ముఖ్య భూమిక పోషించారని. పార్టీ కోసం శైలేందర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ కీలక బాధ్యతలను అప్పగించినట్లు
శ్రీనివాస్ పేర్కొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన జి. రాము గౌడ్



బాలనగర్: బాలనగర్ లోని కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యూసుఫ్ జన్మదిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన టిఆర్ఎస్ మాజీ కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శి
జి. రాము గౌడ్....

ఇందిరా గాంధీ సేవలు చిరస్మరణీయం



- జవహర్‌నగర్‌లో ఘనంగా మాజీ ప్రధాని జయంతి వేడుకలు.. నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

మేడ్చల్ మల్కాజిగిరి: నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మల్కాజిగిరి జోన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశాభివృద్ధికి, ప్రజా సేవకు ఆమె చేసిన సేవలను నాయకులు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ చైర్మన్, మల్కాజిగిరి పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గడ్డం శ్రీనివాస్, మాజీ మేయర్ దొంతగాని శాంతి గౌడ్, మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా, ఓబీసీ విభాగం చైర్మన్ పసుపులేటి వీరభాస్కరరావు, ఎస్సీ విభాగం కన్వీనర్ మొగిలిపాక వెంకటేష్, మాజీ కార్పొరేటర్లు బల్లి శ్రీనివాస్ గుప్తా, మాట్ల క్రాంతి, జవహర్‌నగర్ ఎస్సీ విభాగం చైర్మన్ సాయికుమార్, వినయ్, మహిళా నాయకులు అనంత లక్ష్మి, జిల్లా ఉపాధ్యక్షురాలు గండి సునీతతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ పన్నులపై ప్రతిపక్షాలది అవగాహన లేని రాజకీయ రాద్ధాంతం

- వాస్తవాలను ప్రజలు గమనించాలి
- వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకుంటాం
- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చింతనిప్పుల బిక్షపతి



ములుగు జిల్లా ప్రతినిధి నవంబర్ 18(పీపుల్స్ న్యూస్) :ములుగు మున్సిపాలిటీలో పన్నుల విధానంపై గత కొన్ని రోజులుగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చేస్తున్న ఆరోపణలు ప్రజలను, వ్యాపారులను తప్పుదోవ పట్టించేలా ఉన్నాయి. వాస్తవాలను తెలుసుకోకుండా రాజకీయ లబ్ధి కోసం రాద్ధాంతం చేయడం సరైన పద్ధతి కాదు.2025 మే 29న గౌరవ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారి ప్రత్యేక చొరవతో ములుగు మున్సిపాలిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయించడం జరిగింది. గతంలో



కేవలం జీవోతోనే పరిపాలన కొనసాగించిన పరిస్థితికి భిన్నంగా, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మున్సిపాలిటీకి చట్టబద్ధమైన గుర్తింపు కల్పించడంలో మంత్రి సీతక్క కృషి కీలకమైనది.మున్సిపాలిటీలో ప్రస్తుతం అమలవుతున్న పన్నుల విధానం 2019 మున్సిపల్ చట్టంలోని నిబంధనలకు అనుగుణంగానే రూపొందిం చబడింది. గతంలో గ్రామపంచాయతీ పరిధిలో చెల్లించిన పన్నులకు, మున్సిపాలిటీ పరిధిలో అమలయ్యే కమర్షియల్, రెసిడెన్షియల్ పన్నులకు మధ్య చట్టపరమైన వ్యత్యాసం ఉంటుంది. మార్కెట్ విలువ ఆధారంగా క్యాపిటల్ వ్యాల్యూ లెక్కించి పన్నులు నిర్ణయించే విధానం అమలులో ఉంది.ముఖ్యంగా, మున్సిపల్ చట్టంలో నిర్దేశించిన కనీస పన్ను శాతాలను దృష్టిలో ఉంచుకొని, కౌన్సిల్‌లో చర్చించిన అనంతరం కమర్షియల్ పన్నును 0.30 శాతంగా, రెసిడెన్షియల్ పన్నును 0.20 శాతంగా నిర్ణయించడం జరిగింది. ఈ నిర్ణయం ఏ ఒక్కరి వ్యక్తిగత నిర్ణయం కాదు. కౌన్సిల్ సమావేశంలో సభ్యుల సమక్షంలో చర్చించి తీసుకున్న తీర్మానం. ఆ సమావేశంలో పాల్గొన్న సభ్యులు ఇప్పుడు బయటకు వచ్చి తమకు సంబంధం లేదన్నట్లు మాట్లాడటం ప్రజలకు వాస్తవాలను దాచిపెట్టడమే అవుతుంది. మున్సిపాలిటీలో వసూలయ్యే పన్నుల మొత్తం తిరిగి ప్రజల సంక్షేమం, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు, డ్రైనేజీలు, రహదారులు, వీధి దీపాలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసమే వినియోగించబడుతుంది. ప్రజల నుంచి వసూలైన ప్రతి రూపాయి ప్రజల అభివృద్ధికే ఉపయోగపడాలన్నదే మా లక్ష్యం.ఇదే సమయంలో చిన్న, సన్నకారు వ్యాపారుల ఇబ్బందులను కూడా మేము గుర్తిస్తున్నాం. వ్యాపారుల విజ్ఞప్తులను గౌరవ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఆమె వెంటనే వ్యాపారులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకొని, మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్, కౌన్సిల్ సభ్యులతో చర్చించి చట్ట పరిధిలో సాధ్యమైనంత న్యాయం జరిగేలా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.అవసరమైతే పన్నులపై పునఃపరిశీలనకు కౌన్సిల్ తీర్మానం, సంబంధిత ప్రభుత్వ అనుమతులు, తదుపరి చట్టపరమైన ప్రక్రియలు చేపట్టాల్సి ఉంటుంది. కాబట్టి ఇది ఒకరోజులో పూర్తయ్యే ప్రక్రియ కాదని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలి.ప్రతిపక్ష పార్టీలకు మేము చెప్పేది ఒక్కటే. నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా పోరాడండి. కౌన్సిల్ సమావేశాల్లో మీ అభిప్రాయాలను బలంగా వినిపించండి. అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లండి. అంతేగానీ ప్రజలను, వ్యాపారులను భయాందోళనలకు గురిచేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవద్దు.లిమా లక్ష్యం రాజకీయాలు కాదు -- ప్రజల అభివృద్ధి. మా నిర్ణయాల్లో వ్యాపారుల సంక్షేమం, సామాన్య ప్రజల ప్రయోజనాలే ప్రాధాన్యం.లి మంత్రి సీతక్క గారి మార్గదర్శకత్వంలో, కౌన్సిల్ సభ్యులందరి సమన్వయంతో ములుగు మున్సిపాలిటీ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాం.ప్రజలను తప్పుదోవ పట్టించే అసత్య ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలని కోరుతున్నాం. ప్రజా సమస్యలపై రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి పనిచేద్దాం.

ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి
లిచింతనిప్పుల బిక్షపతి "ప్రజలను తప్పుదోవ పట్టించడం ప్రతిపక్ష బాధ్యత కాదు... ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించడమే నిజమైన ప్రతిపక్ష బాధ్యత. విమర్శల కంటే వాస్తవాలు ముఖ్యం, రాజకీయాల కంటే ప్రజా సంక్షేమం ముఖ్యం."

తెలంగాణలో వేల కోట్ల ధాన్యం మాయం! - రంగంలోకి సీఐడీ, విజిలెన్స్ - 25 మంది అరెస్ట్

హైదరాబాద్:తెలంగాణలో కస్టమ్ మిల్లింగ్ రైస్ అక్రమాలు భారీ స్థాయిలో వెలుగులోకి వస్తున్నాయి. ప్రభుత్వానికి అప్పగించాల్సిన ధాన్యాన్ని, కొందరు మిల్లర్లు పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నట్లు విజిలెన్స్ తనిఖీల్లో బయటపడుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 26 జిల్లాల్లోని 300 రైస్ మిల్లుల్లో తనిఖీలు చేయగా ఏకంగా రూ.2,196 కోట్ల విలువైన ధాన్యం గల్లంతైనట్లు గుర్తించారు. ఈ వ్యవహారంలో 63 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు కాగా 25 మందిని అరెస్ట్ చేశారు. నోటీసుల నేపథ్యంలో ఇప్పటివరకు రూ.1,500 కోట్ల వసూలయ్యాయి. అటు సీఐడీ కూడా రంగంలోకి దిగడంతో మిల్లర్లలో ఆందోళన మొదలైంది.రూ.6,700 కోట్ల అక్రమాలు జరిగినట్లు నివేదికరాష్ట్రంలో సుమారు 3 వేల రైస్ మిల్లులు ఉండగా 2021-22 నుంచి కస్టమ్ మిల్లింగ్ రైస్ కేటాయింపుల్లో అక్రమాలు భారీగా జరిగినట్లు పౌరసరఫరాల శాఖ గుర్తించింది. మిల్లులకు కేటాయించిన ధాన్యాన్ని ప్రభుత్వానికి తిరిగి



బియ్యం రూపంలో అప్పగించకుండా పక్కదారి పట్టించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ వ్యవహారంలో సుమారు రూ.6,700 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు పౌరసరఫరాల శాఖ నివేదిక రూపొందించింది. దీంతో గత జులైలో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు తనిఖీలు ప్రారంభించాయి. ఇప్పటివరకు 26 జిల్లాల్లోని దాదాపు 300 మిల్లుల్లో సోదాలు, తనిఖీలు నిర్వహించగా రూ.2,196 కోట్ల విలువైన ధాన్యం గల్లంతైనట్లు వెల్లడైంది.ఆ నాలుగు జిల్లాలో కోట్ల విలువైన ధాన్యం గల్లంతుపది శాతం మిల్లుల్లోనే సుమారు రూ.4 వేల కోట్ల వరకు అక్రమాలు జరిగినట్లు శాఖ నివేదికలో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా నాలుగు జిల్లాల్లో భారీగా అక్రమాలు గుర్తించారు. సూర్యాపేట జిల్లాలో సుమారు రూ.810 కోట్లు, నిర్మల్‌లో రూ.670 కోట్లు, నిజామాబాద్‌లో రూ.600 కోట్లు, మెదక్‌లో దాదాపు రూ.300 కోట్ల విలువైన ధాన్యం గల్లంతైనట్లు తేలింది. దీంతో ఈ నాలుగు జిల్లాల్లోని మిల్లర్ల కార్యకలాపాలపై విజిలెన్స్ ప్రత్యేక దృష్టిసారించింది. ముఖ్యంగా ఒక జిల్లాలోనే గత నాలుగేళ్లలో 24 కొత్త రైస్ మిల్లులు ఏర్పాటైనట్లు గుర్తించడంతో వాటి ఏర్పాటు వెనుక కారణాలు, అక్రమాలకు పాల్పడిన మిల్లర్లకు సహకరించిన అధికారులెవరైనా ఉన్నారా అనే కోణంలోనూ విచారణ చేస్తున్నారు.63 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు, 25 మది అరెస్టుమరోవైపు ధాన్యం గల్లంతు వ్యవహారంలో మిల్లర్లపై చర్యలు కఠినతరం అవుతున్నాయి. విజిలెన్స్ తనిఖీల్లో అక్రమాలు గుర్తించిన తర్వాత, పౌరసరఫరాల శాఖ అధికారులు తొలుత మిల్లర్లకు కొంత గడువు ఇచ్చి రికవరీ నోటీసులు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ డబ్బులు చెల్లించని వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయిస్తున్నారు. ఇలా ఇప్పటివరకు 63 మంది మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు కాగా వారిలో 25 మందిని అరెస్ట్ చేశారు. కేసులు, అరెస్టుల భయంతో పలువురు మిల్లర్లు గల్లంతైన ధాన్యం విలువను తిరిగి చెల్లించేందుకు ముందుకొస్తున్నారు. ఇప్పటివరకు సుమారు రూ.1,500 కోట్లు వసూలయ్యాయి. ఇందులో మూడు జిల్లాల నుంచే రూ.910 కోట్లు ప్రభుత్వానికి తిరిగి అందాయి.హైకోర్టును ఆశ్రయిస్తున్న మిల్లర్లుసూర్యాపేటలో రూ.430 కోట్లు, నిజామాబాద్‌లో రూ.240 కోట్లు, నిర్మల్‌లో రూ.230 కోట్లను మిల్లర్లు చెల్లించారు. పాల్పడిన మిల్లర్లు, వారికి సహకరించిన అధికారుల పాత్రను కూడా వెలికితీసేందుకు దర్యాప్తు సంస్థలు ప్రయత్నిస్తున్నాయి.

విద్యాసాగర్ మృతి పట్ల కేసీఆర్ సంతాపం



హైదరాబాద్ :
మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అచ్చా విద్యాసాగర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న సాయంత్రం తుది శ్వాస విడిచారు. ఆయన మరణవార్త తెలుసుకున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విద్యాసాగర్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ నాటి టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సమయం నుంచి విద్యాసాగర్‌తో తనకు ఉన్న ఉద్యమ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "వరంగల్ కేంద్రంగా సాగిన తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యాసాగర్ మరణంతో తెలంగాణ ఒక నిఖార్సయిన ఉద్యమకారున్ని కోల్పోయింది" అని కేసీఆర్ పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం వరంగల్ వేదికగా సాగిన పోరాటాల్లో, ముఖ్యంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ఉద్యమాన్ని ముందుండి నడిపించడంలో ఆయన పోషించిన పాత్ర ఎనలేనిదని గుర్తుచేశారు.అచ్చా విద్యాసాగర్ మృతి పట్ల మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కూడా తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి, పార్టీకి విద్యాసాగర్ అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని అన్నారు. ఆయన మరణం పార్టీకి, ఉద్యమకారులకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉద్యమ కాలం నుంచి నిబద్ధతతో పనిచేసిన సీనియర్ నేత విద్యాసాగర్ మృతితో బీఆర్ఎస్ శ్రేణుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

నచ్చిన నంబర్ కావాలంటే ఇక స్పీడ్ పెంచాల్సిందే:
తెలంగాణ రవాణా శాఖ కీలక నిర్ణయం

హైదరాబాద్: :నచ్చిన ఫ్యాన్సీ నంబర్ కోసం కొత్త వాహనాలకు నెలల తరబడి శాశ్వత రిజిస్ట్రేషన్ చేయకుండా తిప్పే ఆటలకు తెలంగాణ రవాణా శాఖ గట్టిగా అడ్డుకట్ట వేసింది. తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్) తీసుకున్న తర్వాత రోడ్లపై తిరుగుతూ కాలయాపన చేసే ధోరణిని అరికట్టేందుకు తాజాగా నిబంధనలను కఠినతరం చేసింది. ఇప్పటివరకు ఫ్యాన్సీ నంబర్ ఎంపిక కోసం కల్పించిన రెండు నెలల సుదీర్ఘ గడువును సగానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇకపై నెల రోజుల్లోపే ప్రక్రియ మొత్తం తేల్చుకోవాలని స్పష్టం చేస్తూ జారీ చేసిన నూతన ఉత్తర్వులు బుధవారం నుంచే అమల్లోకి వచ్చాయి.కొత్త నిబంధనల ప్రకారం.. తాత్కాలిక రిజిస్ట్రేషన్ జారీ అయిన తేదీ మొదలుకొని సరిగ్గా 30 రోజుల్లోనే నిర్దేశిత నంబర్ రిజర్వేషన్, ఆన్‌లైన్ బిడ్డింగ్, ఫీజుల చెల్లింపు వ్యవహారాలన్నీ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది. ఆ గడువు దాటితే వాహనదారుడికి ఎలాంటి ప్రత్యేక హక్కులు ఉండవు. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ దానంతట అదే ఒక సాధారణ ర్యాండమ్ నంబర్‌ను కేటాయించేస్తుంది. ఆ తర్వాత ఇక ఫ్యాన్సీ నంబర్ మార్చుకునే అవకాశం ఉండదు. షోరూమ్‌లో బండి డెలివరీ ఇచ్చే సమయంలోనే ఈ కొత్త నిబంధనల గురించి కొనుగోలుదారులకు వివరంగా చెప్పాలని డీలర్లను రవాణా శాఖ అప్రమత్తం చేసింది.గతంలో 60 రోజుల వెసులుబాటు ఉండటంతో చాలామంది టీఆర్ నంబర్లతోనే దర్జాగా రోడ్లపై వాహనాలను నడిపేవారు.



'నా 26 ఏళ్ల సర్వీసులో 20 ట్రాన్స్‌ఫర్‌లు' ఏ పోస్టింగ్ ఇచ్చినా తగ్గేది లేదన్న సజ్జనర్

హైదరాబాద్:తనపై సోషల్ మీడియాలో విపరీతంగా వస్తున్న విమర్శలపై అగ్నిమాపక శాఖ డీజీ వీసీ సజ్జనర్ స్పందించారు. కొందరు తమ ఉనికి చాటుకునేందుకే తన ఫోటో, పేరు వాడుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎలాంటి ఆధారాలు లేకుండా చేసే ఆరోపణలకు కాలమే సమాధానం చెబుతుందని ఆయన హెచ్చరించారు. హైదరాబాద్ సీపీగా ఉన్న సజ్జనర్‌పై ప్రభుత్వం బదిలీ వేటు వేయడంతో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి నాగేశ్వర్ రావు ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. 'సజ్జనర్ యూనిఫాం వేసుకున్న ఒక క్రిమినల్ అని అందులో రాసుకొచ్చారు' ఆ వ్యాఖ్యలపై సజ్జనర్ పరోక్షంగా స్పందించారు. అగ్నిమాపక, విపత్తు నిర్వహణ శాఖ డీజీగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో సజ్జనర్ విలేకరుల ప్రశ్నలకు బదులిచ్చారు.26 ఏళ్లలో 20 పోస్టింగ్‌లుతాను సర్వింగ్ ఆఫీసర్‌ని, రోడ్డుపైకి వచ్చి గొడవ చేసే



పరిస్థితి లేదని సజ్జనర్ అన్నారు. తన పేరు, సోషల్ మీడియాలో హ్యాష్‌ట్యాగ్ పెడితే మైలేజ్ వస్తుందని కొందరు అలా చేస్తున్నారని, సమయం వచ్చినప్పుడు చట్టం తన పని తాను చేసుకుపోతుందని పేర్కొన్నారు. వీటన్నింటిపై కచ్చితంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. తన 26 ఏళ్ల సర్వీసులో ఏం చేశానో, తన త్యాగమేంటో తెలంగాణ ప్రజలందరికీ తెలుసన్నారు. 26 ఏళ్లలో 20 పోస్టింగ్‌లు వచ్చాయని, ప్రభుత్వం ఏ బాధ్యత అప్పగించినా అంకిత భావంతో పనిచేస్తానని చెప్పారు. ఏ పోస్టింగ్ ఇచ్చినా తగ్గేది లేదని చెప్పుకొచ్చారు."నేను ఒక ఐపీఎస్? ఆఫీసర్‌ను కనుక కొన్ని పరిమితులుంటాయి. రోడ్డుపైకి ఎక్కి గొడవ చేసే పరిస్థితి ఉండదు. విమర్శించిన వారికి కాలమే సమాధానం చెబుతుంది. ఎవరు ఏంటనేది అందరికీ తెలుసు. ఈ రాష్ట్రంలో 26 ఏళ్ల నుంచి రకరకాల జిల్లాల్లో పనిచేసి వచ్చాను. నేను ఏం చేశాను అనేది ప్రజలందరికీ తెలుసు. విమర్శలు చేసే వాళ్లు ఉనికి చాటుకోవడానికి సజ్జనర్ ఫోటోలు, పేర్లు పెడితే ఎక్కువ చూస్తారని చేస్తున్నారు. వారికి కాల మే సమాధానం చెబుతుంది. కొందరు వారి ఉనికి చాటుకోవడానికి నా ఫోటో, పేరు పెట్టి దుష్ప్రచారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. దానికి ఎటువంటి ఆధారం లేదు. చట్టం తన పని తాను చేయాల్సి వస్తుంది. టైమ్? వచ్చినప్పుడు చర్యలు తీసుకుంటాం "తెలంగాణలో అగ్నిప్రమాదాల నివారణ, రెస్పాన్స్ టైమ్‌ను మరింత మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి పెడతామని సజ్జనర్ చెప్పారు. ఫైర్, ఎస్‌పీఎఫ్ విభాగాల్లోని 5 వేల మంది సిబ్బందికి గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ అమలు చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో వేగంగా పెరుగుతున్న హైరైజ్ బిల్డింగ్‌లు, ఇండస్ట్రీస్‌లో ఫైర్ సేఫ్టీపై లోతైన ఆడిట్ నిర్వహిస్తామన్న డీజీ పాత భవనాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, హాస్టళ్లలో అగ్నిమాపక నిబంధనలు కఠినంగా అమలు చేయనున్నట్లు వివరించారు. మంది ప్రాణాలను కాపాడినట్లు తెలిపారు.

ఓయూలో యువ మేధస్సు - 88 బృందాలతో 'అన్వేషణ్-2026' సదస్సు

హైదరాబాద్ :ఉస్మానియా విశ్వవిద్యాలయం మరో అరుదైన ఘట్టానికి వేదికైంది. యువ విద్యార్థుల్లోని పరిశోధనా ప్రతిభను వెలికితీసేందుకు అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ సహకారంతో నిర్వహిస్తున్న 'అన్వేషణ్-2026' ఘనంగా జరిగింది. ఈ సదస్సులో దక్షిణాది రాష్ట్రాల నుంచి వచ్చిన యువ శాస్త్రవేత్తలు తమ వినూత్న ఆవిష్కరణలను ప్రదర్శించారు. సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు చూపే ఆవిష్కరణలు ఆకట్టుకున్నాయి.మరో అరుదైన ఘట్టానికి వేదికగా ఓయూ క్యాంపస్ విద్యార్థుల మేధస్సుకు పదును పెడుతూ, సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపే అరుదైన ఆవిష్కరణ ప్రదర్శనకు ఉస్మానియా యూనివర్సిటీ వేదికైంది. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'అన్వేషణ్-2026' సౌత్ జోన్ సదస్సు ఘనంగా ప్రారంభమైంది.ఈ ప్రదర్శన కార్యక్రమానికి దక్షిణ భారత్‌లోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళం, తమిళనాడు నుంచి 88 బృందాల్లో 234 మంది విద్యార్థులు తమ పరిశోధన ప్రాజెక్టులను ప్రదర్శించారు.



బేసిక్ సైన్సెస్, అగ్రికల్చర్ సైన్సెస్, సోషల్ సైన్సెస్, ఇంటర్ డిసిప్లీనరీ, ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్, హెల్త్ సైన్సెస్‌లో ప్రాజెక్టులను ప్రదర్శించారు.మేం ఉమెన్? సేఫ్టీ స్మార్ట్? వాచ్? కనుగొన్నాం. చిన్న పిల్లలు, కాలేజీ అమ్మాయిలు, ప్రతి ఒక్కరూ ఎలాంటి నెట్?వర్క్? లేకుండా ఈ వాచ్?ను యాక్సెస్? చేసుకోవచ్చు. వాచ్?లో ఉన్న ఒక బటన్? నొక్కితే చాలు దగ్గరలోని పోలీస్? స్టేషన్?కు, తల్లిదండ్రులకు వారు ఎక్కడున్నారో సమాచారం వెళుతుంది. - విద్యార్థిని ఆధునిక సాంకేతికతతో సరికొత్త పరికరాల ఆవిష్కరణ ఆయా విభాగాల కు చెందిన విద్యార్థులు సమస్యలకు పరిష్కారా లు చూపేలా వీటిని రూపొంది ంచారు. మేధస్సుకు పదును పెట్టి సాంకేతికతను వినియోగించు కొని సరికొత్త పరికరాలను ఆవిష్కరిం చారు. వాటిని పీపీటీ రూపంలో న్యాయనిర్ణేతల ముందు ప్రదర్శించి వాటి పనితీరును వివరించారు. ఏ తరహా సమస్యకు తమ ఆవిష్కరణ పరిష్కారం చూపుతుంది. తాము దానిని ఎలా రూపొందించాము. అనే వివరాలను వివరిస్తున్నారు. ఇదే క్రమంలో న్యాయనిర్ణేతలు సైతం విద్యార్థుల ఆవిష్కరణలపై సూచనలు, సలహాలు అందించారు.మోకాళ్ల నొప్పులతో మెట్లు ఎక్కేవారికి రక్షణ కవచంవిద్యార్థి దశలోని ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టిన వీరు ఆయా రంగాల్లోని సమస్యలు గుర్తించి వాటికి పరిష్కారం చూపేలా ప్రత్యేక పరికరాలు రూపొందించారు. వాటిల్లో మోకాళ్ల నొప్పులతో మెట్లు ఎక్కేవారికి రక్షణ కవచంతో పాటు శీతల పానీయాల్లో మత్తుమందును కనిపెట్టే కోడిగుడ్డు పెంకు, ఆసుపత్రుల్లోని బయో వ్యర్థాలను వేరు చేసే చెయ్యి ఇలాంటి వినూత్న ఆవిష్కరణను ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు రూపొందించారు. ప్రయోగాత్మకంగా వీటిని పరిశీలించిన అనంతరం వాటి ప్రాముఖ్యతలను వివరిస్తున్నారు.పంట పొలంలోకి జంతువులు వచ్చి దూరితే, పంట నాశనం అవుతుంది. ఇలా కాకుండా ఉండేందుకు ఇప్పటి వరకు చాలా మంది దీనిపై ఆవిష్కరణలు చేశారు. మేం ఈ సమస్యకు డ్యుయల్ డిటెక్షన్ సిస్టమ్?ను కనుగొన్నాం. - విద్యార్థినిదక్షిణాది రాష్ట్రాల నుంచి 88 బృందాలుగా వచ్చిన విద్యార్థుల ఆవిష్కరణల్లో ఉత్తమమైనవి ఎంపిక చేసి బహుమానం అందిస్తారు. ఇక్కడ ప్రతిభ కనబరిచిన విజేతలు జాతీయ స్థాయి అన్వేషణ్ సదస్సులో దక్షిణ భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు.

రేవంత్ రెడ్డిది అవినీతి పాలన.. కనీసం ప్రజలకు మంచి నీళ్లు ఇవ్వడం లేదు

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవినీతి పాలన ఆకాశానికంటున్నదని అనేక రుజువుల్లో కళ్లకు కనబడుతున్నాయని ప్రజా శాంతి పార్టీ అధినేత కేఏ పాల్ తెలిపారు. రేవంత్ రెడ్డి పాలన గురించి కేఏ పాల్ మీడియాతో మాట్లా డుతూ.. ఇప్పుడు ఏడుగురు అన్నదమ్ములు దోచుకున్న ఆస్తి కొన్ని లక్షల కోట్లు అని బీఆర్ ఎస్ వాళ్లు, బీజేపీ వాళ్లు, నిపుణులు ఆరోపిస్తున్నారు.. దాని మీద విచారణ లేదు సరికదా.. ఇప్పుడు మొన్న భారత్ సమ్మిట్ జరిగింది.. నోవాటెల్ హోటల్‌లో ఎన్ని వందల కోట్లు ఖర్చు పెట్టారో లెక్కలేసుకోవాలన్నారు.భారత్ సమ్మిట్ కి రాహుల్‌గాంధీ, ఇతర నేతలను పిలిపించుకోవడం తాగడం, డ్యాన్స్ లేయడం కళ్లతో అందరూ చూశారు.. ఎందుకు కొన్ని మీడియా సంస్థలు ఈ విషయాన్ని రిపోర్ట్ చేయడం లేదన్నారు కేఏ పాల్. ఇలాంటి అవినీతి పాలన చేస్తూ కనీసం తెలంగాణ ప్రజలకు మంచి నీళ్లు అందించలేకపోతున్నారని ఫైర్ అయ్యారు. ఇచ్చిన ఆరు వాగ్దానాలు ఇప్పటికీ నెరవేర్చలేదు.. రైతుల



ఆత్మహత్యలు ఎక్కువైపోయాయి.. తాగేందుకు కూడా నీళ్లు లేకపోతే.. ఇక పంటలేం పండుతాయని ప్రశ్నించారు.. బైబిల్‌లో ఒక మాట ఉంటుంది.. అవినీతి పరుడు రాజ్యాన్ని ఏలితే రాష్ట్రమంతా అవినీతి అయిపోతుందని.. మళ్లీ ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ అంట.. ప్రపంచ కుబేరులను పిలిచి డిసెంబర్ 7,8, 9 వ తేదీల్లో నిర్వహిస్తున్నారని అన్నారు.రేవంత్ రెడ్డి ఏడుగురు అన్నదమ్ములు కలిసి లక్షల కోట్లు ప్రజల సొమ్ము దోచుకుంటున్నారు. రూ.50 లక్షలు ఇస్తూ దొరికిన దొంగ రేవంత్ రెడ్డిని సీఎం చేసి, రాష్ట్రాన్ని వాళ్లు దోచుకోవడానికి లైసెన్స్ ఇచ్చారని కేఏ పాల్ మండిపడ్డారు.

ఆయన చెప్పింది నిజమే...తెలంగాణలో గుండాల రాజ్యం, అవినీతి రాజ్యం నడుస్తుంది

ఢిల్లీకి చేరిన రాజగోపాల్ రెడ్డి వీడియోలు - అనిరుధ్ రెడ్డిపై కూడా పరిశీలన



మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నట్లు తెలంగాణలో గుండాల రాజ్యం, అవినీతి రాజ్యం నడుస్తుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. రాజగోపాల్ రెడ్డి నిన్న నిజాలు చెప్పడానికి ప్రయత్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధుల సమస్య రాలేదు.. కమ్యూనికేషన్ గ్యాప్ రాలేదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నిధులు ఎప్పుడు అడిగినా లేదని సమాధానం చెప్పలేదని ఆయన గుర్తు చేశారు. గత ముఖ్యమంత్రి (కేసీఆర్) ప్రతి నియోజకవర్గం అభివృద్ధి చెందాలని పని చేశారు. రేవంత్ రెడ్డి మాత్రం ఆయనతో మంచిగా ఉన్న ఎమ్మెల్యేలకే నిధులు ఇస్తున్నారని విమర్శించారు. బంగారు తెలంగాణ కావాలంటే ప్రతిఒక్క నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలన్నారు. ఎమ్మెల్యేలు ఫోన్ చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఇది పద్ధతి కాదని రేవంత్ రెడ్డి తన వైఖరి మార్చుకోవాలని హితవు పలికారు.

హైదరాబాద్ :తెలంగాణ అధికార కాంగ్రెస్ పార్టీలో సొంత ఎమ్మెల్యేల అసమ్మతి స్వరాలు ఇప్పుడు హస్తిన పెద్దల వరకు చేరాయి. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి సొంత ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనితీరుపై చేసిన సంచలన వ్యాఖ్యలను ఏఐసీసీ అధిష్టానం తీవ్రంగా పరిగణిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. మునుగోడు వేదికగా ముఖ్యమంత్రిని ఉద్దేశించి రాజగోపాల్ రెడ్డి అత్యంత ఘాటు పదజాలంతో విమర్శలు చేయడంతో, దీనిపై పూర్తి స్థాయి నివేదిక అందించాలని ఢిల్లీ పెద్దలు తెలంగాణ పీసీసీ నాయకత్వాన్ని ఆదేశించినట్లు సమాచారం. హైకమాండ్ ఆదేశాల మేరకు టీపీసీసీ నేతలు రాజగోపాల్ రెడ్డి ప్రసంగానికి సంబంధించిన పూర్తి వీడియో క్లిప్పింగ్‌లను,



ఆయన వ్యాఖ్యల తెలుగు, ఆంగ్ల అనువాద సారాంశాన్ని ఢిల్లీకి పంపినట్లు పార్టీ అంతర్గత వర్గాలు చెబుతున్నాయి.ఈ పరిణామంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం ప్రస్తుతం అధిష్టానం పరిశీలనలో ఉందని స్పష్టం చేశారు. పార్టీ గీత దాటి బహిరంగ విమర్శలు చేసే వారిపై క్రమశిక్షణా కమిటీ దృష్టి సారించిందని, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌తో చర్చించిన తర్వాత తగిన నిర్ణయం తీసుకుంటామని ఆయన సంకేతాలిచ్చారు. అయితే, నిధుల కేటాయింపు అంశంపై స్వరం పెంచిన అనిరుధ్ రెడ్డి విషయంలో కంటే, నేరుగా ముఖ్యమంత్రి వ్యక్తిత్వాన్ని, పదవీ కాలాన్ని ఉద్దేశించి సవాళ్లు విసిరిన రాజగోపాల్ రెడ్డి అంశమే ఇప్పుడు గాంధీభవన్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రాజగోపాల్ రెడ్డిపై అధిష్టానం ఎలాంటి చర్యలు తీసుకుంటుందనే దానిపై రాజకీయ విశ్లేషకుల్లో భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తిపై ఏకవచనంతో విమర్శలు చేసిన తర్వాత కూడా చర్యలు తీసుకోకపోతే, ఇతర అసంతృప్త ఎమ్మెల్యేలకు తప్పుడు సంకేతాలు వెళ్తాయని, కాబట్టి కనీసం షోకాజ్ నోటీసు జారీ చేయడం లేదా పార్టీ నుంచి తాత్కాలికంగా సస్పెండ్ చేయడం వంటి కఠిన నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. పార్టీ క్రమశిక్షణను కాపాడాలంటే కఠిన చర్యలు తప్పవని సీనియర్ నేతలు కొందరు హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది.మరోవైపు, రాజగోపాల్ రెడ్డిపై సస్పెన్షన్ వేటు వేసేంత సాహసం కాంగ్రెస్ అధిష్టానం చేయకపోవచ్చని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు ప్రభుత్వంపై విమర్శలు పెంచుతున్న తరుణంలో, రాజగోపాల్ రెడ్డిని సస్పెండ్ చేస్తే ఆయన మళ్లీ పార్టీ మారి మునుగోడులో మరో ఉపఎన్నికకు దారితీసే పరిస్థితి ఏర్పడుతుందని నాయకత్వం భావిస్తున్నట్లు చసమాచారం. క్రమశిక్షణ పేరిట సస్పెన్షన్ అస్త్రాన్ని ప్రయోగిస్తారా అన్నది రాబోయే కొద్ది రోజుల్లో తేలిపోనుంది.

మైనర్‌పై లైంగిక దాడి కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష



➤ రూ.21 వేల జరిమానా.. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం

➤ పోక్సో కేసులో నిందితుడికి శిక్ష విధించిన రాజేంద్రనగర్ ఫాస్ట్‌ట్రాక్ కోర్టు

హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి రాజేంద్రనగర్ ఫాస్ట్‌ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానం 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. అదనంగా రూ.21 వేల జరిమానా విధించడంతో పాటు బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం అందించాలని న్యాయస్థానం ఆదేశించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2021 సెప్టెంబర్ 23న రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని డెయిరీ ఫామ్ ప్రాంతానికి చెందిన 15 ఏళ్ల బాలికతో సుజిత్ రాజ్‌భర్ అలియాస్ సుదీర్ పరిచయం పెంచు కున్నాడు. ఆమెకు తన ఫోన్ నంబర్ ఇచ్చి మా ట్లాడేందుకు ప్రయత్నించాడు. ఈ విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు మంద లించడంతో కొంతకాలం అతడితో మాట్లాడటం మానేసింది. అయినప్పటికీ నిందితుడు బాలికను వెంబడిస్తూ వచ్చాడు. ఈ క్రమంలో బాలిక ఒంటరిగా వెళ్లిన సమయంలో ఆమెపై బలవంతంగా లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజేంద్రనగర్ పోలీసులు క్రైమ్ నంబర్ 1930/2021 కింద ఐపీసీ 366, 376(2)(అ) సెక్షన్లతో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్ 3, 4 ప్రకారం కేసు నమోదు చేశారు. 2021 సెప్టెంబర్ 28న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సమగ్ర దర్యాప్తు అనంతరం 2022 ఫిబ్రవరి 10న న్యాయస్థానంలో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసులో రాజేంద్రనగర్‌లోని అత్యాచారం, పోక్సో కేసుల విచారణ ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ న్యాయస్థానం న్యాయమూర్తి టి. శ్రీనివాస్ విచారణ చేపట్టి, నవంబర్ 19న నిందితుడు సుజిత్ రాజ్‌భర్ అలియాస్ సుదీర్‌కు 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.21 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. బాధితురాలికి రూ.5 లక్షల పరిహారం మంజూరు చేశారు.

●దర్యాప్తు బృందానికి అభినందనలు

ఈ కేసులో మొదటి దర్యాప్తు అధికారిగా మహిళా ఎస్సై కె.వి. శ్వేత, రెండో దర్యాప్తు అధికారిగా రాజేంద్రనగర్ ఇన్‌స్పెక్టర్ కె. కనకయ్య వ్యవహరించారు. ఇన్‌స్పెక్టర్ ఆర్. వెంకటేష్ పర్యవేక్షణలో కోర్టు డ్యూటీ అధికారులు, సమన్ల బృందం, జజూ లైజన్ అధికారి, భరోసా కేంద్రం న్యాయ అధికారి సమన్వయంతో పనిచేశారు. కేసులో శిక్ష పడేలా కృషి చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని ఉన్నతా ధికారులు అభినందించారు.

తెలంగాణ ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకత్వం

➤ సోనియా గాంధీ గారి ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేదంటూ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా ఆత్మపరిశీలన చేసుకోవాలి.....

బాలానగర్ నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :పార్టీ పేరులో తెలంగాణ పదాన్నే తొలగించిన కేటీఆర్‌కు, సోనియా గాంధీ గారి ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావనపై మాట్లాడే నైతిక హక్కు ఎక్కడిది?తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన సోనియా గాంధీ గారి ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన లేదంటూ కేటీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు రాజకీయంగా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ పేర్కొన్నారు .తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, నాలుగు కోట్ల ప్రజల ఆత్మ గౌరవం పేరుతో రాజకీయ ప్రయాణం ప్రారంభించిన పార్టీ, అధికారంలోకి వచ్చిన తర్వాత తన పార్టీ పేరులోని 'తెలంగాణ' పదాన్ని తొలగించి భారత రాష్ట్ర సమితి (బిక సంఘంఆర్ఎస్)గా మార్చుకున్న విషయం కేటీఆర్ మర్చిపోయారా? అని ప్రశ్నించారు.తెలంగాణ రాష్ట్ర సాధనలో వేలాది మంది విద్యార్థులు, యువకులు, ఉద్యోగులు, ప్రజాసంఘాలు చేసిన పోరాటాలను కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ గౌరవిస్తుందని



తెలిపారు. అయితే రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో అప్పటి యూపీఏ ప్రభుత్వం, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తీసుకున్న రాజకీయ నిర్ణయాల పాత్రను కేవలం ఒక పుస్తకంలో ప్రస్తావన ఉందా లేదా అనే అంశంతో కొట్టిపారేయడం సమంజసం కాదన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని రాజకీయంగా ఉపయోగించుకుని అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ నాయకత్వం, తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు, నిరుద్యోగుల సమస్యలు, రైతుల సమస్యలు, దళిత ముఖ్యమంత్రి హామీ వంటి అంశాలపై సమాధానం చెప్పకుండా ఇప్పుడు ఆత్మకథలో పదాల కోసం వెతకడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.కేటీఆర్ గారు ముందుగా తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలు ఎన్నో ఉన్నాయని, తెలంగాణ ఆత్మగౌరవం అంటే కేవలం రాజకీయ విమర్శలు చేయడం కాదని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బాధ్యతాయుతమైన రాజకీయాలు చేయడమని హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర సాధన చరిత్రను ఒక పుస్తకంలోని ప్రస్తావనతో కొలవలేరు. తెలంగాణ ప్రజల పోరాటం, త్యాగాలు, రాష్ట్ర ఏర్పాటు కోసం తీసుకున్న రాజకీయ నిర్ణ యాలు అన్నీ చరిత్రలో భాగమే. ఆ చరిత్రను వక్రీకరిం చకు ండా గౌరవించాల్సిన బాధ్యత ప్రతి రాజకీయ పార్టీపై ఉందని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్ స్పష్టం చేశారు.

టోలిచౌకి పోలీస్ ఇన్‌స్పెక్టర్‌పై ఏసీబీ వల.. రూ.20 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబాటు!

➤ హోటల్‌కు అనుకూలంగా వ్యవహరించేందుకు నెలవారీ మామూళ్ల డిమాండ్.. రూ.1.80 లక్షల లెక్కచూపని నగదు కూడా గుర్తింపు

➤ రూ.40 వేల లంచం ఒప్పందంలో ఇప్పటికే రూ.20 వేలు చెల్లింపు.. మిగిలిన రూ.20 వేలు తీసుకుంటుండగా ఏసీబీ దాడి

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) వలకు మరో పోలీస్ అధికారి చిక్కారు. హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోల్కొండ జోన్, టోలిచౌకి పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఎల్. రమేష్ నాయక్ రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.ఏసీబీ అధికారుల వివరాల ప్రకారం.. ఓ హోటల్ యాజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడంతో పాటు, హోటల్‌పై బలవంతపు చర్యలు తీసుకోకుండా ఉండేందుకు, ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డర్లను పూర్తి చేసుకునే ఉద్దేశంతో రాత్రి 1



గంట దాటిన తర్వాత కూడా మరో గంటపాటు కెఫెటేరీ నిర్వహించుకునేందుకు అనుమతించే విషయంలో ఇన్‌స్పెక్టర్ లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.
ఈ క్రమంలో గత అక్టోబర్ 31న నెలకు రూ.50 వేల చొప్పున లంచం డిమాండ్ చేయగా, మొదటి నెలకు రూ.10 వేల రాయితీ ఇచ్చేందుకు అంగీకరించి రూ.40 వేలకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఏసీబీ వెల్లడించింది. అందులో ఇప్పటికే కొంత మొత్తం చెల్లించగా, మిగిలిన రూ.20 వేలను నవంబర్ 18న రాత్రి సుమారు 9.40 గంటల సమయంలో తీసుకుంటుండగా సిటీ రేంజ్-1 ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు.నిందితుడి సూచన మేరకు ఆయన వద్ద నుంచి రూ.20 వేల లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్నారు. అదే సమయంలో నాలుగు వేర్వేరు కవర్లలో ఉంచిన మరో రూ.1.80 లక్షల లెక్కచూపని నగదును కూడా గుర్తించారు.
అక్రమ ప్రయోజనం పొందేందుకు తన అధికార హోదాను దుర్వినియోగం చేసినట్లు ఏసీబీ పేర్కొంది. అనంతరం ఇన్‌స్పెక్టర్‌ను అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుడి భద్రత దృష్ట్యా ఆయన వివరాలను ఏసీబీ గోప్యంగా ఉంచింది.

● లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ అధికారులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు. వాట్సాప్ నంబర్ 9440446106 ద్వారా కూడా సమాచారం అందించవచ్చని తెలిపారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని ఏసీబీ వెల్లడించింది.

రాణిగంజ్ రైల్వే అండర్ బ్రిడ్జి పనులు.. 6 నుంచి 8 నెలల పాటు ట్రాఫిక్ ఆంక్షలు!

➤ నవంబర్ 20 నుంచి వాహనాల మళ్లింపు.. భారీ వాహనాలకు అనుమతి నిరాకరణ

➤ రాణిగంజ్ మార్గంలో పరిమిత వాహనాలకే అనుమతి.. పలు జంక్షన్ల వద్ద దారిమళ్లింపు

➤ ట్రాఫిక్ రద్దీ నివారణకు ముందస్తు ప్రయాణ ప్రణాళిక చేసుకోవాలి: హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు

హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) : సికింద్రాబాద్‌లోని ఎం.జి. రోడ్డులో రాణిగంజ్ జంక్షన్ వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి (=ఖదీ) పునరుద్ధరణ పనుల నేపథ్యంలో వాహన దారులకు ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తూ హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు అడ్వైజరీ జారీ చేశారు. నవంబర్ 20, 2026 నుంచి సుమారు 6 నుంచి 8 నెలల పాటు ఈ పనులు కొనసాగనున్నాయి.రైల్వే అధికారులు చేపట్టనున్న పనుల్లో భాగంగా సుమారు మూడు రహదారి లేన్ల పరిధిలో 1.5 మీటర్ల లోతు వరకు తవ్వకాలు చేపట్టనున్నారు. దీంతో రాణిగంజ్ నుంచి ప్యారడైజ్ మీదుగా బోయిన్‌పల్లి వైపు వెళ్లే మార్గంలో ఒక లేన్ మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఈ మార్గంలో ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లకు మాత్రమే అనుమతి ఉంటుంది. భారీ వాహనాలు, గూడ్స్ వాహనాలు, ట్రావెల్ బస్సులు, ఆర్టీసీ బస్సులకు అనుమతి ఉండదు.

● భారీ వాహనాలకు ప్రత్యామ్నాయ మార్గాలు

ఎస్‌బీఐ చౌరస్తా నుంచి వచ్చే భారీ వాహనాలను రసూల్‌పురా, బేగంపేట వైపు మళ్లించనున్నారు. ప్యాట్నీ చౌరస్తా వద్ద జేబీఎస్, స్వీకార్ ఉపకార్, వైఎంసీఏ మార్గాల నుంచి వచ్చే భారీ వాహనాలను ఎస్‌డీ రోడ్డు మీదుగా ప్యారడైజ్ వైపు అనుమతించకుండా క్లాక్ టవర్ వైపు మళ్లిస్తారు. క్లాక్ టవర్ నుంచి వచ్చే భారీ వాహనాలను ఎస్‌బీఐ చౌరస్తా వైపు పంపిస్తారు. ప్లాజా జంక్షన్ వద్ద వాహనాలను సీటీఓ, రసూల్‌పురా, బేగంపేట వైపు మళ్లిస్తారు. పార్క్ లేన్ వద్ద ప్యాట్నీ వైపు, ప్యారడైజ్ వద్ద సీటీఓ వైపు మళ్లింపు ఉంటుంది. సీటీఓ జంక్షన్ వద్ద మేడ్చల్, బోయిన్‌పల్లి నుంచి వచ్చే భారీ వాహనాలను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి పంపిస్తారు.

● ట్యాంక్‌బండ్, కర్బలా మార్గాల్లోనూ మళ్లింపులు

రాణిగంజ్ చౌరస్తా నుంచి ఆదయ్య చౌరస్తా, డిస్టిలరీ రోడ్డు మీదుగా కర్బలా జంక్షన్ వైపు వాహనాలను మళ్లిస్తారు. నల్లగుట్ట వద్ద కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలను మాత్రమే నెక్లెస్ రోడ్డు వైపు అనుమతిస్తారు. ఘాస్‌మండి నుంచి బాటా, బైబిల్ హౌస్ వైపు మళ్లింపు ఉంటుంది. కర్బలా జంక్షన్ వద్ద భారీ వాహనాలకు అనుమతి ఉండదు. వాటిని బైబిల్ హౌస్, జబ్బార్ కాంప్లెక్స్, సీజీఓ టవర్స్ మీదుగా ముషీరాబాద్ వైపు మళ్లిస్తారు. ట్యాంక్‌బండ్ మీదుగా రాణిగంజ్ వైపు వచ్చే భారీ వాహనాలను సెయిలింగ్ క్లబ్ వద్ద కవాడిగూడ వైపు, డీబీఆర్ మిల్స్ వద్ద గాంధీనగర్, కవాడిగూడ మార్గాల్లోకి మళ్లిస్తారు. పాత అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి వచ్చే భారీ వాహనాలను లిబర్టీ, హిమాయత్‌నగర్, నారాయణగూడ మీదుగా పంపిస్తారు.

● 10 అడుగుల ఎత్తు పరిమితి

ప్యాట్నీ, ప్యారడైజ్, పార్క్ లేన్, రసూల్‌పురా, కర్బలా చౌరస్తాల వద్ద 10 అడుగుల ఎత్తు పరిమితితో హైట్ రిస్ట్రిక్టర్లను ఏర్పాటు చేయనున్నారు. అధిక ఎత్తు కలిగిన వాహనాలు ఈ మార్గాల్లోకి ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఎస్‌బీఐ చౌరస్తా, స్విమ్మింగ్ పూల్ యూటర్న్, ప్లాజా, ప్యాట్నీ, ప్యారడైజ్, పార్క్ లేన్, రాణిగంజ్, ఆదయ్య, నల్లగుట్ట, ఘాస్‌మండి, సెయిలింగ్ క్లబ్, కర్బలా, బైబిల్ హౌస్, సీజీఓ టవర్స్, చిల్డ్రన్స్ పార్క్, కవాడిగూడ, లేపాక్షి, పాత అంబేద్కర్ విగ్రహం ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు.వాహనదారులు ముందుగానే తమ ప్రయాణాలను ప్రణాళిక చేసుకోవాలని, ట్రాఫిక్ ఆంక్షలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. అత్యవసర ప్రయాణ సహాయం కోసం 9010203626 ట్రాఫిక్ హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని కోరారు. ట్రాఫిక్ తాజా సమాచారం కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సామాజిక మాధ్యమాలను అనుసరించాలని సంయుక్త పోలీస్ కమిషనర్ (ట్రాఫిక్) విజ్ఞప్తి చేశారు.

విద్యా విధానంలో ఏకపక్ష నిర్ణయాలు వద్దు.. అన్ని వర్గాల అభిప్రాయాలే ప్రామాణికం!

➤ టెన్ ప్లస్ టు విధానంపై మేధావులు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయులతో చర్చించాలి

➤ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి.. ప్రైవేట్ ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలి

మేడ్చల్ మల్కాజిగిరి : నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :టెన్ ప్లస్ టు విద్యా విధానంపై రాష్ట్ర ప్రభుత్వం ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోకుండా మేధావులు, విద్యార్థి సంఘాలు, ఉపాధ్యాయులు, విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలు తీసుకున్న తర్వాతే ముందుకు వెళ్లాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఎం. చంద్రకాంత్ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. విద్యా విధానంలో మార్పులు తీసుకొచ్చే ముందు క్షేత్రస్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం అధ్యయనం చేయాలని సూచించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న అంశం కావడంతో



తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం సరికాదన్నారు. అన్ని వర్గాలతో సమగ్రంగా చర్చించిన తర్వాతే విధానపరమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.
ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, ప్రైవేట్ విద్యాసంస్థల అధిక ఫీజులు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, బస్‌పాస్ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామీణ, పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని కోరారు.
విద్యను వ్యాపారంగా మార్చే ధోరణికి అడ్డుకట్ట వేసి ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే రానున్న రోజుల్లో ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.
విద్యారంగ అభివృద్ధిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, విద్యార్థి సంఘాలతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి వారి సూచనలు, సలహాలను విద్యా విధానంలో భాగస్వామ్యం చేయాలని చంద్రకాంత్ కోరారు.

అగ్నిప్రమాదాలు, విపత్తుల వేళ ప్రాణ, ఆస్తి నష్టాల నివారణే ప్రధాన లక్ష్యం

➤ ఫైర్ సర్వీసెస్, ఎస్పీఎఫ్‌లో సేవలను మరింత పటిష్టం చేస్తాం

➤ రెస్పాన్స్ టైమ్ తగ్గించి ఆధునిక సాంకేతికతతో వేగవంతమైన సేవలు

➤ ఫైర్ సేఫ్టీ నిబంధనల అమలుపై ప్రత్యేక దృష్టి: వీసీ సజ్జనార్

హైదరాబాద్: క్రైమ్ బ్యూరో నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :
తెలంగాణ అగ్నిమాపక శాఖ, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) డీజీగా వీసీ సజ్జనార్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెండు విభాగాల పనితీరును మరింత మెరుగుపరిచి ప్రజలకు నాణ్యమైన సేవలందించడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించారు.అగ్నిప్రమాదాలు, ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాలను నివారించేందుకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రమాద స్థలానికి చేరుకునే సమయాన్ని (రెస్పాన్స్ టైమ్) మరింత తగ్గించి, ఆధునిక



సాంకేతిక పరిజ్ఞానంతో వేగవంతమైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు.పట్టణీకరణకు అనుగుణంగా ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర సచివాలయంతో పాటు కీలక ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పిస్తున్న ఎస్పీఎఫ్‌లో భద్రతా ప్రమాణాలను మరింత పటిష్టం చేస్తామని స్పష్టం చేశారు.సిబ్బంది ఆరోగ్యం, సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తామని, గ్రౌండ్ హెల్త్ ఛాలెంజ్ ద్వారా రెండు విభాగాల్లోని ప్రతి ఒక్కరికీ వైద్య పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య వివరాలతో హెల్త్ ప్రొఫైల్స్ సిద్ధం చేస్తామని వెల్లడించారు.క్రమశిక్షణ, పారదర్శకతతో రెండు విభాగాల సిబ్బంది ఒక బృందంలా కలిసికట్టుగా పనిచేసి ప్రజలకు అత్యుత్తమ సేవలందిస్తామని వీసీ సజ్జనార్ పేర్కొన్నారు.



అఖిలేష్ అయోధ్య నుంచి నామినేషన్ వేస్తే నేనూ వేస్తా.. యోగి ఆదిత్యనాథ్ సవాల్

గోరఖ్‌పూర్ (ఉత్తరప్రదేశ్), నవంబర్ 19:



అయోధ్య నుంచి ఎన్నికల్లో పోటీ చేయాలంటూ సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ విసిరిన సవాల్‌పై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటుగా స్పందించారు. అఖిలేష్ యాదవ్ అయోధ్య నుంచి నామినేషన్ దాఖలు చేస్తే, తాను కూడా అక్కడి నుంచే పోటీ చేస్తానని బహిరంగ సవాల్ విసిరారు. గురువారం (నవంబర్ 19) గోరఖ్‌పూర్ లో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ సమాజ్‌వాదీ పార్టీపై తీవ్ర విమర్శలు గుప్పించారు.అయోధ్యలో ముఖాముఖి పోరుకు సిద్ధం అయోధ్య నుంచి ఎన్నికల్లో పోటీ చేసే విషయంలో అఖిలేష్ యాదవ్ చేసిన వ్యాఖ్యలకు యోగి కౌంటర్ ఇచ్చారు. 'మీరు అక్కడి నుంచి నామినేషన్ దాఖలు చేస్తే, నేను కూడా నామినేషన్ వేస్తాను. ముఖాముఖిగా, నేరుగా పోటీ ఎలా ఉంటుందో చూద్దాం' అని యోగి అన్నారు. అఖిలేష్ యాదవ్‌కు ఎదురుగా నిలబడి పోరాడే ధైర్యం లేదని, బలహీనమైన వ్యక్తి ఎప్పుడూ వెనుక నుంచే దాడి చేస్తాడని సీఎం ఎద్దేవా చేశారు.సమాజ్‌వాదీ పార్టీ మాఫియా శక్తులపై ఆధారపడి రాజకీయాలు చేస్తోందని యోగి ఆరోపించారు. గతంలో ఆ పార్టీ పాలనలో యువతకు ఉపాధి అవకాశాలను అడ్డుకున్నారని, రాష్ట్రంలో మహిళలు, వ్యాపారుల భద్రతను ప్రమాదంలోకి నెట్టారని మండిపడ్డారు. 'సమాజ్‌వాదీ పార్టీ అంటేనే గూండాయిజం, అరాచకం, అల్లర్లు, కర్ఫ్యూలకు పర్యాయపదం.పాలనలో యువతకు ఉపాధి అవకాశాలను ప్రతి మాఫియా వారి మిత్రపక్షమే, వారు ఎల్లప్పుడూ ప్రజలను మోసం చేశారు' అని విమర్శించారు. మాఫియా పై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరిక ' రాష్ట్రంలో నేరపూరిత కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని యోగి ఆదిత్యనాథ్ హెచ్చరించారు. 'ఎవరైనా మాఫియాగిరీకి పాల్పడాలని ప్రయత్నిస్తే, ఆ మాఫియాను మట్టిలో కలిపేయడానికి ఎక్కువ సమయం పట్టదు. కుక్క తోక ఎప్పటికీ వంకరగానే ఉన్నట్లు, ఈ గూండాలు, మాఫియాలు చట్టబద్ధంగా కఠిన చర్యలు తీసుకుంటే తప్ప మారరు. మా ప్రభుత్వం సరిగ్గా అదే చేస్తోంది. ఇప్పటికే వారి ఆగడాలను అరికట్టాము, మళ్లీ వారిపై ఉచ్చు బిగించేందుకు సిద్ధమవుతున్నాము' అని సీఎం స్పష్టం చేశారు

శరద్ పవార్, సుప్రియా సూలె.. బీజేపీలో చేరరు: సంజయ్ రౌత్



మహారాష్ట్ర: మహారాష్ట్రలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వర్గాలు కలవవని శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్ అన్నారు. ఆ రెండు వర్గాలు విలీనం అవుతాయని వస్తున్న వార్తలను ఆయన కొట్టివేశారు. ఆ వార్తలను కాల్పనిక కథగా అభివర్ణించారు. శనివారం ముంబైలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. శరద్ పవార్, సుప్రియా సూలె.. బీజేపీ క్యాంపులో చేరరని స్పష్టం చేశారు. ఎన్సీపీ లీడర్లు సుప్రియా సూలె, ప్రఫుల్ పటేల్ మధ్య ఎలాంటి సమావేశం జరగలేదని తెలిపారు.'వివిధ లీడర్లు హాజరైన పార్లమెంటరీ కమిటీ సమావేశంలో విలీనం గురించి ఎలా చర్చించగలం? ఆ సమావేశం ఉదయం 11 నుంచి సాయంత్ర 5 గంటల వరకు జరుగుతుంది. అలాంటి సమావేశంలో విలీనం గురించి చర్చించడం సాధ్యమేనా? ఎన్సీపీ వర్గాల మధ్య విలీనం జరగదు గాక జరగదు. ఈ విషయాన్ని నేను వంద శాతం నమ్మకంతో చెబుతున్నా. విలీనం గురించి వస్తున్న వార్తలకు మరో రెండు రోజుల్లో తెరపడుతుంది. అమిత్ షా ఎన్సీపీ శరద్ పవార్, సుప్రియా సూలె చేరరు' అని రౌత్ వ్యాఖ్యానించారు. ఆ విలీనంపై బీజేపీ కావాలనే గందరగోళం సృష్టిస్తున్నదని సంజయ్ ఆరోపించారు.రాష్ట్రపతి, యోగి ఫోన్లు కూడా ట్యాపింగ్ ఫోన్‌ను ట్యాప్ చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపైనా సంజయ్ రౌత్ స్పందించారు. ప్రముఖ రాజకీయ నేతల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దేశంలో ఎవరి ఫోన్లు ట్యాప్ చేయడం లేదని ప్రశ్నించారు. 'రాష్ట్రపతి ముర్ము, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ల ఫోన్లను కూడా ట్యాప్ చేస్తుండవచ్చు.

పాకిస్థాన్ సహజ వనరులను ఆ దేశ సైన్యం దోచుకుంటోంది.. భారత్ సంచలన ఆరోపణలు



ఐక్యరాజ్యసమితి సమావేశంలో పాకిస్థాన్‌పై భారత్ తీవ్రంగా విరుచుకుపడింది. ఆ దేశంలోని సహజ వనరులను అక్కడి సైన్యం దోచుకుంటోందని భారత రాయబారి పార్వతనేని హరీశ్ ఆరోపించారు. సహజ వనరులపై నిర్వహించిన చర్చలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. చర్చలో పాల్గొన్న పాకిస్థాన్ ప్రతినిధులు.. మొదట సింధూ జలాల ఒప్పందం నిలిపివేత గురించి ప్రస్తావించారు. దీనిపై హరీశ్ ఘాటుగా స్పందించారు. రెండు దేశాలకు పరిమితమైన వివాదాలను ఈ వేదికపై చర్చించే ఆలోచన భారత్‌కు లేదని ఆయన స్పష్టం చేశారు. అయితే పాక్ వ్యాఖ్యలకు సమాధానం ఇచ్చి తీరుతామని వెల్లడించారు. సింధూ జలాల ఒప్పందానికి సంబంధించి తమ వైఖరిలో ఎలాంటి మార్పూ ఉండదని తేల్చి చెప్పారు.సహజ వనరులను దోచుకుంటున్న పాక్..ఈ సమావేశంలో హరీశ్ సంచలన ఆరోపణలు చేశారు. పాకిస్థాన్ సైన్యాధిపతి అసీం మునీర్ ఆ దేశ ఖనిజ సంపదను నియంత్రిస్తున్నారని ఆరోపించారు. గతంలో మునీర్ ఓ దేశాధ్యక్షుడికి ఖనిజ రాళ్లతో నిండి ఉన్న పెట్టెను ఇచ్చారని.. ఇది ఆ దేశ సైన్యం సహజ వనరులను దోచుకుంటోందనే దానికి ఆధారమని భారత రాయబారి పేర్కొన్నారు. అలాగే ఈ సంపదనంతా పాక్.. కేవలం సైనిక ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని ఆయన చెప్పారు. ఆ దేశ ప్రజల కోసం సహజ వనరులను వినియోగిస్తే మంచిదని హరీశ్ అభిప్రాయపడ్డారు. అలాగే పొరుగు దేశాలను రెచ్చగొట్టడం పాక్ మానేస్తే ఇంకా మేలు జరుగుతుందని చెప్పారు. అనంతరం ప్రపంచ వనరులను ఎలా సంరక్షించాలో హరీశ్ వివరించారు.

దేశం పేదరికాన్ని జయించింది.. ఫిక్కీ వార్షిక సమావేశంలో ప్రధాని మోదీ..!



న్యూ ఢిల్లీ :భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ప్రధాని () నరేంద్రమోదీ అన్నారు. అంతే వేగంతో పేదరికాన్ని కూడా జయించిందని చెప్పారు. ఫిక్కీ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం మరింత అభివృద్ధి చెందడానికి అవసరమైన సంస్కరణలను నిస్సందేహంగా తెలియజెప్పాలని కార్పొరేట్ సంస్థలను కోరారు. గత ప్రభుత్వం పేదరిక నిర్మూలన లో విఫలమైందని ఆయన విమర్శించారు. భారతదేశం ఒకప్పుడు బలహీనమైన ఐదు దేశాల సరసన ఉండేదని ప్రధాని మోదీ అన్నారు. గత పన్నెండేళ్లుగా దేశ ఆర్థికవ్యవస్థ పూర్తిగా మారిపోయిందని చెప్పారు. భారతదేశ పురోగతికి ప్రపంచం సాక్షిగా నిలుస్తున్నదని అన్నారు. పాత ప్రభుత్వాల విధానాలు భారతదేశ వృద్ధిని అణచివేశాయని ప్రధాని ఆరోపించారు. కాలం చెల్లిన విధానాలు దేశాభివృద్ధిని కుంటుపరిచాయని అన్నారు. గత విధానపరమైన వైఫల్యాలు దేశం వృద్ధిని నిరోధించాయని చెప్పారు.కార్పొరేట్ సంస్థలను ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. గడిచిన 13 ఏళ్లలో భారత్‌లో 50 కోట్ల మంది ప్రజలు పేదరికాన్ని అధిగమించారని చెప్పారు. ఈ విషయం తాను చెబుతున్నది కాదని, ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొనదని ఆయన తెలిపారు. వ్యాపారులను ప్రోత్సాహించేందుకు కార్పొరేట్ ట్యాక్స్‌ను 30 శాతం నుంచి 22 శాతానికి తగ్గించామన్నారు. అదేవిధంగా వ్యక్తిగత వార్షిక ఆదాయం రూ.12 లక్షల వరకు ఉన్న వారికి పన్ను మినహాయింపు కల్పించామని చెప్పారు.'వందేళ్లుగా భారత్ ఎకానమీలో చాలా మార్పులు చోటుచేసుకున్నాయి. లైసెన్స్ కోటా రాజ్, విఫలమైన జాతీయీకరణ.. ఇలా అనేక దశలను ఆర్థిక వ్యవస్థ దాటింది. 21వ శతాబ్దిలో ఫ్రాగిల్ ఫైవ్ జాబితాలోనూ ఉంది. అయితే ఈ వ్యవస్థ బలోపేతానికి దేశ యువత, రైతులు, శ్రామికులు అందరూ కృషి చేశారు. పారిశ్రామిక వేత్తలూ ఇందుకోసం శ్రమించారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థ పురోగతి సాధిస్తోంది' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.ఫిక్కీ శతాబ్ది వేడుకలువచ్చే ఏడాది ఏప్రిల్ 27న ఫిక్కీ వందేళ్లు పూర్తి చేసుకోనుంది. ఈ సందర్భంగా భారత మండపంలో శతాబ్ది వేడుకలను నిర్వహించారు. ఇన్ని సంవత్సరాలూ ఫిక్కీ చేసిన కృషిని ప్రధాని మోదీ అభినందించారు. దశాబ్దాలుగా మారుతున్న కాలానికి అనుగుణంగా సర్దుకుపోతూ, భారతదేశ ఆర్థిక ప్రయాణానికి ఆ సంస్థ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. కాగా ఫిక్కీ 1927లో ప్రారంభమైంది.

అఖిలేశ్ యాదవ్ రోడ్‌షోలో విషాదం.. బుల్డోజర్ ఢీకొని బీజేపీ నేత కుమారుడి మృతి

లఖ్‌నవూ, నవంబర్ 19:



ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ నిర్వహించిన రోడ్‌షోలో విషాద ఘటన చోటుచేసుకుంది. ర్యాలీ సందర్భంగా బుల్డోజర్ ఢీకొని స్థానిక బీజేపీ నేత ఓంకార్ సింగ్ కుమారుడు ఆర్యవర్ధన్ సింగ్ (12) మృతిచెందాడు. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర చర్చకు దారితీసింది.గోరఖ్‌పూర్‌లోని కూఢాఘాట్ ప్రాంతంలో అఖిలేశ్ యాదవ్ రోడ్‌షో నిర్వహించారు. గోరఖ్‌పూర్ విమానాశ్రయం నుంచి చౌరీచౌరాలోని డియోకాహి వరకు ఈ రోడ్‌షో కొనసాగింది. ఈ సందర్భంగా ర్యాలీకి స్వాగతం పలికేందుకు ఓ బుల్డోజర్‌తో పూల వర్షం కురిపిస్తున్నారు. అదే సమయంలో చౌరీచౌరాలోని రాజధాని గ్రామానికి చెందిన ఆర్యవర్ధన్ సింగ్‌ను బుల్డోజర్ వెనుక నుంచి ఢీకొట్టింది. బాలుడిని బలంగా ఢీకొట్టడంతో అతడు ఎగిరి డివైడర్‌పై పడ్డాడు. ఈ ప్రమాదంలో ఆర్యవర్ధన్ సింగ్ తలకు తీవ్ర గాయాలు కావడంతో ప్రాణాలు కోల్పోయాడు. దీంతో బాలుడి కుటుంబసభ్యులు, బంధువులు, స్థానిక బీజేపీ నేతలు నిరసనకు దిగారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.విషయం తెలుసుకున్న గోరఖ్‌పూర్ ఎమ్మెల్యే ఇంజినీర్ సర్వన్ నిషాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మరోవైపు, యూపీ కేబినెట్ మంత్రి డాక్టర్ సంజయ్ నిషాద్ కూడా ఎమ్మెల్యేతో ఫోన్‌లో మాట్లాడారు. బాధిత కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు. ఈ ఘటనపై అఖిలేశ్ యాదవ్ కూడా స్పందించారు. బాలుడు మృతిచెందిన విషయం తనకు తెలియదని చెప్పారు. రోడ్‌షోకు సంబంధించి అధికారులు సరైన ఏర్పాట్లు చేయలేదని ఆయన ఆరోపించారు. మరోవైపు, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ప్రమాదానికి కారణమైన బుల్డోజర్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాని యజమానిని గుర్తించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా, ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది.

రహదారుల నిర్మాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దు: ఇంజినీర్లకు కేంద్రమంత్రి సూచన



హైదరాబాద్, నవంబర్19:
రహదారుల నిర్మాణాల్లో నాణ్యత, భద్రత, మన్నిక విషయంలో ఎక్కడ రాజీ పడవద్దని ఇంజినీర్లను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, ఇంజనీర్లు పూర్తి బాధ్యత తీసుకుని సంపూర్ణంగా పూర్తి చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాన్ని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఇంజినీర్లకు చురకలంటించారు. ఫ్లై ఓవర్ నిర్మించాల్సిన చోట నిర్మించం, అండర్‌పాస్ ఇవ్వాల్సిన చోట ఇవ్వం, జంక్షన్ల గురించి పట్టించుకోమని వారిని ఉద్దేశించి వ్యాఖ్యానిం చారు.ఆ ప్రమాదాలకు మనమే బాధ్యులమని కేంద్ర మంత్రి గడ్కరీ స్పష్టం చేశారు. దీనిపై మీలో కచ్చితంగా బాధ్యతా యుతమైన ధోరణి రావాలని అన్నారు. అయితే కొంచెం కఠినంగా మాట్లాడి ఉంటే తనను క్షమించాలని ఇంజి నీర్లను కోరారు. దేశ ప్రజల ప్రాణాలు కాపా డేందుకు ఐఆర్‌సీలోని ప్రతి ఇంజనీర్ నిబద్ధత, బాధ్యత, సహకారం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ భరోసా ఇచ్చారు.

మా దేశంలో అస్థిరతకు భారత్ కుట్ర: అజిత్ డోభాల్‌పై పాకిస్థాన్ ఆరోపణలు

న్యూఢిల్లీ:భారత్ తమ దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ఉగ్రవాదాన్ని ఒక విధానంగా ఉపయోగిస్తోందని పాకిస్థాన్ తీవ్ర ఆరోపణలు చేసింది. లండన్‌లోని ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్ట్రాటజిక్ స్టడీస్ (ఐఐఎస్ఎస్)లో జరిగిన ఓ కార్యక్రమంలో పాకిస్థాన్ నేషనల్ కమాండ్ అథారిటీ సలహాదారు, రిటైర్డ్ లెఫ్టినెంట్ జనరల్ మజర్ జమిల్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్టోబర్ 13న ఆయన చేసిన ప్రసంగానికి సంబంధించిన పూర్తి వివరాలు, రికార్డింగ్ తాజాగా బయటకు రావడంతో ఈ అంశం మరోసారి చర్చనీయాంశమైంది."దక్షిణాసియాలో అణు నిరోధకత, వ్యూహాత్మక స్థిరత్వం" అనే అంశంపై ప్రసంగించిన మజర్ జమిల్.. భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌ను ప్రస్తావిస్తూ "డోభాల్ డాక్ట్రిన్"ను అమలు చేస్తూ పాకిస్థాన్‌ను బలహీనపరిచేందుకు భారత్ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తెహ్రీక్-ఏ-తాలిబన్ పాకిస్థాన్ (టీటీపీ), బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) వంటి ఉగ్రవాద సంస్థలకు భారత్ మద్దతిస్తోందని ఆయన ఆరోపణలు చేశారు. 1971 బంగ్లాదేశ్ యుద్ధ సమయంలో ముక్తి వాహినికి, 1980లలో ఎల్టీటీఈకి భారత్ మద్దతు ఇచ్చిందని, అలాగే 2001-2014 మధ్య ఆఫ్ఘనిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దులో అనేక కాన్సులేట్లను నడిపిందని ఆయన చారిత్రక ఉదాహరణలను ప్రస్తావించారు.

తమిళనాడులో రాజకీయ ప్రకంపనలు సృష్టించిన ఏపీ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్

అమరావతి, నవంబర్ 19: తమిళనాడు రాజకీయాల్లో ఏపీ పార్టనర్ షిప్ సమ్మిట్ ప్రకంపనలు రేపుతోంది. సమ్మిట్ అంశమై.. ప్రభుత్వ అధినేత విజయ్, డీఎంకే అధినేత స్టాలిన్ మధ్య పొలిటికల్ వార్ కొనసాగుతోంది. తమిళనాడు రాష్ట్రంలోని పెట్టుబడుల రహస్యాలను ఏపీకి చేరవేస్తున్నారన్న ఆరోపణలతో విజయ్ ప్రభుత్వం 15 మంది ఉద్యోగులను విధుల నుంచి తొలగించింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నం వేదికగా నవంబర్ 12, 13 వ తేదీల్లో 'పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్' జరిగిన విషయం తెలిసిందే. ఈ సమ్మిట్ జరిగిన కొన్ని రోజులకే నవంబర్ 2వ తేదీన డీఎంకే అధినేత స్టాలిన్.. పరిశ్రమలు తమిళనాడు నుంచి ఏపీకి వెళుతున్నాయంటూ సోషల్ మీడియాలో పెట్టారు. దీనిని సీరియస్‌గా తీసుకున్న సీఎం



విజయ్.. తమిళనాడు పరిశ్రమశాఖలోని పెట్టుబడుల రహస్యాలు ఏపీకి చేరవేస్తున్నారన్న ఆరోపణలపై 15 మంది ఉద్యోగులపై వేటు వేశారు.పరిశ్రమల శాఖకు సలహాలు ఇచ్చే 'గైడెన్స్ తమిళనాడు' అనే సంస్థలోని 15 మంది ఉద్యోగులను తొలగిస్తూ తమిళనాడు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా.. ఉద్యోగం పోయిన 15 మందిలో.. ముగ్గురు ఆంధ్రప్రదేశ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ బోర్డులో చేరినట్లు ప్రకటించడంతో.. ఈ వివాదం మరింత ముదురుతోంది. కాగా.. తమిళనాడులో ఏర్పాటు చేయాల్సిన దక్షిణ కొరియాకు చెందిన రెండు పరిశ్రమలు.. 1400 కోట్ల రూపాయల పెట్టుబడులతో అనంతపురంలో ఏర్పాటుచేసేందుకు ఏపీతో ఎంఓయూలు కుదుర్చుకోవడం గమనార్హం.

అధికార పార్టీ నాయకుడి అండతోనే బోర్లు వేస్తున్నారా?

- బిల్డర్ అవతారమెత్తిన స్థానిక నాయకుడు.. రెవెన్యూ అధికారులకు సవాల్!
- రాత్రింబవళ్లు కొనసాగుతున్న బోర్ పనులు.. ఫిర్యాదులు అందినా స్పందన కరువు?
- భూగర్భ జలాలు అడుగంటుతున్నా అక్రమ బోర్లకు అడ్డుకట్ట ఏదీ?









కుత్బుల్లాపూర్ : నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :తెలంగాణ రాష్ట్రంలో భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతుండగా, మరోవైపు అనుమతులు లేకుండానే అక్రమ బోర్లు వేస్తున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. గండి మైసమ్మ రెవెన్యూ మండల పరిధిలోని సింహపురి కాలనీలో తాజాగా బోరు పనులు చేపట్టడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

స్థానికుల ఆరోపణల ప్రకారం అధికార పార్టీకి చెందిన ఓ నాయకుడు బిల్డర్ అవతారమెత్తి, అనుమతులు లేని బోర్ల పనులకు అండగా నిలుస్తున్నారని విమర్శలు వెల్లువెత్తు తున్నా యి. రాత్రి, పగలు తేడా లేకుండా బోరు పనులు కొనసా గుతున్నా సంబంధిత అధికా రులు ఎందుకు స్పందించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు కాలనీల్లో ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడు తుంటే, మరోవైపు ఇష్టారాజ్యంగా బోర్లు వేయ డం ఎంతవరకు సమంజసమని స్థాని కులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు తగిన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపిస్తున్నారు.

అధికార పార్టీ నాయకుడైతే నిబంధనలు వర్తించవా?

ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి బోర్లు వేస్తున్నారనే ఫిర్యాదులపై అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాజకీయ పలుకుబడి ఉందనే కారణంతో అక్రమాలకు అవకాశం కల్పిస్తున్నారా? లేక అధి కారుల పర్యవేక్షణ లోపమా? అన్న అనుమానాలు వ్యక్తమ వుతు న్నాయి.ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు స్పం దించి సిం హపురి కాలనీలో జరుగుతున్న బో రు పనులకు సంబంధించిన అనుమతులను పరిశీలించాలని, అక్రమాలు ఉన్నట్లు తేలితే బా ధ్యులపై చట్టపరమైన చర్యలు తీసు కోవా లని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భూగర్భ జలాల పరిరక్షణకు అధికారులు తక్షణమే క్షేత్ర

వయసుతోపాటు బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ వస్తాయా? పోషకాహార నిపుణుల కీలక హెచ్చరిక..



వయసు పెరిగే కొద్దీ మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు రావడం సహజమని భావించకూడదని పోషకాహార నిపుణురాలు రాశి చౌదరి హెచ్చరించారు. ఈ మూడు సమస్యలు ఒకదానితో మరొకటి సంబంధం కలిగి ఉంటాయని, ఇన్సులిన్ నిరోధకత వీటికి ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంటుందని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, కండరాల బలోపేతం, శారీరక చురుకుదనం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముప్పును తగ్గించుకోవచ్చని సూచించారు.వృద్ధాప్యంలో ఈ సమస్యలు వస్తాయా..యసు పెరుగుతున్న కొద్దీ మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు సమస్యలు రావడం సహజమేనని చాలామంది భావిస్తుంటారు. అలాగే ఇళ్లలో ఈ మూడు సమస్యలకు సంబంధించిన మందులు సాధారణంగా కనిపిస్తుంటాయి. అయితే వీటిని వృద్ధాప్యంలో తప్పనిసరిగా వచ్చే ఆరోగ్య సమస్యలుగా పరిగణించకూడదని పోషకాహార నిపుణురాలు రాశి చౌదరి సూచించారు. శరీరంలో ఇన్సులిన్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని, దీనిని ఇన్సులిన్ నిరోధకత అంటారని వివరించారు. అధిక రక్త చక్కెర, ఇన్సులిన్ ప్రభావంతో కాలేయంలో ట్రైగ్లిజరైడ్స్, వీఎల్‌డీఎల్ వంటి కొవ్వు పదార్థాల ఉత్పత్తి పెరుగుతుందని, తద్వారా చెడు కొలెస్ట్రాల్ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల అవి గట్టిపడి, రక్తప్రసరణకు అడ్డంకులు ఏర్పడతాయని, ఫలితంగా గుండె రక్తాన్ని పంప్ చేయడానికి ఎక్కువ శ్రమించాల్సి వస్తుందని, రక్తపోటు పెరుగుతుందని వివరించారు.వేర్వేరుగా చూడకూడదు..

ఈ మూడు సమస్యలను వేర్వేరుగా చూడకూడదని, వీటి మధ్య పరస్పర సంబంధం ఉందని రాశి చౌదరి పేర్కొన్నారు. రక్తంలో అధిక చక్కెర రక్తనాళాలను బలహీనపరుస్తుందని, కొలెస్ట్రాల్ రక్తనాళాల్లో అడ్డంకులు సృష్టిస్తుందని, అధిక రక్తపోటు గుండెపై ఒత్తిడిని పెంచుతుందని తెలిపారు. ఈ విధంగా ఒక సమస్య మరొక సమస్యకు దారితీసే ప్రమాదం ఉందని, ఈ చక్రం కొనసాగుతుందని హెచ్చరించారు. అందుకే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం, కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయడం, శారీరకంగా చురుకుగా ఉండడంపై దృష్టి పెట్టాలని సూచించారు.హెచ్‌బీఏ1సీ కీలకం..

అలాగే గత రెండు నుంచి మూడు నెలల సగటు రక్తంలో చక్కెర స్థాయిలను తెలియజేసే హెచ్‌బీఏ1సీ పరీక్షపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. ఈ పరీక్షలో హెచ్‌బీఏ1సీ స్థాయి 5.6 శాతం కంటే తక్కువగా ఉండాలని రాశి చౌదరి పేర్కొన్నారు. అయితే హెచ్‌బీఏ1సీ స్థాయిలు మెరుగుపడ్డాయని భావించి వైద్యుల సలహా లేకుండా మందులను నిలిపివేయకూడదని స్పష్టం చేశారు. రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని, సమస్యలు తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందుగానే జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచించారు.

'సైబరాబాద్ మూవ్స్--2026' పోస్టర్‌ను ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి





- నగర రవాణా భవిష్యత్తు కోసం పౌరులు, నిపుణులు కలిసి రావాలి
- నవంబర్ 26 నుంచి 28 వరకు టీ-హబ్‌లో మూడు రోజుల అర్బన్ మొబిలిటీ సదస్సు
- 74 కీలక కూడళ్ల అభివృద్ధికి గుర్తింపు.. 400కు పైగా విద్యాసంస్థల్లో 3.5 లక్షల మంది విద్యార్థులకు అవగాహన

సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) :నగర రవాణా వ్యవస్థను మరింత సురక్షితంగా, సమర్థవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహించనున్న ప్రతిష్టాత్మక మూడు రోజుల అర్బన్ మొబిలిటీ సదస్సు 'సైబరాబాద్ మూవ్స్--2026' అధికారిక పోస్టర్‌ను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ నెల 26, 27, 28 తేదీల్లో సైబరాబాద్‌లోని టీ-హబ్ వేదికగా ఈ సదస్సు జరగనుంది.

'కమ్, మేక్ యువర్ మూవ్!' అనే నినాదంతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో నగర రవాణా సమస్యల పరిష్కారానికి పౌరులు, రవాణా రంగ నిపుణులు, పట్టణ ప్రణాళిక నిపుణులు, విద్యార్థులు భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. ప్రభుత్వ శాఖలతో కలిసి పనిచేస్తూ సురక్షితమైన, సమర్థవంతమైన, సుస్థిర రవాణా వ్యవస్థ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ తన సాంస్కృతిక వారసత్వంతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధిలోనూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి మహానగరంగా తీర్చిదిద్దాలంటే రహదారి భద్రతను బలోపేతం చేయ డంతో పాటు ప్రజల్లో ట్రాఫిక్ క్రమశిక్షణ పెంపొందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు.సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ), సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్సీ), డబ్ల్యూఆర్ఐ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు నిర్వహించనున్నారు. విధాన నిర్ణేతలు, పారిశ్రామికవేత్తలు, విద్యాసంస్థల ప్రతినిధులు, సాధారణ ప్రయాణికులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి నగర రవాణా సవాళ్లపై చర్చించి ఆచరణాత్మక పరిష్కారాలను రూపొందించడం ఈ సదస్సు ప్రధాన ఉద్దేశం.



74 కీలక కూడళ్ల అభివృద్ధికి ప్రణాళిక

సదస్సుకు ముందస్తు సన్నాహాల్లో భాగంగా సైబరాబాద్ కారిడార్ పరిధిలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు 74 కీలక కూడళ్లను అభివృద్ధి చేయడానికి అధికారులు గుర్తించారు. క్షేత్రస్థాయిలో నిర్వహించిన అవగాహన కార్యక్రమాల ద్వారా 400కు పైగా విద్యాసంస్థల్లో సుమారు 3.5 లక్షల మంది విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు.సురక్షితమైన, సమ్మిళితమైన, పర్యావరణ మార్పులను తట్టుకోగలిగే నగర నిర్మాణానికి సమీకృత ప్రజా రవాణా వ్యవస్థ కీలకమని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. నగర రవాణా భవిష్యత్తుపై చర్చించేందుకు మూడు రోజుల పాటు జరగనున్న 'సైబరాబాద్ మూవ్స్--2026' సదస్సుకు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, సీఎంసీ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ఐఏఎస్, పోలీసు ఉన్నతాధికారులు, ఎస్-సీఎస్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

పైసలు అందితే అనుమతుల ఉల్లంఘనలూ కనిపించవా?
ఫిర్యాదులు వస్తే మాత్రం క్లోజింగ్ బటన్ నొక్కేస్తారా?

- అక్రమ నిర్మాణాలపై ప్రజల ఆర్తనాదాలు పట్టవా? బిల్డర్ల భవనాల ముందు టౌన్‌ప్లానింగ్ అధికారులు మోకరిల్లారా?
- మై క్యూర్‌లో ఫిర్యాదులు క్లోజ్.. క్షేత్రస్థాయిలో అక్రమ నిర్మాణాలు జోరు.. ఇదెక్కడి ప్రజాపాలన?
- ఫిర్యాదుదారులకు సమాధానం చెప్పలేని అధికారులు.. నిర్మాణదారులను ప్రశ్నించలేని పరిస్థితి ఎందుకు?
- సెల్లార్లు తవ్వుతున్నా చలనం లేదా? అక్రమ నిర్మాణాలు సాగుతున్నా అధికారుల కళ్లు మూసుకుపోయాయా?
- ప్రజల ఫిర్యాదులను బుట్టదాఖలు చేసి బిల్డర్లకు బాటలు వేస్తున్నారా? సర్కిల్--55లో ఏం జరుగుతోంది?
- మామూళ్ల ఆరోపణలపై మౌనం.. అక్రమ నిర్మాణాలపై నిర్లక్ష్యం.. టౌన్‌ప్లానింగ్ శాఖలో బాధ్యత వహించేది ఎవరు?
- 1215 ఇంటి నంబర్‌పై వరుస ఫిర్యాదులు.. అయినా చర్యలు శూన్యం.. అధికారుల అండదండలు ఉన్నాయా? విచారణ జరపాలి!
- చట్టం సామాన్యులకు మాత్రమేనా? నిర్మాణదారులకు ప్రత్యేక మినహాయింపులున్నాయా?
- అక్రమ నిర్మాణాలను ఆపలేని టౌన్‌ప్లానింగ్ శాఖ ఎందుకు? ఫిర్యాదులను క్లోజ్ చేయడమే విధిగా పెట్టుకున్నారా?



కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్): జీడిమెట్ల సర్కిల్--55 టౌన్‌ప్లానింగ్ శాఖలో అక్రమ నిర్మాణాలపై ప్రజలు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం కనిపించడం లేదనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు ఫిర్యాదులపై స్పం దించకపోవడంతో నిర్మాణదారులు యథేచ్ఛగా పనులు కొనసాగిస్తున్నారనే ఆరోపణలు వినిపి స్తున్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేస్తుంటే అది కారులు మాత్రం మై క్యూర్ ఆన్‌లైన్ వ్యవస్థలో ఫిర్యాదులను క్లోజ్ చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రజల్లో 'పైసలు కొట్టు.. ఇల్లు కట్టు' అనే చర్చ మొదలైంది. ఈ ఆరోపణల్లో వాస్తవాలేమిటో ఉన్నతాధికారులు విచారణ ద్వారా తేల్చాల్సిన అవసరం ఉంది.

✳ ఫిర్యాదులు ఎన్నైనా.. చర్యలు మాత్రం శూన్యమా?

పెట్ బషీరాబాద్, జీడిమెట్ల గ్రామ పరిధిలోని ఇంటి నంబర్ 1215 వద్ద సెల్లార్‌తో పాటు వా ణిజ్య భవన నిర్మాణ పనులపై పలుమార్లు ఫిర్యా దులు వచ్చినట్లు సమాచారం. రెసిడె న్షియల్ అనుమతుల పేరుతో వాణిజ్య నిర్మాణం చేపడు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అయినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని స్థాని కులు చెబుతున్నారు. ఫిర్యాదులు అందినప్పుడు స్థలాన్ని తనిఖీ చేసి, అనుమతులు పరిశీలించి, నిబంధనల ఉల్లంఘన ఉంటే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఎందుకు మౌనంగా ఉన్నారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

✳ మై క్యూర్ ఫిర్యాదుల క్లోజింగ్ వెనుక మర్మమేమిటి?

ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలనే ఆశతో మై క్యూర్ ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. అయితే సమస్య పరిష్కారం కాకుం డానే ఫిర్యాదులు క్లోజ్ అవుతున్నాయనే ఆరోప ణలు ప్రజల్లో అసంతృప్తికి కారణమ వుతు న్నా యి. క్షేత్రస్థాయిలో నిర్మాణం కొనసాగు తుంటే ఆన్‌లైన్‌లో ఫిర్యాదు పరిష్కారమైనట్లు ఎలా చూపిస్తున్నారు? అధికారులు నిజంగా తనిఖీలు నిర్వహించారా? ఫిర్యాదులను క్లోజ్ చేయడానికి ఆధారాలేమిటి? అన్న అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

✳ మామూళ్ల ఆరోపణలపై విచారణ ఎప్పుడు?

టౌన్‌ప్లానింగ్ అధికారుల పనితీరుపై మామూళ్ల ఆరోపణలు సైతం వినిపిస్తున్న నేపథ్యంలో ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరపాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఆరోపణలు మాత్రమే ఆధారంగా ఎవరినీ బాధ్యులుగా నిర్ధారించలేం. ఫిర్యాదుల వివరాలు, నిర్మాణ అను మతులు, క్షేత్రస్థాయి తనిఖీ నివేదికలు, ఫిర్యాదుల ముగింపు ప్రక్రియను పరిశీలిస్తే వాస్తవాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

✳ ఏసీపీ, డీసీ స్పందించాలి!

ఇంటి నంబర్ 1215 వద్ద నిర్మాణానికి సం



బంధించిన అనుమతులు, సెల్లార్ అను మతి, వాస్తవ నిర్మాణ విస్తీర్ణం, మై క్యూర్‌లో నమోదైన ఫిర్యాదులు, వాటిని క్లోజ్ చేసిన అధి కారుల వివరాలపై ఉన్నతాధికారులు విచారణ చేప ట్టాలి. నిబంధనల ఉల్లంఘన నిర్ధారణ అయితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. ఫిర్యాదులను పరిష్కరించకుండా క్లోజ్ చేసినట్లు తేలితే బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ లైన్స్ క్లబ్ వద్ద ఇందిరా గాంధీ జన్మదిన వేడుకలు



బాలానగర్ నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్) : భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి, దేశ ఉక్కు మహిళ, దేశం కోసం ప్రాణాల ర్పించిన శ్రీమతి ఇందిరాగాంధీ గారి 109వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియో జకవర్గం, బాలానగర్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బాలానగర్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు పులి శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ గారు దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, సమైక్యత, పేద ప్రజల సంక్షేమం కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదిం చుకు న్నాయని అన్నారు. బ్యాంకుల జాతీయీ కరణ, పేదరిక నిర్మూలన వంటి కార్యక్రమాల ద్వారా దేశ అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతుందని తెలిపారు. ఇందిరాగాంధీ గారి ఆశయాలు, ఆదర్శాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవలో ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.

కార్యక్రమంలో కూకట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొండకింది పుష్పారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మదన్ మోహన్, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీ జల్లా శివ, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, మధు గౌడ్ మహేందర్ శ్రీకాంత్ గౌడ్, రవి గౌడ్,సదా గౌడ్, రవి ముదిరాజ్, డేవిడ్ మరియు మహిళల నేతలు రేణుక, సాయి భారతి, విజయ, పద్మావతి, ఊర్మిళ, శ్రీమలత, శ్వేత, మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొని, దివంగత నేతకు ఘన నివాళులు అర్పించి, శ్రీమతి ఇందిరాగాంధీ గారు భారతదేశానికి చేసిన సేవలను కొనియాడారు...

షుగర్ కంట్రోల్‌లో ఉండాలంటే మీ ఆహారంలో ఇవి భాగం కావాల్సిందే..!



వయసుతో నిమిత్తం లేకుండా ఇప్పుడు అన్ని వయసుల వారికి మధుమేహం వస్తున్నది. ఈ దీర్ఘకాలిక వ్యాధి ఇంతలా పెరిగిపోవడానికి కారణం.. సమయపాలన లేని ఆహారపు అలవాట్లు నిద్రలేమి ఒత్తిళ్లతో కూడిన జీవన విధానమేనని వైద్యులు చెబుతున్నారు. అయితే ఒక్కసారి మనం షుగర్ బారిన పడ్డామంటే.. దానికితగ్గ మెడిసిన్లు వాడటం ఎంత ముఖ్యమో తగిన ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. లేదంటే ఒంట్లో చక్కెర స్థాయిలు పెరిగి మరిన్ని ఇబ్బందుల్లో పడటం ఖాయం. కాబట్టి మధుమేహులు తప్పకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..?

షుగర్ పేషెంట్లకు అన్ని రకాల ఆకు కూరలు మంచివే. అయితే అన్నిటికంటే పాలకూర ఇంకా మంచిది. ఎందుకంటే దీనిలో కావాల్సినంత ఫైబర్ ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం వెంటనే జీర్ణం కాకుండా చూస్తుంది. దీనివల్ల ఆహారంలోని చక్కెరలు ఒకేసారి రక్తంలో కలువకుండా ఉంటాయి. షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉండదు.

కాయగూరలుఇక కాయగూరల విషయానికొస్తే మధుమేహం ఉన్నవారు టమాట, వంకాయ, బీరకాయ, గోకరకాయ, చిక్కుడుకాయ, బెండకాయ, క్యాబేజి, కాలీఫ్లవర్, బ్రకోలి, దోసకాయ, ముసగకాయ, సొరకాయ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. అయితే వీటన్నిటికంటే టమాటాలు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువ. పైగా జ విటమిన్ ఉంటుంది. సాధారణంగా దయాబెటిస్ ఉన్నవారికి కంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి టమాటాల్లో ఉండే విటమిన్-ూా కంటి చూపును మెరుగుపరుస్తుంది.బకోలిదయాబెటిస్ ఉన్నవారికి బ్రకోలీ కూడా మంచి ఆహార. దీనిలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉంటాయి. ఫైబర్‌తోపాటు విటమిన్-ూా, జ, ఖ ఉంటాయి. దాంతో ఇది మన రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో గుండె సమస్యలు రాకుండా చేసే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది శరీరంలో వేడిని కూడా తగ్గిస్తుంది.పప్పు దినుసులుషుగర్ పేషెంట్ల ఆహారంలో పప్పు దినుసులు ఎక్కువగా ఉండేలా చూడాలి. పప్పు దినుసుల నుంచి లభించే ప్రొటీన్‌లు మాంసాహారంలో లభించే ప్రొటీన్‌ల కంటే మేలైనవి. ఇవి ప్రొటీన్లతోపాటు ఫైబర్స్‌ను కూడా అధికంగా కలిగి ఉంటాయి. ఈ రెండు పదార్థాలు రక్తంలోని చక్కెర చుతాయి.

డోర్ లాక్ తుప్పు పట్టి ఓపెన్ అవ్వట్లేదా, ఏం చేస్తే తాళం తెరుచుకుంటుందంటే

ఇంటికి సెక్యూర్‌గా తాళం వాడుతుంటాం. అయితే, తాళం కొన్నప్పుడు బాగానే పనిచేస్తుంది. కానీ, దానిని వాడేకొద్దీ కొన్నిసార్లు తుప్పు పట్టి సరిగ్గా ఓపెన్ అవ్వదు. దానిని వేసేటప్పుడు కూడా ఒకటికి రెండుసార్లు తిప్పితేనే తాళం పడుతుంది. అలాంటప్పుడు రిపేర్ చేయిస్తాం. కొంతమంది రిపేర్‌కి అయ్యే ఖర్చుకి మరికొంత డబ్బుని కలిపితే కొత్త తాళం వస్తుందని కొత్త తాళం కొంటారు. కానీ, అలా కాకుండా, ఇంట్లోనే తాళాన్ని మీరే రిపేర్ చేయొచ్చు.

ఇంటి తాళం సరిగ్గా ఉంటేనే మనకి సెక్యూర్‌గా అనిపిస్తుంది. సాధారణంగా తాళం బానే ఉంటుంది. కానీ, వర్షాకాలం, చలికాలంలో ఇంటి తాళం, తాళం చెవులు తుప్పు పడతాయి. దీనికి కారణం వాతావరణంలోని తెమ, పొగ మంచు, మంచు పేరుకుపోవడమే. మనం ఇంటికి తాళం వేసి బయటికి వెళ్ళినప్పుడు చల్లని వాతావరణం కారణంగా తాళంలో మంచు పేరుకుపోయి తుప్పులా మారుతుంది. దీంతో అది సరిగ్గా ఓపెన్ అవ్వదు. అలానే ఎక్కువ రోజులు వాడని తాళం కూడా ఇలానే అవుతుంది. అలాంటి తాళాలని ఓపెన్ చేయాలంటే కొన్ని కిటుకులు పాటించాలి. వాటిని పక్కనపెట్టేయడం లేదా కొత్తవి కొంటే అవి వేస్ట్ అవుతాయిగా.క్లీన్ చేయడంముందుగా తాళాన్ని క్లీన్ చేయండి. పైన కీ హోల్ మొత్తాన్ని గుడ్డ లేదా శాండ్ పేపర్‌తో క్లీన్ చేయండి. ఏదైనా బ్రష్, సన్నని తీగ ఉంటే బయటికి ఉన్న తుప్పుని మొత్తం గీకి క్లీన్ చేయండి. ఇలా క్లీన్ చేయడంతో చాలా వరకూ తుప్పు వదులుతుంది. ఆ తర్వాత బేకింగ్ సోడాని నీటిలో కలిపి ఆ పేస్ట్‌తో రుద్దొనా, వెనిగర్‌తోనైనా తాళాన్ని క్లీన్ చేయండి. ఇలా చేస్తే తుప్పు వదలడమే కాకుండా తాళం కూడా కొత్తదానిలా మారుతుంది. బయట తుప్పుని వదిలించడమే కాదు, లోపల ఉండే తుప్పు వదలడానికి ఈ టిప్స్ హెల్ప్ చేస్తాయి. కాసేపు వైట్ వెనిగర్ వేసి అలానే ఉంచండి. ఇలా ఉంచితే చాలా వరకూ తుప్పు వదులుతుంది.మీరు మెచ్చే కథనాలుఒకే వేదుకలో మహేష్ బాబు, అల్లు అర్జున్.. ప్రైవేట్ పార్టీలో నాగార్జున, నాగ చైతన్య, అఖిల్, వెంకటేష్ సందడిబాహుబలి 2, పుష్ప 2 దరిదాపుల్లో కూడా లేని 'రామాయణం'.. భారీ కలెక్షన్ల వెనుక మతలబు ఇదేనా?రేపే అనంతపురానికి రాప్తాడు నిందితుడు... కాలు తొలగింపు తర్వాత హేమంత్ ఆరోగ్య పరిస్థితి ఇదిమాళవిక మోహనన్ దీపావళి హ్యాంగోవర్.. బ్లాక్ డ్రెస్‌లో మెరిసిన మృణాల్ ఠాకూర్.. 'వృషకర్మ' ప్రమోషన్స్‌లో మీనాక్షి చౌదరిఓ



సారి కొట్టండితాళంపై సుత్తితో ఓ సారి కొట్టండి. మరీ గట్టిగా కొట్టకుండా ఒక్కసారి కొడితే తుప్పు వదులుతుంది. లోపల ఏదైనా జామ్ అయినా కూడా అది క్లియర్ అవ్వడానికి ఇది హెల్ప్ చేస్తుంది. అయిత్ఞ, మరీ గట్టిగా కొడితే తాళం పాడవుతుంది. సుత్తి లేకపోతే ఏదైనా గట్టి వస్తువుతో కొట్టండి. దీంతో పైన, లోపలి ఉండే తుప్పు వదులుతుంది.రస్ట్ రిమూవ్ కోసంపట్టిన తుప్పుని వదిలించేందుకు పెనెట్రేటింగ్ ఆయిల్ రాయండి. లేదా రస్ట్ రిమూవర్ అని దొరుకుతుంది. దానిని కూడా స్ప్రే చేసి తుడిస్తే పట్టిన తుప్పు మొత్తం వదులుతుంది. గీకడానికి ముందు దానిని అలానే వదిలేయకుండా తుప్పుని మొత్తం వదిలేందుకు మనం ఏదైనా సొల్యూషన్ వాడడం మంచిది. లిక్విడ్ వంటి సొల్యూషన్ మనకి షాపుల్లో దొరుకుతుంది. దానిని మనం వాడి ఆ సమస్యని దూరం చేసుకోవచ్చు.

ఏదైనా ఆయిల్ వాడండిపట్టిన తుమ్మిని వదిలించడానికైనా, తాళం లూజ్ అవ్వడానికైనా నూనె వాడడం మంచిది. నూనె వాడితే లోపల తుప్పు వదిలి తాళం లూజ్ అవుతుంది. దీనికోసం గ్రీజ్ కూడా వాడొచ్చు. లూబ్రికేషన్ ఉంటే త్వరగా తాళం తుప్పు వదులుతుంది.కీతో ట్రై చేయండిఇప్పుడు కీని మెల్లిగా లాక్‌లో పెట్టి లోపల ఇరుక్కుపోయిన భాగాలని వదులు చేయడానిక ట్రై చేయండి. దీనికోసం తాళం పెట్టి అటూ ఇటూ తిప్పండి. దీంతో పేరుకుపోయిన తుప్పు మొత్తం వదులుతుంది. ఒకటికి రెండు సార్లు తాళం పెట్టి అటు ఇటూగా తిప్పండి. అలా తాళం పెట్టే ముందు కొద్దిగా ఆయిల్ వేయండి. ఆ తర్వాత తాళం లూజ్ అవ్వడానికి హెల్ప్ అవుతుంది.తాళం చెవిని సెట్ చేయడంకొన్నిసార్లు తాళం చెవి కూడా తుప్పు పట్టడం లేదా పెద్దగా ఉండడం జరుగుతుంది. దీనిని మనం గమనించాలి. తాళం చెవి తుప్పుని వదిలించండి. దీనికి తాళంకి వాడిన చిట్కాలే వాడొచ్చు. సాధారణంగా తాళం కొన్నప్పుడు ఒక కీ మాత్రమే కాకుండా రెండు, మూడు ఇస్తుంటారు. ఒక కీతో తాళం ఓపెన్ కాకుంటే రెండో కీని వాడండి. దీంతో తాళం ఓపెన్ అవుతుంది.

గొళ్ళెం కూడా ప్రామ్ కావొచ్చుకేవలం తాళం మాత్రమే ప్రాబ్లమ్ అయి ఉంటుందనుకోవద్దు. ఓ సారి మనం తలుపు, గొళ్ళాన్ని కూడా చెక్ చేయాలి. ఎందుకంటే, గొళ్ళెం సరిగ్గా ఉండకపోయినా, తలుపు ఏదైనా లూజ్‌గా ఉన్నా కూడా తాళం సరిగా పట్టదు. కాబట్టి వాటిని చెక్ చేసి వాటిని సరి చేయండి. ఏవైనా స్క్రూలు లూజ్ అయినా, టైట్ అయినా కూడా వాటిని స్క్రూ డ్రైవర్‌తో సెట్ చేయండి.ఇవన్నీ చేసినా సెట్ కాకపోతేఇన్ని ప్రయత్నాలు చేసినా ప్రాబ్లమ్ సెట్ కాకపోయినా జామ్ అయినా తాళం ఇరుక్కుపోయినా కూడా వాటిని రిపేర్ చేయాలనుకోవద్దు. అలా చేసే బదులు కొత్తది కొనడం బెటర్. ఈ ప్రయత్నాలు చేశాకనే కొత్త తాళం కొనడం బెటర్.ముఖ్య గమనిక: ఈ కథనంలోని సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, కొందరు నిపుణులు పేర్కొన్న అంశాల ఆధారంగా తెలియజేశాము. వీటిని పాటించే ముందు నిపుణుల సలహా తీసుకోండి. అలాగే వీటిని ఎంత వరకు పాటించాలనేది, విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం. సమయం తెలుగు వీటిని ధృవీకరించడం లేదు.?

ఇంట్లోనే కండరాల పెరుగుదలకు 7 వ్యాయామాలు.. ఇవి చేస్తే చాలు..

కండరాలను బలోపేతం చేసుకోవడానికి జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే పుష్ అప్స్, స్క్వాట్స్, లంగ్స్ వంటి ఏడు శరీర బరువు వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా కండరాల బలం, శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చు. వ్యాయామాల తీవ్రతను క్రమంగా పెంచడం, సరైన ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి పొందడం కండరాల పెరుగుదలకు కీలకం.ఏయే వ్యాయామాలు చేయాలి..శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి మన శరీర బరువునే ప్రతిఫుటనగా ఉపయోగించి ఇంట్లోనే కండరాలను అభివృద్ధి చేసుకోవచ్చు. ఇందుకోసం పుష్ అప్స్ ఛాతీ, చేతుల కండరాలను బలోపేతం చేస్తాయి. బాడీ వెయిట్ స్క్వాట్స్ తొడలు, పిరుదులు, కాళ్ల కండరాలకు ఉపయోగపడతాయి. రివర్స్ లంగ్స్ కాళ్ల బలంతో పాటు శరీర సమతుల్యతను మెరుగుపరుస్తాయి. పైక్ పుష్ అప్స్ భుజాలు, చేతుల కండరాలను బలోపేతం చేస్తాయి. గ్లూట్ బ్రిడ్జెస్ పిరుదులు, నడుము కండరాలకు బలాన్నిస్తాయి. ఇన్వర్టెడ్ రోస్ వెన్ను, చేతుల కండరాలను అభివృద్ధి చేస్తాయి. సింగిల్ లెగ్ కాఫ్ రైజెస్ కాలి పిక్కల



కండరాలను బలోపేతం చేస్తాయి. ప్రారంభంలో సులభమైన పద్ధతులతో మొదలుపెట్టి, క్రమంగా వ్యాయామాల తీవ్రతను పెంచుకోవాలి.ఎన్ని సార్లు చేస్తే ఉత్తమం..కండరాల పెరుగుదల కోసం వారానికి కనీసం రెండుసార్లు అన్ని ప్రధాన కండరాల సమూహాలకు వ్యాయామం చేయాలని అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ 2026 మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ప్రారంభకులు వారానికి రెండు నుంచి మూడు రోజులు పూర్తి శరీరానికి సంబంధించిన వ్యాయామాలు చేయవచ్చు. ఒక్కో వ్యాయామాన్ని రెండు సెట్లతో ప్రారంభించి, శక్తి పెరిగే కొద్దీ రెపిటేషన్లు, సెట్ల సంఖ్యను పెంచుకోవాలి.

ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ యాజమాన్యాలకు ఊడిగం చేస్తున్నారా?

ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత లేదా?

- పాఠశాల యజమాని పేరు చెబితేనే అధికారులకు చెమటలా? తనిఖీలు చేయాల్సిన అధికారులు ఎందుకింత జంకుతున్నారు?
- యాజమాన్యం ముందు మోకరిల్లారా? విధులు నిర్వహించాల్సిన అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదు?
- పాఠశాల గుర్తింపు వివరాలు అడిగితే మౌనం.. యజమానిని ప్రశ్నించాలంటే వెనుకడుగు.. ఇదేం విద్యాశాఖ పాలన?
- పాఠశాల గుర్తింపు వివరాలు అడిగితే మౌనం.. యజమానిని ప్రశ్నించాలంటే వెనుకడుగు.. ఇదేం విద్యాశాఖ పాలన?
- ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పలేని ఎంఈఓ.. పాఠశాల రికార్డులపై స్పష్టత ఇవ్వలేని డీఈఓ.. బాధ్యత వహించేది ఎవరు?
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా? యాజమాన్యం చెప్పిందే అధికారిక సమాచారంగా భావిస్తున్నారా?
- రికార్డులు తనిఖీ చేయడానికి చేతులు రావా? యాజమాన్యాన్ని నిలదీయడానికి నోరు పెగలదా?
- ఒక పాఠశాలకు రెండు పేర్లు.. విద్యాశాఖకు మాత్రం సమాధానాలు కరువు.. అధికారుల పర్యవేక్షణ ఏమైంది?
- విధులు నిర్వహించాల్సిన అధికారులు ప్రేక్షకపాత్రలోనా? యాజమాన్యమే విద్యాశాఖను శాసిస్తోందా?
- పాఠశాల యజమాని ముందు అధికారుల అధికారం ఆవిరైందా? గుర్తింపు పత్రాల పరిశీలనకు ఎందుకింత భయం?



కుత్బుల్లాపూర్, నవంబర్ 19 (పీపుల్స్ న్యూస్): విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన పాఠశాలలపై పర్యవేక్షణ చేయాల్సిన విద్యాశాఖ అధికారులే కనీస వివరాలు చెప్పడానికి తడబడుతున్నారా? ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ విధులు నిర్వహించాల్సిన అధికారులు ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేని పరిస్థితి ఎందుకు ఏర్పడింది? పాఠశాల యాజమాన్యం పేరు ప్రస్తావనకు వస్తేనే అధికారుల గొంతు పెగలడం లేదా? అన్న ప్రశ్నలు ఇప్పుడు కుత్బుల్లాపూర్ విద్యాశాఖ అధికారుల పనితీరుపై తీవ్ర విమర్శలకు దారితీస్తున్నాయి. ఒక పాఠశాల అసలు పేరు ఏమిటో స్పష్టం చేయలేని పరిస్థితి నెలకొంటే విద్యాశాఖ పర్య వేక్షణ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చనే విమర్శలు వినిపిస్తున్నాయి.కుత్బుల్లాపూర్ శ్రీకృష్ణ నగర్‌లోని రేడియంట్ హైస్కూల్ వ్యవహారం ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. పాఠశాల పేరుపై మండల విద్యాశాఖ అధికారిని సంప్రదించగా 'శ్రీ విజ్ఞాన్ విద్యానికేతన్' అని సమాచారం ఇచ్చి నట్లు తెలుస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో పాఠశాల బోర్డుపై మాత్రం 'రేడియంట్ హైస్కూల్' అనే పేరు కనిపిస్తోంది. అసలు పాఠశాల ఏ పేరుతో గుర్తింపు పొం దింది? ఏ పేరుతో విద్యార్థులకు విద్యాబోధన కొనసాగుతోంది? ఈ రెండు పేర్ల మధ్య సంబంధమేమిటి? అన్న ప్రశ్నలకు అధికారుల నుంచి స్పష్టమైన సమాధానం రావడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

✳ ఒక పాఠశాల.. రెండు పేర్లు..

అసలు రికార్డులెక్కడ?

విద్యాసంస్థ నిర్వహణలో పాఠశాల పేరు అత్యంత కీలకమైన అంశం. గుర్తింపు ధ్రువపత్రాలు, విద్యార్థుల ప్రవేశ రికార్డులు, బోనఫైడ్ సర్టిఫికెట్లు, బదిలీ ధ్రువపత్రాలు, ఇతర విద్యా సంబంధిత పత్రాల్లో నమోదయ్యే పేరు అధికారిక రికార్డులతో సరిపోవాలి. ఒకవేళ పాఠశాల పేరు మార్పు జరిగితే విద్యాశాఖ అనుమతులు తీసుకున్నారా? గుర్తింపు పత్రాల్లోనూ పేరు మార్పు చేశారా? లేక ఒక పేరుతో గుర్తింపు పొంది మరో పేరుతో నిర్వహణ సాగిస్తున్నారా? అన్న అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాలి.
పాఠశాల బోర్డుపై కనిపించే పేరు ఒకటి, ఎంఈఓ చెబుతున్న పేరు మరొకటి కావడంతో అసలు అధికారిక పేరు ఏదన్న సందేహం తలెత్తుతోంది. యాజమాన్యం చెప్పిన వివరాలనే అధికారులు ధ్రువీకరించకుండా ప్రజలకు తెలియజేస్తున్నారా? లేక విద్యాశాఖ రికార్డులను పరిశీలించకుండానే సమాచారం ఇస్తున్నారా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

✳ యజమాని అంటే అంత భయమా? అధికారుల బాధ్యత ఏమైంది?

ప్రభుత్వ శాఖల్లో పనిచేసే అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన పాఠశాలల విషయంలో మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. పాఠశాల గుర్తింపు వివరాలు అడిగితే స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా మౌనం వహించడం, రికార్డులు పరిశీలించామని నిర్ధారించలేకపోవడం అధికారుల బాధ్యతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది.
పాఠశాల యాజమాన్యాన్ని ప్రశ్నించేందుకు అధికారులు ఎందుకు వెనుకడుగు వేస్తున్నారు? పాఠశాల అనుమతులు, గుర్తింపు వివరాలు పరిశీలించడం వారి విధిలో భాగం కాదా? ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకోవడమేనా? ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన బాధ్యత లేదా? అన్న ప్రశ్నలు స్థానికంగా చర్చకు వస్తున్నాయి. యాజమాన్యం ముందు అధికారులు ఎందుకు మౌనంగా ఉంటున్నారో ఉన్నతాధికారులు తేల్చాల్సిన అవసరం ఉంది.

✳ గుర్తింపు ఒక పేరుతో.. నిర్వహణ మరో పేరుతోనా?

పాఠశాల గుర్తింపు పత్రాలతో పాటు భవన అనుమతులు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలు, విద్యార్థుల భద్రతకు సంబంధించిన నిబంధనలను కూడా అధికారులు పరిశీలించాలి. పాఠశాల భవనంలో అవసరమైన భద్రతా ఏర్పాట్లు ఉన్నాయా? తరగతి గదులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉన్నాయా? అత్యవసర పరిస్థితుల్లో విద్యార్థులను సురక్షితంగా బయటకు తరలించే మార్గాలు ఉన్నాయా? అగ్నిమాపక శాఖ నిబంధనలు పాటిస్తున్నారా? అనే అంశాలపై క్షేత్రస్థాయి తనిఖీలు నిర్వహించాలి.



పాఠశాల పేరుపైనే స్పష్టత లేని పరిస్థితి ఉంటే మిగిలిన అనుమతులు, భద్రతా ధ్రువపత్రాల పరిశీలన ఎలా జరుగుతోందన్న సందేహాలు తలెత్తు తున్నాయి. కేవ లం కార్యాలయాల్లో కూర్చొని వివరాలు సేకరించడం కాకుండా పాఠశాలను సందర్శించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది.

✳ ఎంఈఓ సమాచారం నిజమేనా? డీఈఓ సమాధానం చెప్పాలి!

మండల విద్యాశాఖ అధికారి ఇచ్చిన సమాచారం ఏ అధికారిక రికార్డుల ఆధారంగా ఇచ్చారు? పాఠశాల గుర్తింపు ధ్రువపత్రాన్ని పరిశీలించారా? పేరు మార్పునకు సంబంధించిన అనుమతి ఉత్తర్వులు ఉన్నాయా? పాఠశాల యాజమాన్యం నుంచి వివరణ తీసుకున్నారా? అన్న వివరాలను వెల్లడించాలి. ఎంఈఓ ఇచ్చిన సమాచారం తప్పుగా ఉంటే బాధ్యత ఎవరిది? ప్రజలకు తప్పుడు సమాచారం అందించినట్లయితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటారా? అన్న ప్రశ్నలకు జిల్లా విద్యాశాఖ అధికారి సమాధానం చెప్పాలి.
ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా మౌనం వహించడం సమస్యను పరిష్కరించదు. అధికారుల మౌనం వల్ల అనుమానాలు మరింత పెరుగుతున్నాయి. పాఠశాల యాజమాన్యానికి సంబంధించిన అంశాల్లో అధికారులు తటస్థంగా, నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించాలి.

✳ ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి.. వాస్తవాలు వెల్లడించాలి!

జిల్లా విద్యాశాఖ అధికారి వెంటనే స్పందించి శ్రీకృష్ణ నగర్‌లోని రేడియంట్ హైస్కూల్ వ్యవహారంపై సమగ్ర విచారణకు ఆదేశించాలి. పాఠ శాల అధికారిక గుర్తింపు పేరు, గుర్తింపు సంఖ్య, గుర్తి ంపు ధ్రువ పత్రం, పేరు మార్పునకు సంబంధించిన అనుమతులు, భవన అనుమతులు, అగ్నిమాపక భద్రతా ధ్రువపత్రాలను పరిశీలించాలి. ఎంఈఓ ఇచ్చిన సమాచారం ఏ ఆధారాలతో ఇచ్చారో కూడా నిర్ధారించాలి. నిబంధనల ఉల్లంఘనలు ఉన్నట్లు తేలితే సంబంధిత యాజమాన్యంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి. విధి నిర్వహణలో నిర్లక్ష్యం జరిగినట్లు తేలితే బాధ్యులైన అధికారులపై కూడా శాఖాపరమైన చర్యలు చేపట్టాలి.ప్రజల ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అధికారులు మౌనంగా ఉంటే విద్యాశాఖపై నమ్మకం ఎలా పెరుగుతుంది? పాఠశాల యజమాని ముందు అధికారుల అధికారం ఎందుకు పనిచేయడం లేదు? ఒక పాఠశాల అసలు పేరును కూడా స్పష్టం చేయలేని వ్యవస్థలో విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఎవరు ఇస్తారు? ప్రభుత్వ ఉద్యోగం అంటే బాధ్యత కాదా? యాజమాన్యాన్ని ప్రశ్నించలేని పరిస్థితి ఎందుకు?
ఈ ప్రశ్నలకు జిల్లా విద్యాశాఖ అధికారి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. పాఠశాల పేర్ల గందరగోళానికి తెరదించి, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారా? లేక ఎప్పటిలాగే మౌనాన్నే సమాధానంగా ఇస్తారా? వేచి చూడాలి!

స్వీట్లను అధికంగా తినడాన్ని తగ్గించలేకపోతున్నారా.. ఇలా చేస్తే ఆ అలవాటును

పండుగల సమయంలో ఇళ్లలో స్వీట్ల డబ్బాలు సాధారణంగా ఉంటాయి. ముఖ్యంగా కాజు కట్లీ వంటి మిఠాయిలను ఒకటి తిన్నాక మరొకటి తినకుండా ఆపుకోవడం చాలామందికి కష్టంగా ఉంటుంది. దీనికి కేవలం మనసు నియంత్రణ లేకపోవడమే కారణం కాదని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. చక్కెర, కొవ్వు కలిసిన ఆహారం మెదడులోని ఆనందానికి సంబంధించిన వ్యవస్థలను ప్రేరేపిస్తుంది. దీంతో మరో ముక్క తినాలనే కోరిక కలుగుతుంది. పండుగ స్వీట్లను పూర్తిగా మానేయాల్సిన అవసరం లేదని, కొన్ని చిన్న మార్పులతో వాటిని పరిమితంగా ఆస్వాదించవచ్చని వారు సూచిస్తున్నారు.
స్వీట్లను ఎలా తినాలి..?మొదటగా ఒకేసారి ఎక్కువ స్వీట్లు తీసుకుని తినకుండా, ఒక్కో ముక్క మాత్రమే ప్లేటులో పెట్టుకోవాలి. స్వీట్ల డబ్బా పక్కనే పెట్టుకుని పదేపదే తీసుకోవడం వల్ల తెలియకుండానే ఎక్కువ తినే అవకాశం ఉంటుంది. అందుకే ఒక ముక్కను తీసుకుని దానిని నెమ్మదిగా ఆస్వాదిస్తూ తినాలి. ఇలా చేయడం వల్ల తినే పరిమాణంపై అవగాహన ఉంటుంది. ఇష్టమైన కాజు కట్లీ లేదా ఇతర మిఠాయిని కూడా ఆలోచించి, పరిమితంగా తినే అలవాటు ఏర్పడుతుంది.
గింజలు, విత్తనాలతో తినండి..రెండో సూచనగా స్వీట్లతోపాటు గింజలు లేదా విత్తనాలు తీసుకోవాలని చెబుతున్నారు. బాదం, వాల్‌నట్స్ వంటి గింజలు, వివిధ విత్తనాల్లో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచు పదార్థాలు ఉంటాయి. ఇవి



కడుపు నిండిన భావనను కలిగించి, వెంటనే మరో స్వీట్ తినాలనే కోరికను తగ్గించడంలో తోడ్పడతాయి. దీనివల్ల స్వీట్ ఆరోగ్యకరమైన ఆహారంగా మారిపోతుందని కాదు. మొత్తం ఆహారం మరింత తృప్తినిచ్చేలా ఉండడమే దీని ఉద్దేశం.
తగినంత నీరు కూడా తాగాలి..మూడో సూచన తగినంత నీరు తాగడం. ముఖ్యంగా భోజనం లేదా చిరుతిండి తీసుకునే ముందు నీరు తాగడం మంచిదని సూచిస్తున్నారు. కొన్నిసార్లు దాహాన్ని ఆకలిగా పొరబడే అవకాశం ఉంటుంది. శరీరానికి తగినంత నీరు అందకపోతే ఏదైనా తినాలనిపిస్తుంది. అందుకే మరో స్వీట్ లేదా చిరుతిండి తీసుకునే ముందు కొద్దిగా నీరు తాగి, నిజంగా ఆకలిగా ఉందా లేదా అని గమనించాలి. పండుగ తర్వాత స్వీట్లను పూర్తిగా మానేయడం ఈ సూచనల ఉద్దేశం కాదు. వాటిని పరిమితంగా, స్పృహతో తింటూ ఆరోగ్యకరమైన అలవాట్లను కొనసాగించడమే
ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు.

ఇందిరమ్మ కుటుంబ బీమా పథకానికి నేటి నుంచి ఆన్‌లైన్ నమోదు



వేములవాడ ప్రతినిధి (నవంబర్ 19): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి అర్హులైన వారి నుంచి ఈ నెల 20వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ సభ్యులకు ఈ పథకం వర్తించనుండగా, ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించనున్నారు.వేములవాడ పట్టణంలోని 28 వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అర్హులైన వారు తమకు కేటాయించిన వార్డు నమోదు కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. నమోదుకు కావాల్సిన పత్రాలు రేషన్ కార్డు, దరఖాస్తుదారుడి ఆధార్ కార్డు, నామినీ ఆధార్ కార్డు, మొబైల్ నంబర్ తీసుకురావాలి.అర్హులైన ప్రతి ఒక్కరూ అవసరమైన పత్రాలతో తమ వార్డులోని నమోదు కేంద్రానికి హాజరై ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసు కోవాలని వేములవాడ మున్సిపల్ కమిషనర్ కోరారు

అనుమతులు లేకుండా చెట్లు నరికితే కొరడా!

రేడియల్ రోడ్డు పనుల పేరుతో ఇష్టారాజ్యంగా తొలగిస్తే కఠిన చర్యలు.
ప్రైవేట్, పట్టా భూములైనా అటవీ శాఖ అనుమతి తప్పనిసరి.
పరిగి ఎఫ్ఆర్ఓ ప్రతిమ హెచ్చరిక.



పరిగి. అభివృద్ధి పనుల పేరుతో చెట్లను ఇష్టారాజ్యంగా నరికితే కఠిన చర్యలు తప్పవని పరిగి అటవీ శాఖ రేంజ్ అధికారి ప్రతిమ హెచ్చరించారు. నియోజకవర్గంలో చేపడుతున్న రేడియల్ రోడ్డు నిర్మాణ పనుల్లో భాగంగా రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలంటే ముందుగా అటవీ శాఖ నుంచి తప్పనిసరిగా అనుమతులు పొందాలని స్పష్టం చేశారు.పట్టా భూములైనా, ప్రైవేట్ స్థలాలైనా, ప్రభుత్వ భూములైనా, అటవీ భూములైనా అనుమతులు లేకుండా చెట్లను నరికేందుకు వీల్లేదని తేల్చిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి చెట్లను తొలగిస్తే అటవీ చట్టం ప్రకారం నేరంగా పరిగణించి బాధ్యులపై జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అభివృద్ధి పనుల ముసుగులో పచ్చదనానికి గొడ్డలిపెట్టొద్దని, నిబంధనలు పాటించకుండా చెట్లను తొలగిస్తే ఉపేక్షించేది లేదని అటవీ శాఖ స్పష్టం చేసింది.

వయసుతోపాటు బీపీ, షుగర్, కొలెస్ట్రాల్ వస్తాయా? పోషకాహార నిపుణుల కీలక హెచ్చరిక..



వయసు పెరిగే కొద్దీ మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు రావడం సహజమని భావించకూడదని పోషకాహార నిపుణురాలు రాశి చౌదరి హెచ్చరించారు. ఈ మూడు సమస్యలు ఒకదానితో మరొకటి సంబంధం కలిగి ఉంటాయని, ఇన్సులిన్ నిరోధకత వీటికి ప్రధాన కారణాల్లో ఒకటిగా ఉంటుందని వివరించారు. ఆరోగ్యకరమైన ఆహారం, కండరాల బలోపేతం, శారీరక చురుకుదనం, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా ముప్పును తగ్గించుకోవచ్చని సూచించారు.
వృద్ధాప్యంలో ఈ సమస్యలు వస్తాయా..వయసు పెరుగుతున్న కొద్దీ మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, అధిక రక్తపోటు సమస్యలు రావడం సహజమేనని చాలామంది భావిస్తుంటారు. అలాగే ఇళ్లలో ఈ మూడు సమస్యలకు సంబంధించిన మందులు సాధారణంగా కనిపిస్తుంటాయి. అయితే వీటిని వృద్ధాప్యంలో తప్పనిసరిగా వచ్చే ఆరోగ్య సమస్యలుగా పరిగణించకూడదని పోషకాహార నిపుణురాలు రాశి చౌదరి సూచించారు. శరీరంలో ఇన్సులిన్ సక్రమంగా పనిచేయకపోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయని, దీనిని ఇన్సులిన్ నిరోధకత అంటారని వివరించారు. అధిక రక్త చక్కెర, ఇన్సులిన్ ప్రభావంతో కాలేయంలో ట్రైగ్లిజరైడ్స్, వీఎల్‌డీఎల్ వంటి కొవ్వు పదార్థాల ఉత్పత్తి పెరుగుతుందని, తద్వారా చెడు కొలెస్ట్రాల్ సమస్య ఏర్పడుతుందని తెలిపారు. రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోవడం వల్ల అవి గట్టిపడి, రక్తప్రసరణకు అడ్డంకులు ఏర్పడతాయని, ఫలితంగా గుండె రక్తాన్ని పంప్ చేయడానికి ఎక్కువ శ్రమించాల్సి వస్తుందని, రక్తపోటు పెరుగుతుందని వివరించారు.వేర్వేరుగా చూడకూడదు..ఈ మూడు సమస్యలను వేర్వేరుగా చూడకూడదని, వీటి మధ్య పరస్పర సంబంధం ఉందని రాశి చౌదరి పేర్కొన్నారు. రక్తంలో అధిక చక్కెర రక్తనాళాలను బలహీనపరుస్తుందని, కొలెస్ట్రాల్ రక్తనాళాల్లో అడ్డంకులు సృష్టిస్తుందని, అధిక రక్తపోటు గుండెపై ఒత్తిడిని పెంచుతుందని తెలిపారు. ఈ విధంగా ఒక సమస్య మరొక సమస్యకు దారితీసే ప్రమాదం ఉందని, ఈ చక్రం కొనసాగుతుందని హెచ్చరించారు. అందుకే రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడం, సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం, కండరాలను బలోపేతం చేసే వ్యాయామాలు చేయడం, శారీరకంగా చురుకుగా ఉండడంపై దృష్టి పెట్టాలని సూచించారు.హెచ్‌బీఏ1సీ కీలకం..అలాగే గత రెండు నుంచి మూడు నెలల సగటు రక్తంలో చక్కెర స్థాయిలను తెలియజేసే హెచ్‌బీఏ1సీ పరీక్షపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆమె సూచించారు. ఈ పరీక్షలో హెచ్‌బీఏ1సీ స్థాయి 5.6 శాతం కంటే తక్కువగా ఉండాలని రాశి చౌదరి పేర్కొన్నారు. అయితే హెచ్‌బీఏ1సీ స్థాయిలు మెరుగుపడ్డాయని భావించి వైద్యుల సలహా లేకుండా మందులను నిలిపివేయకూడదని స్పష్టం చేశారు. రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్, రక్తపోటును క్రమం తప్పకుండా పరీక్షించుకోవాలని, సమస్యలు తీవ్రమయ్యే వరకు వేచి చూడకుండా ముందుగానే జీవనశైలిలో మార్పులు చేసుకోవాలని సూచించారు.

ఇంట్లోనే కండరాల పెరుగుదలకు 7 వ్యాయామాలు.. ఇవి చేస్తే చాలు..



కండరాలను బలోపేతం చేసుకోవడానికి జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే పుష్ అప్స్, స్క్వాట్స్, లంగ్స్ వంటి ఏడు శరీర బరువు వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా కండరాల బలం, శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చు. వ్యాయామాల తీవ్రతను క్రమంగా పెంచడం, సరైన ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి పొందడం కండరాల పెరుగుదలకు కీలకం.ఏయే వ్యాయామాలు చేయాలి..శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి మన శరీర బరువునే ప్రతిఘటనగా ఉపయోగించి ఇంట్లోనే కండరాలను అభివృద్ధి చేసుకోవచ్చు. ఇందుకోసం పుష్ అప్స్ ఛాతీ, చేతుల కండరాలను బలోపేతం చేస్తాయి. బాడీ వెయిట్ స్క్వాట్స్ తొడలు, పిరుదులు, కాళ్ల కండరాలకు ఉపయోగపడతాయి. రివర్స్ లంగ్స్ కాళ్ల బలంతో పాటు శరీర సమతుల్యతను మెరుగుపరుస్తాయి. ప్లైక్ పుష్ అప్స్ భుజాలు, చేతుల కండరాలను బలోపేతం చేస్తాయి. గ్లూట్ బ్రిడ్జెస్ పిరుదులు, నడుము కండరాలకు బలాన్నిస్తాయి. ఇన్వర్టెడ్ రోస్ వెన్ను, చేతుల కండరాలను అభివృద్ధి చేస్తాయి. సింగిల్ లెగ్ కాఫ్ రైజెస్ కాలి పిక్కల కండరాలను బలోపేతం చేస్తాయి. ప్రారంభంలో సులభమైన పద్ధతులతో మొదలుపెట్టి, క్రమంగా వ్యాయామాల తీవ్రతను పెంచుకోవాలి.ఎన్ని సార్లు చేస్తే ఉత్తమం..కండరాల పెరుగుదల కోసం వారానికి కనీసం రెండుసార్లు అన్ని ప్రధాన కండరాల సమూహాలకు వ్యాయామం చేయాలని అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ 2026 మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ప్రారంభకులు వారానికి రెండు నుంచి మూడు రోజులు పూర్తి శరీరానికి సంబంధించిన వ్యాయామాలు చేయవచ్చు. ఒక్కో వ్యాయామాన్ని రెండు సెట్లతో ప్రారంభించి, శక్తి పెరిగే కొద్దీ రెపిటేషన్లు, సెట్ల సంఖ్యను పెంచుకోవాలి. వ్యాయామాల మధ్య కండరాలకు తగినంత విశ్రాంతి ఇవ్వడం కూడా ముఖ్యం. ఒకే కండరాల సమూహానికి వరుస రోజుల్లో తీవ్రమైన వ్యాయామాలు చేయకూడదు. ఇతర మార్పులు అవసరమే..బరువులు ఉపయోగించకుండానే కండరాలను పెంచుకోవడం సాధ్యమే అయినప్పటికీ, శరీర బరువుతో చేసే వ్యాయామాలకు కొన్ని పరిమితులు ఉంటాయి. కండరాల బలం పెరిగిన తర్వాత మరింత కఠినమైన వ్యాయామ పద్ధతులు, రెసిస్టెన్స్ బ్యాండ్లు లేదా అదనపు బరువులను ఉపయోగించాల్సి వస్తుంది. కండరాల అభివృద్ధికి తగినంత ప్రోటీన్, సమతుల్య ఆహారం, సరైన నిద్ర, విశ్రాంతి అవసరం. వ్యాయామం చేస్తున్నప్పుడు సాధారణ కండరాల అలసటకు భిన్నంగా నొప్పి కలిగితే వెంటనే ఆపి పద్ధతిని పరిశీలించాలి. గాయాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కొత్త వ్యాయామాలు ప్రారంభించే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

ప్రభుత్వ భూముల్లో అక్రమ కట్టడాల తొలగింపు







జవహర్‌నగర్‌లో జేసీబీతో రెవెన్యూ అధికారుల చర్యలు

కాప్రా : ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝళిపించారు. జవహర్‌నగర్‌లోని పలు ప్రాంతాల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను గురువారం జేసీబీ సాయంతో తొలగించారు. కాప్రా తహసీల్దార్ మతిన్ ఆదేశాల మేరకు గిర్దావర్ సత్యనారాయణ పర్యవేక్షణలో సర్వే నంబర్లు 600, 611, 696, 821 పరిధిలోని వికలాంగుల కాలనీ, బీరప్పగడ్డ, మోహన్‌రావు కాలనీల్లో ఈ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మతిన్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములను అమాయక పేదలకు విక్రయిస్తూ అక్రమంగా సొమ్ము చేసుకుంటున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.
ఇలాంటి అక్రమాలకు పాల్పడే వారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు ఆక్రమణల తొలగింపు చర్యలు కొనసాగిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల ముసుగులో వసూళ్ల దందా!

షోరూమ్‌ల వద్ద వాహనదారులకు నిలువు దోపిడీ?
బైక్‌కు రూ.500.. కారుకు రూ.1,000.. జేసీబీకి రూ.2,000 వసూలు చేస్తున్నారంటూ ఆరోపణలు
ప్రభుత్వ ఖజానాకు చేరాల్సిన సొమ్ము పక్కదారి పడుతోందా?
రవాణా శాఖలో ఏం జరుగుతోంది?



పరిగి: ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్‌లైన్ విధానం పారదర్శకతకు బాటలు వేయాల్సింది పోయి.. కొందరికి అక్రమ వసూళ్లకు అడ్డాగా మారుతోందా? వాహన రిజిస్ట్రేషన్ల పేరుతో షోరూమ్‌ల వద్ద వాహనదారుల జేబులకు చిల్లులు పెడుతున్నారనే ఆరోపణలు కలకలం రేపుతున్నాయి. మోటార్‌సైకిల్‌కు రూ.500, కారుకు రూ.1,000, జేసీబీ వంటి భారీ వాహనాలకు రూ.2,000 వరకు వసూలు చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రుసుము ఎంత? అదనంగా వసూలు చేస్తున్న సొమ్ము ఎక్కడికి వెళ్తోంది? అన్న ప్రశ్నలకు సమాధానం చెప్పేవారే కరువయ్యారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.
బ్రోకర్ల వ్యవస్థ పోయిందా.. వసూళ్ల వ్యవస్థ వచ్చిందా?
గతంలో రిజిస్ట్రేషన్ల కోసం బ్రోకర్లను ఆశ్రయించాల్సి వచ్చేదని, బైక్ రిజిస్ట్రేషన్‌కు సుమారు రూ.300 ప్రభుత్వ రుసుముతో పాటు మరో రూ.200 వరకు అదనంగా తీసుకునేవారని చెబుతున్నారు. ఇప్పుడు ఆన్‌లైన్ విధానం అమల్లోకి వచ్చినా వాహనదారులపై అదనపు భారం తగ్గకపోగా.. షోరూమ్‌ల వద్దే వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బైక్‌కు రూ.500 వసూలు చేస్తుంటే అందులో ప్రభుత్వానికి ఎంత జమ అవుతోంది? మిగిలిన మొత్తం ఎవరి జేబుల్లోకి వెళ్తోంది? అన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారింది.
ఆన్‌లైన్ పేరుతో అదనపు బాదుడు!
సాంకేతికతను ఉపయోగించి రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేశామని ప్రభుత్వం చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు జరుగుతున్నప్పుడు అదనపు సగదు వసూలు చేయాల్సిన అవసరమేమిటని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. రుసుముల వివరాలను బహిరంగంగా వెల్లడించకుండా ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు అనుమానాలకు తావిస్తున్నాయి.
అధికారుల కనుసన్నల్లోనే సాగుతోందా?
ఈ వ్యవహారంలో షోరూమ్‌ల నిర్వాహకులు, మధ్యవర్తులు, సంబంధిత సిబ్బంది పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వానికి చేరాల్సిన ఆదాయంలో కోత పడుతోందా? అదనపు వసూళ్లకు ఎవరి అండదండలు ఉన్నాయి? అన్న అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉంది. అయితే అధికారుల ప్రమేయంపై వస్తున్న ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ లేదు.
ఉన్నతాధికారులు నిద్ర వీడాలి!
రవాణా శాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి షోరూమ్‌లలో తనిఖీలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. ప్రతి వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ప్రభుత్వ రుసుముల వివరాలను స్పష్టంగా ప్రకటించాలని, వసూలు చేసిన ప్రతి రూపాయికి రసీదు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అదనపు వసూళ్లు జరిగినట్లు విచారణలో తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
ప్రజలకు సేవ చేయాల్సిన వ్యవస్థలోనే అదనపు వసూళ్ల ఆరోపణలు రావడం సిగ్గుచేటనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్ విధానం పేరుతో సాగుతున్న ఈ వసూళ్ల వ్యవహారానికి అడ్డుకట్ట పడుతుందా? లేక వాహనదారుల జేబులకు చిల్లులు పడుతూనే ఉంటాయా? అన్నది వేచి చూడాలి.

పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి

-- పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశం





వికారాబాద్ జిల్లా బ్యూరో : వికారాబాద్ జిల్లాలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి, దర్యాప్తును వేగవంతం చేయాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఎస్పీ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న కేసులు, దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు పురోగతి, కేసుల ఫైళ్లు, పోలీస్ స్టేషన్ల వారీగా కేసుల పరిష్కార స్థితిగతులను క్షుణ్ణంగా సమీక్షించారు. కేసులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా ఎన్‌డీపీఎస్, సైబర్ నేరాలు, దొంగతనాలు, డీడీ కేసులు, ఎన్‌ఫోర్స్‌మెంట్, ఈ-పెట్టి, మహిళలు, చిన్నారులు, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి కేసులో చట్టపరమైన నిబంధనలను పాటిస్తూ నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఐసీజేఎస్, సీసీటీఎన్ఎస్ వ్యవస్థలతో పాటు ఈ-సాక్ష్య యాప్ ద్వారా డిజిటల్ ఆధారాల సేకరణ, కేసుల పురోగతి నమోదు, రికార్డుల నిర్వహణను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం, నేరాలను నియంత్రించడం, కేసులను త్వరితగతిన పరిష్కరించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి అధికారి తనకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని తొలగించాలని సూచించారు. ఎన్‌డీపీఎస్, సైబర్ నేరాలు, దొంగతనాల కేసుల్లో నిందితులను గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని, అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అనుమానాస్పద వ్యక్తులు, పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టి నేరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలు, అధికారుల పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.
ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రాజేశ్ మీనా, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, తాండూరు డీఎస్పీ యాదయ్య, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, ఏఆర్ డీఎస్పీ వీరేష్, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఇన్‌స్పెక్టర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మౌలాలి : మౌలాలిలోని హిందుస్థాన్ కోకా-కోలా పరిశ్రమ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. గురువారం పరిశ్రమను సందర్శించిన ఆయనకు కార్మికులు ఉద్యోగ భద్రత, వేతనాలు, పని దినాలు, భత్యాల పెంపుపై తమ సమస్యలను వివరించారు. నెలకు 26 పని దినాలు కల్పించాలని, సెమీ స్కిల్డ్ కార్మికులకు తగిన వేతనాలు చెల్లించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే యాజమాన్యంతో చర్చించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ శంకర్‌బాబు, కార్మిక సంఘం అధ్యక్షుడు దామోదర్, బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, అమీర్ ఉద్దీన్, భాగ్యనంద్ రావు, మారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, హేమంత్ పటేల్, మారుతి ప్రసాద్, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.



స్పోర్ట్స్ , బిజినెస్ న్యూస్

రికార్డుల వేటలో జస్ప్రీత్ బుమ్రా



- జవగళ్ శ్రీనాథ్ రికార్డు బద్దలు.. భారత టెస్టు క్రికెట్‌లో టాప్-10లోకి ప్రవేశం

భారత క్రికెట్‌లో తనదైన ముద్ర వేస్తున్న స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరో అరుదైన ఘనతను సాధించాడు. న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లోని బేసిన్ రిజర్వ్ మైదానంలో జరుగుతున్న తొలి టెస్టులో అద్భుత బౌలింగ్‌తో భారత క్రికెట్ చరిత్రలో తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నాడు. మాజీ భారత ఫాస్ట్ బౌలర్ జవగళ్ శ్రీనాథ్ పేరిట ఉన్న టెస్టు వికెట్ల రికార్డును అధిగమించి భారత తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో టాప్-10లోకి చేరాడు.ఈ మ్యాచ్‌లో బుమ్రా తన పదునైన బౌలింగ్‌తో న్యూజిలాండ్ బ్యాటర్లను ఇబ్బందులకు గురిచేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ కెప్టెన్ టామ్ లాథమ్‌ను పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు పంపించాడు. అనంతరం డారిల్ మిచెల్, టామ్ బ్లండెల్‌లను ఔట్ చేసి కీలక వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. దీంతో అతడి టెస్టు వికెట్ల సంఖ్య 237కు చేరింది. ఇప్పటివరకు 67 టెస్టుల్లో 236 వికెట్లు తీసిన జవగళ్ శ్రీనాథ్‌ను బుమ్రా అధిగమించాడు. ఈ ఘనతను కేవలం 53 టెస్టుల్లోనే సాధించడం విశేషం. **చంద్రశేఖర్ రికార్డుపై కన్ను**బుమ్రా తదుపరి లక్ష్యం భారత మాజీ స్పిన్నర్ భగవత్ చంద్రశేఖర్ రికార్డును అధిగమించడమే. చంద్రశేఖర్ తన టెస్టు కెరీర్‌లో 242 వికెట్లు పడగొట్టి భారత బౌలర్ల జాబితాలో తొమ్మిదో స్థానంలో కొనసాగుతున్నాడు. ప్రస్తుతం 237 వికెట్లతో ఉన్న బుమ్రా మరో ఆరు వికెట్లు సాధిస్తే ఈ రికార్డును అధిగమించే అవకాశం ఉంది. తన ప్రస్తుత బౌలింగ్ ప్రదర్శన కొనసాగిస్తే రాబోయే మ్యాచ్‌ల్లో మరిన్ని మైలురాళ్లను చేరుకోవడం ఖాయంగా కనిపిస్తోంది.**భారత టెస్టు బౌలర్లలో కుంబ్లే అగ్రస్థానం** భారత్ తరఫున టెస్టుల్లో అత్యధిక వికెట్లు సాధించిన బౌలర్ల జాబితాలో అనిల్ కుంబ్లే 619 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు. రవిచంద్రన్ అశ్విన్ 537 వికెట్లతో రెండో స్థానంలో, కపిల్ దేవ్ 434 వికెట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. హర్భజన్ సింగ్ 417, రవీంద్ర జడేజా 356, జహీర్ ఖాన్, ఇషాంత్ శర్మ 311 వికెట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నారు.**నిలకడే బుమ్రా బలం**వేగం, కచ్చితమైన లైన్ అండ్ లెంగ్త్, వైవిధ్యమైన బంతులతో ప్రత్యర్థి బ్యాటర్లను ఇబ్బంది పెట్టడం బుమ్రా ప్రత్యేకత. ముఖ్యంగా కీలక సమయాల్లో వికెట్లు సాధిస్తూ జట్టుకు విజయాలను అందించడంలో ముందుంటాడు. గాయాలు, విరామాలు ఎదురైనా తిరిగి పుంజుకుని అత్యుత్తమ ప్రదర్శన చేయడం అతడి పట్టుదలకు నిదర్శనం. భారత టెస్టు జట్టులో కీలక బౌలర్‌గా ఎదిగిన బుమ్రా, తక్కువ మ్యాచ్‌ల్లోనే సాధించిన ఈ ఘనతతో తన సామర్థ్యాన్ని మరోసారి నిరూపిం చాడు. భవిష్యత్తులో మరిన్ని రికార్డులు సాధించి భారత క్రికెట్ చరిత్రలో

బాటిల్ మూతలతో బాల్ ట్యాంపరింగ్ చేశాం!

షోయబ్ అక్తర్ సంచలన వ్యాఖ్యలు.. 2018 శాండ్‌పేపర్ వివాదంపై మరోసారి చర్చ



క్రికెట్ ప్రపంచంలో మరోసారి బాల్ ట్యాంపరింగ్ వివాదం తెరపైకి వచ్చింది. పాకిస్థాన్ మాజీ ఫాస్ట్ బౌలర్ షోయబ్ అక్తర్ చేసిన సంచలన వ్యాఖ్యలు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. గతంలో ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా పాకిస్థాన్ ఆటగాళ్లు బంతి స్వరూపాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్‌కు బదులుగా బాటిల్ మూతలను ఉపయోగించేవారని ఆయన వెల్లడించాడు. బంతిని ట్యాంపరింగ్ చేయడం కొత్త విషయమేమీ కాదని, దీనిపై ఇప్పుడు ఇంత పెద్ద చర్చ అవసరం లేదని అభిప్రాయపడ్డాడు.**ఉస్మాన్ ఖవాజా వ్యాఖ్యలతో మళ్లీ వివాదం**2018లో దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు బాల్ ట్యాంపరింగ్‌కు పాల్పడిన ఘటన ప్రపంచ క్రికెట్‌ను కుదిపేసింది. కేప్‌టౌన్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ శాండ్‌పేపర్‌తో బంతిని గీస్తున్న దృశ్యాలు కెమెరాకు చిక్కాయి. ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా విచారణ జరిపి అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, డేవిడ్ వార్నర్, బాన్‌క్రాఫ్ట్‌లపై నిషేధం విధించింది.తాజాగా ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సర్వ్'లో చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మరోసారి చర్చలోకి వచ్చింది. బాల్ ట్యాంపరింగ్ వ్యవహారం గురించి జట్టులోని అందరికీ తెలుసని, కేవలం ముగ్గురు ఆటగాళ్లనే బాధ్యులుగా చేశారని ఆయన పేర్కొన్నాడు. దీంతో మాజీ క్రికెటర్ల మధ్య మరోసారి వాదోపవాదాలు మొదలయ్యాయి. **మా వాళ్లు కూడా చేసేవారు**ఈ వివాదంపై స్పందించిన షోయబ్ అక్తర్ గతంలో పాకిస్థాన్ జట్టు కూడా బంతి స్వరూపాన్ని మార్చేందుకు వివిధ పద్ధతులు ఉపయోగించేదని అంగీకరించాడు. ఇంగ్లండ్‌లో ఆడే సమయంలో బాటిల్ మూతలను ఉపయోగించేవారని వెల్లడించాడు. బంతిని మార్చడం, రివర్స్ స్వింగ్ సాధించేందుకు వివిధ ప్రయత్నాలు చేసేవారని తెలిపాడు. అయితే ఈ విషయాలను ఇప్పుడు పెద్ద వివాదంగా మార్చడం సరికాదని అభిప్రాయపడ్డాడు.**జట్టులో అందరికీ తెలిసే ఉంటుంది**బాల్ ట్యాంపరింగ్ అనేది ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు మాత్రమే తీసుకునే నిర్ణయం కాదని అక్తర్ పేర్కొన్నాడు. ఇలాంటి వ్యవహారాలు జట్టు స్థాయిలోనే జరిగే అవకాశం ఉంటుందని, బంతి రివర్స్ స్వింగ్ కాకపోతే మ్యాచ్‌లు గెలవడం కష్టమయ్యేదని వ్యాఖ్యానించాడు. ఉస్మాన్ ఖవాజా వెల్లడించిన విషయాల్లోనూ వాస్తవం ఉండవచ్చని అభిప్రాయపడ్డాడు. అయితే గతంలో తన సహచర ఆటగాళ్ల గురించి చెప్పడానికి తన వద్ద కూడా చాలా విషయాలు ఉన్నాయని, వారిని బహిరంగంగా తప్పుబట్టడం ఇష్టం లేదని స్పష్టం చేశాడు. **క్రికెట్ ప్రతిష్ఠకు దెబ్బ** బాల్ ట్యాంపరింగ్ వంటి వివాదాలు క్రికెట్‌లో ఆటగాళ్ల నైతికత, క్రీడాస్ఫూర్తిపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. ఆటలో గెలుపు కోసం నిబంధనలను ఉల్లంఘించడం క్రీడా విలువలకు విరుద్ధం. ఎంతటి ప్రతిభావంతులైన ఆటగాళ్లయినా నిబంధనలకు లోబడే ఆడాలి. మాజీ ఆటగాళ్లు చేస్తున్న తాజా వ్యాఖ్యలతో గతంలో జరిగిన ఘటనలపై మరిన్ని చర్చలు మొదలయ్యాయి. ఈ పరిణామాలు క్రికెట్‌లో పారదర్శకత, క్రమశిక్షణ, నిబంధనల అమలు ఎంత ముఖ్యమో మరోసారి గుర్తుచేస్తున్నాయి.

సిరాజ్‌ను తప్పించడం తప్పుకాదు!

- జట్టు ఎంపికను సమర్థించిన బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్.. ఐదు రోజుల ఆటను దృష్టిలో పెట్టుకున్నామంటూ వివరణ



న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టులో భారత స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు తుది జట్టులో చోటు కల్పించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విమర్శలపై భారత బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పందించాడు. సిరాజ్‌ను పక్కనపెట్టడం తప్పు నిర్ణయం కాదని స్పష్టం చేశాడు. జట్టు ఎంపిక సమయంలో ప్రత్యర్థి బలాబలాలు, పిచ్ పరిస్థితులు, ఐదు రోజుల ఆటను పరిగణనలోకి తీసుకున్నామని వెల్లడించాడు.**వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం ఎందుకంటే?**న్యూజిలాండ్ జట్టులో నలుగురు ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉండటంతోనే వాషింగ్టన్ సుందర్‌కు అవకాశం కల్పించినట్లు కోటక్ వివరించాడు. భారత జట్టులో ఇద్దరు స్వింగ్ బౌలర్లు, మరో ఇద్దరు సీమ్ బౌలర్లు ఉన్నారని తెలిపాడు. సిరాజ్ విషయంలో ఎలాంటి సమస్య లేదని, అందుబాటులో ఉన్న ఆటగాళ్లలో అత్యుత్తమ జట్టును ఎంపిక చేశామని పేర్కొన్నాడు.**ప్రసిద్ధ్ కృష్ణకు కోచ్ మద్దతు**భారత బౌలర్ ప్రసిద్ధ్ కృష్ణ ప్రదర్శనపై వస్తున్న విమర్శలను కూడా కోటక్ ఖండించాడు. ప్రసిద్ధ్ దూకుడుగా బౌలింగ్ చేసే ఆటగాడని, వికెట్ల కోసం ప్రయత్నించే క్రమంలో కొన్నిసార్లు పరుగులు సమర్పించుకోవాల్సి వస్తుందని చెప్పాడు. వికెట్లు తీసినప్పుడు ప్రశంసిస్తూ, పరుగులు ఇచ్చినప్పుడు విమర్శించడం సరైన విధానం కాదని అభిప్రాయపడ్డాడు.**భారత్‌కు చేజారిన అవకాశం**తొలి రోజు ఆటలో భారత బౌలర్లు ప్రారంభంలో మంచి ప్రదర్శన చేశారు. జస్ప్రీత్ బుమ్రా కీలక వికెట్లు పడగొట్టడంతో న్యూజిలాండ్ ఒక దశలో 70 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయింది. అయితే హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్ అద్భుత భాగస్వామ్యంతో భారత బౌలర్లపై ఆధిపత్యం ప్రదర్శించారు. ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ ఐదు వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. నికోల్స్ 113, ఫిలిప్స్ 94 పరుగులతో అజేయంగా నిలిచారు.**కీలక క్యాచ్ చేజారడమే కారణం** నికోల్స్‌ను ఔట్ చేసే అవకాశాన్ని భారత జట్టు చేజార్చుకోవడం మ్యాచ్‌పై ప్రభావం చూపిందని కోటక్ పేర్కొన్నాడు. కొత్త బంతితో పిచ్ బౌలర్లకు అనుకూలంగా ఉందని, ఎండ కారణంగా పిచ్‌లోని తేమ త్వరగా తగ్గిపోయిందని వివరించాడు. కీలక సమయంలో క్యాచ్ పట్టి ఉంటే భారత్ మరింత ఆధిపత్యం సాధించేదని అభిప్రాయపడ్డాడు.

న్యూజిలాండ్‌కు నికోల్స్ శతకం

- భారత్‌తో తొలి టెస్టు తొలి రోజు 243/5..

ఫిలిప్స్‌తో అజేయ భాగస్వామ్యం



వెల్లింగ్టన్: భారత్‌తో జరుగుతున్న తొలి టెస్టులో న్యూజిలాండ్ బ్యాటర్ హెన్రీ నికోల్స్ శతకంతో రాణించాడు. తొలి రోజు ఆట ముగిసే సమయానికి న్యూజిలాండ్ 82 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది. నికోల్స్ 113 పరుగులతో అజేయంగా నిలవగా, గ్లెన్ ఫిలిప్స్ 94 పరుగులతో క్రీజులో ఉన్నాడు.ఒక దశలో 70 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన న్యూజిలాండ్‌ను నికోల్స్, ఫిలిప్స్ ఆదుకున్నారు. వీరిద్దరూ ఆరో వికెట్‌కు అజేయంగా 173 పరుగులు జోడించారు. భారత బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా మూడు వికెట్లు పడగొట్టాడు.

లక్ష్యసేన్‌కు మరోసారి వరల్డ్ టూర్ ఫైనల్స్ అవకాశం

- రెండోసారి ప్రతిష్ఠాత్మక టోర్నీకి అర్హత.. హాంకాంగ్ ఓపెన్ ఫలితాలతో ఖరారైన బెర్త్.. 2021లో సెమీఫైనల్ వరకు చేరిన భారత షట్లర్



హాంకాంగ్: భారత బ్యాడ్మింటన్ స్టార్ లక్ష్యసేన్ మరోసారి ప్రతిష్ఠాత్మక బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాడు. హాంకాంగ్ ఓపెన్‌లో చోటుచేసుకున్న ఫలితాలు అతడికి కలిసివచ్చాయి. జపాన్ ఆటగాడు కోకి వటనాబేపై భారత షట్లర్ కిదాంబి శ్రీకాంత్ విజయం సాధించడంతో లక్ష్యసేన్‌కు టోర్నీలో పాల్గొనే అవకాశం ఖరారైంది. దీంతో రెండోసారి వరల్డ్ టూర్ ఫైనల్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించనున్నాడు.హాంకాంగ్ ఓపెన్‌లో శ్రీకాంత్ అద్భుతంగా ఆడి వటనాబేపై 21-16, 16-21, 21-9 తేడాతో విజయం సాధించాడు. ఈ ఫలితం వరల్డ్ టూర్ ఫైనల్స్ అర్హత పోటీలో లక్ష్యసేన్‌కు కీలకంగా మారింది. సీజన్‌లో సాధించిన విజయాలు, ర్యాంకింగ్స్‌లో నిలకడైన ప్రదర్శన అతడికి ఈ అవకాశాన్ని అందించాయి.ఇటీవల లక్ష్యసేన్ హైలో ఓపెన్, కుమామోటో మాస్టర్స్ టైటిళ్లను వరుసగా గెలుచుకుని మంచి ఫామ్‌లో ఉన్నాడు. ఈ విజయాలతో ప్రపంచ ర్యాంకింగ్స్‌లో ఆరో స్థానానికి చేరుకున్నాడు. ఏడాది పొడవునా పలు అంతర్జాతీయ టోర్నీల్లో నిలకడగా రాణించడం అతడి అర్హతకు దోహదపడింది.2021లో తొలిసారి వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన లక్ష్యసేన్ అప్పట్లో సెమీఫైనల్ వరకు చేరి సత్తా చాటాడు. ఇప్పుడు రెండోసారి ఈ ప్రతిష్ఠాత్మక టోర్నీలో పాల్గొనే అవకాశం దక్కించుకోవడంతో మరోసారి తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నాడు. డిసెంబర్ 9 నుంచి 13 వరకు చైనాలోని హాంగ్‌జౌలో వరల్డ్ టూర్ ఫైనల్స్ జరగనున్నాయి. ఈ టోర్నీలో ప్రపంచ అత్యుత్తమ షట్లర్లతో తలపడనున్న లక్ష్యసేన్‌పై భారత బ్యాడ్మింటన్ అభిమానులు ఆశలు పెట్టుకున్నారు.

హాసిని రెడ్డికి డబుల్ గోల్డ్

- జాతీయ బ్యాడ్మింటన్ పోటీల్లో తెలంగాణ క్రీడాకారిణి అద్భుత ప్రతిభ.. సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో స్వర్ణ పతకాలు



తెలంగాణకు చెందిన యువ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి కె. సాయి రత్న హాసిని రెడ్డి జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి రెండు స్వర్ణ పతకాలు సాధించింది. తిరువనంతపురంలో నిర్వహించిన 11వ జాతీయ చెవిటి సబ్‌జూనియర్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-16 బాలికల సింగిల్స్‌తో పాటు మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలోనూ విజేతగా నిలిచి డబుల్ గోల్డ్ కైవసం చేసుకుంది. **సింగిల్స్‌లో ఘన విజయం**సింగిల్స్ ఫైనల్లో కర్ణాటకకు చెందిన రుచిత గౌడపై హాసిని రెడ్డి 15-7, 15-4 స్కోరుతో వరుస గేముల్లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని అందుకుంది.**మిక్స్‌డ్ డబుల్స్‌లోనూ సత్తా** మిక్స్‌డ్ డబుల్స్‌లో తెలంగాణకే చెందిన అర్మాన్‌తో కలిసి ఆడిన హాసిని.. గుజరాత్‌కు చెందిన రాహుల్, శ్రావ్య జోడీపై 15-7, 15-6 స్కోరుతో విజయం సాధించింది. దీంతో రెండో స్వర్ణ పతకాన్ని కూడా తన ఖాతాలో వేసుకుంది.మణికొండలోని ఇండియన్ బ్యాడ్మింటన్ అకాడమీలో శిక్షణ పొందుతున్న హాసిని రెడ్డి సాధించిన ఈ ఘనత తెలంగాణ క్రీడారంగానికి గర్వకారణంగా నిలిచింది.



కృతి, కీర్తిలతో కలిసి రజినీకాంత్‌గా మారిన అనిల్ రావిపూడి..!



ప్రమోషన్స్ అంతే చాలు అనిల్ రావిపూడి ముందుంటారు. సంక్రాంతి సినిమాల సందడి మొదలవ్వడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ దర్శకుడు అనిల్ రావిపూడి మాత్రం అప్పుడే ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టేశారు. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా ఆయన తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ మూవీ 'జనవరి 12 విడుదల'. ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమా విడుదలకు ముందే అనిల్ రావిపూడి తనదైన స్టైల్‌లో ప్రమోషన్స్‌తో సందడి చేస్తున్నారు. ూశ్రీంశీ =ఝుస – ట్రెండీ టాక్: జాతీయ ఉత్తమ నటి ప్రయోగాలు ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అనిల్ రావిపూడి చేసిన ఓ పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన క్లాసిక్ మూవీ దళపతిలోని ఓ పాపులర్ సీన్‌ను ఆయన రీక్రియేట్ చేశారు. ఇందులో హీరోయిన్ కృతి శెట్టి కూడా పాల్గొన్నారు. ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇవ్వడానికి ఈ సరదా వీడియోను రూపొందించారు. ఈ వీడియోలో అనిల్ రావిపూడి, కృతి శెట్టి చేసిన సందడి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే ఈ ప్రమోషనల్ వీడియోలో మరో ఆసక్తికరమైన విషయం కూడా ఉంది. సినిమా హీరోయిన్లు కీర్తి సురేష్, కృతి శెట్టి ఇద్దరూ కలిసి కనిపిస్తూ సరదాగా మాట్లాడుకున్నారు. ప్రమోషన్స్ అంటే అనిల్ రావిపూడి ప్రతిచోటా వచ్చేస్తున్నారనే అర్థం వచ్చేలా ఫన్నీగా కామెంట్స్ చేశారు. అంతేకాదు, ఇది తమ గర్ల్స్ సాంగ్ అంటూ చిన్న స్టెప్‌తో సందడి చేశారు. ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. అనిల్ రావిపూడి సినిమా ప్రమోషన్స్‌లో కూడా కామెడీని వదలడం లేదని కామెంట్స్ చేస్తున్నారు. సినిమా విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పుడే ఈ స్థాయిలో సందడి చేస్తుంటే, రిలీజ్ సమయానికి ఇంకెన్ని కార్యక్రమాలు ప్లాన్ చేస్తారో అని ఆసక్తి చూపిస్తున్నారు. నవంబర్ 20 నుంచి ఈ సినిమా పాటల ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి. జీవీ ప్రకాష్ కుమార్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. మరోవైపు డిసెంబర్ 26, 27 తేదీల్లో చికాగోలో, డిసెంబర్ 29 నుంచి 31 వరకు ఆస్టిన్, డల్లాస్ నగరాల్లో చిత్ర బృందం అమెరికా ప్రమోషనల్ టూర్ నిర్వహించనుంది.

పురుషుల దినోత్సవం సందర్భంగా రామ్ లోన్ వోల్ఫ్



(నవంబరు 19) అంతర్జాతీయ పురుషుల దినోత్సవాన్ని పురస్కరించుకుని టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని పురుషులందరికీ సెల్యూట్ చేస్తూ శుభాకాంక్షలు తెలిపాడు. ఈ సందర్భంగా తన కెరీర్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న చ=ూశీ23 చిత్రం నుంచి ఒక అదిరిపోయే ప్రీ–లుక్ పోస్టర్‌ను విడుదల చేశాడు. ఈ సినిమాలో తాను పోషిస్తున్న 'లోన్ వోల్ఫ్' పాత్ర వెనుక భాగాన్ని ఆవిష్కరిస్తూ రిలీజ్ చేసిన ఈ పోస్టర్ సినీ ప్రియులను అమితంగా ఆకట్టుకుంటోంది. తన 'ఎక్స్' ఖాతా ద్వారా ఈ పోస్టర్‌ను పంచుకున్న రామ్.. "లోన్ వోల్ఫ్: తన సొంత మార్గాన్ని ఎంచుకుని, ప్రపంచాన్ని ఒంటరిగానే ఢీకొట్టే అత్యంత స్వతంత్ర భావాలు కలిగిన వ్యక్తి" అంటూ ఆ పాత్ర తాలూకు స్వభావాన్ని నిర్వచించాడు. అంతర్గత బలం, మొక్కవోని దృఢ సంకల్పం కలిగిన ఒక బలమైన వ్యక్తిత్వంతో ఈ నియో–నాయర్ సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాతో రామ్ తన కెరీర్‌లో సరికొత్త అధ్యాయాన్ని మొదలుపెట్టాడు. నటుడిగానే కాకుండా మొదటిసారిగా రచయితగా, దర్శకుడిగా మెగాఫోన్ పట్టి సరికొత్త బాధ్యతను తన భుజాన వేసుకున్నాడు. ఈ చిత్రంలో రామ్‌తో పాటు బాలీవుడ్ ప్రముఖ నటుడు రితేశ్ దేశ్‌ముఖ్, సంయుక్తా మీనన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇక సాంకేతిక బృందం విషయానికి వస్తే.. ప్రతిభావంతుడైన ఎస్.తిరునావుక్కరసు డీవోపీగా పనిచేస్తుండగా, సౌత్ టాప్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సీఎస్ సంగీతం సమకూరుస్తున్నాడు. 'రాపో' సినిమాటిక్స్ బ్యానర్‌పై కృష్ణ పోతినేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వినూత్నమైన కథాంశం, అద్భుతమైన నటీనటుల కలయికతో తెలుగు ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ అనుభూతిని పంచేందుకు రామ్ సిద్ధమవుతున్నాడు.

ఆ వార్తల్లో నిజం లేదు

తమిళ స్టార్ సూర్య సినిమాలో గోపీచంద్ విలన్ అంటూ ప్రచారం ఖండించిన గోపీచంద్ టీం



టాలీవుడ్ హీరో గోపీచంద్ ఒక తమిళ సినిమాలో ప్రతినాయకుడి పాత్ర (విలన్) పోషించనున్నాడంటూ వస్తున్న వార్తలను ఆయన బృందం ఖండించింది. ఇవి పూర్తిగా అవాస్తవాలని స్పష్టం చేస్తూ బుధవారం ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. తమిళ స్టార్ హీరో సూర్య తదుపరి చిత్రంలో గోపీచంద్ విలన్‌గా నటించబోతున్నాడని, ఈ పాత్ర కోసం భారీ పారితోషికం కూడా ఆఫర్ చేశారని కొన్ని కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో గోపీచంద్ టీం స్పందిస్తూ "మా హీరో గోపీచంద్ ఓ తమిళ చిత్రంలో విలన్‌గా నటిస్తున్నట్లు వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవం. మీడియా, సోషల్ మీడియా హ్యాండిల్స్ ఇలాంటి తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేయవద్దని కోరుతున్నాము" అని ఆ ప్రకటనలో పేర్కొంది. గోపీచంద్ ప్రాజెక్టులకు సంబంధించిన ఏ అధికారిక సమాచారాన్నైనా తమ సోషల్ మీడియా ఖాతాల ద్వారానే తెలియజేస్తామని తెలిపింది. గోపీచంద్ తన కెరీర్ ఆరంభంలో 'జయం', 'నిజం', 'వర్షం' వంటి విజయవంతమైన చిత్రాల్లో ప్రతినాయకుడిగా నటించి గొప్ప పేరు తెచ్చుకున్నాడు. ఆ తర్వాత హీరోగా స్థిరపడి తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందాడు. ప్రస్తుతం ఆయన సంకల్ప్ రెడ్డి దర్శకత్వంలో 'భారత వర్ష: సాగా ఆఫ్ శులా' అనే చారిత్రక యాక్షన్ చిత్రంతో పాటు, 'సింగ' అనే మరో యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో నటిస్తూ బిజీగా ఉన్నాడు.

కష్టాలు తట్టుకుని నిలబడిన నిజమైన హీరో కాంతారావు: తమ్మారెడ్డి



తెలుగు తెరపై జానపద కథానాయకుడిగా కాంతారావు ఒక వెలుగు వెలిగారు. ఎన్టీఆర్ .. ఏఎన్నార్ తరువాత స్థానంలో తన ప్రత్యేకతను చాటుకున్న కాంతారావు, సాంఘిక .. పౌరాణిక చిత్రాలలోను ప్రేక్షకులను మెప్పించారు. నిర్మాతగా నష్టపోయిన ఆయన, తన చివరి రోజులలో ఆర్థికపరమైన ఇబ్బందులను చూశారు. ఆ సమయంలో టీవీ సీరియల్స్ చేస్తూ, ముందుకు వెళ్లారు. అలాంటి కాంతారావును గురించి 'ఐ డ్రీమ్' వారికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ్మారెడ్డి భరద్వాజ ప్రస్తావించారు. కాంతారావుగారు కథానాయకుడిగా ఒక ప్రత్యేకమైన మార్గాన్ని ఎంచుకున్నారు. ఎన్టీఆర్ .. ఏఎన్నార్ తరువాత తన పేరు చెప్పుకునే స్థాయికి ఆయన ఎదిగారు. ఎన్టీఆర్ – ఏఎన్నార్ ఇద్దరితోను సఖ్యతగా ఉంటూ, వాళ్లిద్దరి సినిమాలలోనూ నటించారు. ఎన్నో భారీ విజయాలను అందుకున్నారు. నిర్మాతగా కొన్ని సినిమాలు ఆయనకి నష్టాలు తెచ్చిపెట్టాయి. అందువలన ఆయన చాలా ఇబ్బందులు పడ్డారు పాపం. ఒక స్థాయిలో డబ్బును .. హోదాను చూసిన కాంతారావు, ఆ తరువాత ఆర్థికపరమైన ఇబ్బందులను తట్టుకుని నిలబడటం అంత తేలికైన విషయం కాదు" అని అన్నారు. "కాంతారావుగారు సినిమాలను నిర్మించడం వలన నష్టాలు చూడవలసి వచ్చింది. సాధారణంగా అలాంటి పరిస్థితులలో ఇండస్ట్రీలో గౌరవం తగ్గుతూ ఉంటుంది. అలాంటి సన్నివేశాలను ఫేస్ చేయడం ఒక స్థాయి వ్యక్తులకు అంత తేలికైన విషయం కాదు. అలాంటి పరిస్థితులను అధిగమిస్తూ .. తాను ముందుకు వెళుతూ .. కుటుంబాన్ని నెట్టుకురావడం నిజంగా చాలా గొప్ప విషయమేనని చెప్పాలి. తెరపైనే కాదు .. జీవితంలో చివరి నిమిషం వరకూ ఆయన పోరాడుతూనే వచ్చారు. అందువలన కాంతారావుగారు చాలా ధైర్యవంతుడు అనే అంటాను" అని తన మనసులోని మాటను చెప్పారు.



మెడిసిన్ ఇంటర్న్‌షిప్ కోసమే

తెలుగు సినిమాలకు దూరం కావడంపై క్లారిటీ ఇచ్చిన నటి శ్రీలీల

గత కొంతకాలంగా తెలుగు సినిమాల్లో పెద్దగా కనిపించకపోవడంపై వస్తున్న ప్రచారానికి నటి శ్రీలీల తెరదించింది. తాను టాలీవుడ్‌కు దూరం కాలేదని, తన చదువు వల్లే కొత్త సినిమాలు అంగీకరించలేకపోయానని స్పష్టం చేసింది. హైదరాబాద్‌లో జరిగిన 'ఓం' (ఓ.ఎం: ఆపరేషన్ మోల్) చిత్ర ప్రీరిలీజ్ వేడుకలో పాల్గొన్న ఆమె, ఈ మేరకు స్పష్టతనిచ్చింది. ఎంబీబీఎస్ పూర్తి చేసిన తర్వాత నిబంధనల ప్రకారం రెండేళ్ల పాటు మెడికల్ ఇంటర్న్‌షిప్ చేయాల్సి వచ్చిందని శ్రీలీల తెలిపింది. ఈ ఇంటర్న్‌షిప్ కోసం ముంబయిలోని డీవై పాటిల్ యూనివర్సిటీలో తాను ప్రత్యక్షంగా హాజరుకావడం తప్పనిసరి కావడంతో, కొత్త చిత్రాల షూటింగ్‌లకు సమయం కేటాయించలేకపోయానని వివరించింది. ఆ సమయంలోనే తాను 'ఓం' సినిమాకు మాత్రమే సంతకం చేశానని పేర్కొంది. మెడిసిన్ తప్ప తెలుగు చిత్ర పరిశ్రమకు దూరంగా ఉండటానికి మరే ఇతర కారణాలు లేవని తేల్చిచెప్పింది. ఇదే సమయంలో తన కెరీర్, సినిమాల ఎంపికపై కూడా శ్రీలీల మాట్లాడింది. "చాలా చిన్న వయసులో నటిగా ప్రయాణాన్ని మొదలుపెట్టాను. కెరీర్ తొలిరోజుల్లో సినిమాల ఎంపిక విషయంలో నాకు పెద్దగా స్వేచ్ఛ ఉండేది కాదు. వచ్చిన అవకాశాలను అంగీకరిస్తూ ముందుకు వెళ్లాను. కొన్ని సినిమాల తర్వాత తప్పులు ఎక్కడ జరుగుతున్నాయో అర్థమైంది. ఇప్పుడు సినిమాల ఎంపికలో పరిణతి వచ్చింది" అని వివరించింది. ధనుష్ కథానాయకుడిగా నటించిన 'ఓం' చిత్రం నవంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో శ్రీలీల చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారాయి. మెడికల్ బాధ్యతలు పూర్తి కావడంతో ఆమె త్వరలోనే మరిన్ని ప్రాజెక్టులతో తెలుగు తెరపై సందడి చేయనుంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com